

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

వరంగల్

బుధవారం | నవంబర్ 22, 2023 | www.navatelangana.com



కాంగ్రెస్ పార్టీఅధికారంలోకి రాగానే..

- వ్యవసాయానికి 24 గంటల ఉచిత కరెంట్
- ఏఐసీసీ కార్యదర్శి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

నవతెలంగాణ-పలిమెల/మల్హర్‌రావు/మహాముత్తారం

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో రైతులకు వ్యవసాయానికి 24 గంటలు ఉచిత కరెంట్ తోపాటు ఆరు గ్యారంటీలను అమల్లోకి తీసుకురావడం జరుగుతుందని జాతీయ కాంగ్రెస్ కార్యదర్శి, మంథని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి దుద్దిళ్ల శ్రీదర్ బాబు అన్నారు. అసెంబ్లీలో ఎన్నికల ప్రచారంలో భాగంగా మంథని నియోజకవర్గం పలిమెల మండలంలో.మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. లేంకలగడ్డ, పంకెన, మొదేడు, పలిమెల, బుడాయి గూడెం అప్పాజీపేట, కామనపల్లి, ముకునూరు నీలంపల్లిబూర్గుడెం తమ్ముడు సారాయిపేట, బూరుగూడెం, దమ్మురు, సర్వాయిపేట గ్రామాల్లో ప్రజలకు కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టో వివరించారు. ప్రతి గ్రామంలోఎమ్మెల్యే కు బ్రహ్మరథం పట్టారు. బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోటరాజబాబు, ఎంపీపీ బుచ్చక్క, పార్టీ అధ్యక్షులు చిన్నాన్న, యూత్ అధ్యక్షులు రాజేందర్, రెండు మండలాల కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు. తాము గెలిచిన వెంటనే రెండు లక్షల రుణమాఫీ చేస్తామని తెలిపారు. అధికారంలోకి రాగానే నియోజకవర్గంలో మెడికల్ కాలేజ్ ఏర్పాటు చేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను ఇంటింటికి చేరవేస్తామని తెలిపారు. పలిమెల

మిగతా 2లో...

కాంగ్రెస్ పార్టీ కాదు అది 'స్కాంగ్రెస్' పార్టీ

- కాంగ్రెస్ అబద్దపు మాటల్ని ప్రజలు నమ్మరు
- కేసీఆర్ సభ విజయవంతం పట్ల కృతజ్ఞతలు
- బీఆర్ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరి



నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

అసత్య ప్రచారాలతో ప్రజలకు మోసపూరిత, మాయమాటలు చెప్పి, ఓట్లు దండుకోవాలనే ప్రయత్నంగా, అధికారంలోకి రావడమే కాంగ్రెస్ పార్టీకి తెలిసిన విద్యని, అధికారంలో వస్తే అనేకంగా అవినీతికి పాల్పడి, తత్ఫలితంగా ఇరుక్కుని కోర్టుల చుట్టూ తిరుగుతున్న చరిత్ర కాంగ్రెస్ పార్టీదని, అందుకనే కాంగ్రెస్ కు బదులు స్కాంగ్రెస్ అంటున్నారని బీఆర్ఎస్ నియోజకవర్గ అభ్యర్థి కడియం శ్రీహరి విమర్శించారు. నియోజక వర్గ కేంద్రంలో ఆపార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేసిన ప్రజలకు, పార్టీ శ్రేణులు, ప్రజాప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు. తీన్మార్ మల్లన్నకు అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని దేశవ్యాప్తంగా ప్రజా పంపిణీ వ్యవస్థ కేంద్ర ప్రభుత్వం చేతిలో ఉంటుందని ప్రజలకు రేషన్ ప్రతినెలా అందిస్తుందని కడియం శ్రీహరి గెలిస్తే రేషన్ కార్డులు పోతాయని బుద్ధి ఎక్కువ మాట మరొకటి ఉండదని తీన్మార్ మల్లన్న వ్యాఖ్యలకు ఖండించారు. కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా పైన ఆధారపడి ఉన్నదని పెద్దగా గ్రామాలకు వెళ్లడం గాని ప్రజా ఆదరణలో అనుకున్న స్థాయిలో లేదని విమర్శించారు. కాంగ్రెస్ 60ఏళ్ల పాలనలో ప్రజాస్వామ్య రాజ్యాంగ విలువలకు వ్యవస్థలన్నిటిని భ్రష్టు పట్టించి నోరునొక్కే విధంగా ఎమర్జెన్సీని తెచ్చిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదని అన్నారు. షెడ్యూల్డ్ వర్గాలను ఓటు బ్యాంకు గానే వాడుకున్నారే గానీ, ఏనాడు పట్టించుకోలేదన్నారు. నిజంగా కాంగ్రెస్ పార్టీ పేద వర్గాల అభ్యున్నతి, పేదరిక నిర్మూలనకు పాటుపడితే దేశంలో ఈ పరిస్థితి ఉండేది కాదన్నారు. ఆ పార్టీలో గ్రూపులు ఎక్కువని, అధికారంలోకి వచ్చిన తర్వాత సంవత్సరానికి ఓ ముఖ్యమంత్రి మారడం ఆనవాయితని అన్నారు. వారు కొట్లాట మంత్రి, ముఖ్యమంత్రి పదవుల పైనే గానీ, రాష్ట్రాన్ని బాగు చేయాలనే ధ్యాస కాంగ్రెస్ పార్టీకి ఉండదని అన్నారు. కర్ణాటకలో ప్రస్తుత పరిస్థితి ఎలా ఉందో ప్రజలు ఆలోచించాలని, స్వయంగా అక్కడి ఉప ముఖ్యమంత్రి కరెంటు పరిస్థితిని తెల్పిన సంగతిని గుర్తు చేశారు. ఇక్కడ పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి కూడా అదే తరహాలో మాట్లాడుతున్నాడని, కాంగ్రెస్ వస్తే

మిగతా 2లో...

రుణమాఫీ కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

- కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సీతక్క
- సీతక్క ను గెలిపించుకొని మంత్రిగా చూడటమే లక్ష్యం
- రాష్ట్ర కిసాన్ అధ్యక్షులు అన్వేష్ రెడ్డి
- రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుంది
- సీతక్కకు మద్దతుగా తెలంగాణ రాష్ట్ర బీసీ సంఘం అధ్యక్షుడు నాయిని భరత్



నవతెలంగాణ- ములుగు

రెండు లక్షల రుణమాఫీ కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సీతక్క అన్నారు. వెంకటాపూర్ మండలంలోని పలు గ్రామాలలో సీతక్క రెండవ విడత ఎన్నికల ప్రచారాన్ని మంగళవారం గ్రామ,గ్రామాన నిర్వహించారు. సీతక్క ప్రచారానికి వెంకటాపూర్ మండల ప్రజలు మహిళలు బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ ఈసారి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతుందనీ, ప్రతి ఒక్క పేదవారికి న్యాయం జరుగుతుందని, మీ ఇంటి ఆడబిడ్డగా దీవించి మళ్ళీ నన్ను గెలిపిస్తే, మంత్రిగా తిరిగివచ్చినా నియోజకవర్గ ప్రజలకు న్యాయం చేసేలా కాంగ్రెస్ పార్టీ 6 గ్యారెంటీలు అందేలా చూస్తాను అని హామీ ఇచ్చారు. ఎన్నికలు రాగానే, మిడతల దండుగా వచ్చి డబ్బు సంచులతో దిగుతున్నారని, ఒక్క సీతక్కను ఓడించడానికి కోటానుకోట్ల ధనాన్ని , మద్యాన్ని పంచుతున్నారాన్నరు. కానీ సీతక్క ప్రజల మనిషి, ఇప్పుడు జరుగుతున్న ఎన్నికలు ధనబలానికి, జనబలానికి మధ్య జరుగుతుందని

మిగతా 2లో...

మైనారిటీల సంక్షేమానికి పెద్దపీట

- గులాబీ పార్టీ సునామీలో కాంగ్రెస్ కొట్టుకపోవడం ఖాయం
- హెూంశాఖ మంత్రి మహమూద్ అలీ



నవతెలంగాణ-భూపాలపల్లి

గత ప్రభుత్వాలు మైనారిటీలను పోటు బ్యాంకు గానే చూశాయని, బీఆర్ఎస్ ప్రభుత్వం మైనార్టీల సంక్షేమానికి పెద్దపీట వేసిందని రాష్ట్ర హెూం మంత్రి మహమ్మద్ అలీ అన్నారు. మంగళవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముస్లిం, మైనారిటీల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో మాజీ మంత్రి ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గండ వెంకటరమణరెడ్డితో కలిసి హెూం మంత్రి పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ పాలనలో మైనారిటీలకు చేసింది ఏమీలేదన్నారు. ముస్లింలు అంటే ఓల్డ్ సిటీ అని ముద్ర వేసిన పార్టీలకు పక్కన పెట్టాల్సిన సమయం అసన్నమైందని అన్నారు. మైనారిటీ విద్యార్థుల చదువుల కోసం మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలను, కళాశాలను ఏర్పాటు చేశారని అనానరు. గడిచిన 10ఏళ్లుగా షాది ముబారక్ అందిస్తుందని తెలిపారు. రంజాన్ పర్వదినం సందర్భంగా ప్రతి ముస్లిం మైనారిటీ సోదరులకు రంజాన్ కానుక అందజేస్తున్నారని అన్నారు. విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించడానికి మైనారిటీ విద్యార్థులకు తలసరి రూ. 20 లక్షలు తిరిగి చెల్లించలేని మొత్తం విడుదల చేయబడిందన్నారు. ఒకప్పుడు

మిగతా 2లో...

ప్రశ్నించే గొంతును అసెంబ్లీకి పంపండి

- సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు గ్యానం వాసు

నవతెలంగాణ-వెంకటాపురం

అసెంబ్లీకి పేదలు, గిరిజనులు, రైతుల సమస్యలపై పోరాడే సీపీఐ(ఎం) గొంతుక భద్రాచలం నియోజకవర్గ అభ్యర్థి కారం పుల్లయ్యను అసెంబ్లీకి పంపాలని సీపీఐ(ఎం)జిల్లా కమిటీ సభ్యులు గ్యానం శ్రీనివాస్ పిలుపు నిచ్చారు. సీపీఐ(ఎం) అభ్యర్థి కారం పుల్లయ్య గెలుపును కాంక్షిస్తూ మండలం లో నాయకులు బందాలుగా ఏర్పడి విస్తతంగా ప్రచారం నిర్వహించారు. మంగళవారం మండల పరిధిలోని కరవాణి గుంపులో గ్యానం వాసు, శ్రీకాంత్ ,సిహెచ్ రజనీకాంత్ , శివాజీ,దేవేందర్, ఎదిరా, సూరవీడు, కొండాపురం గ్రామాల్లో రవి బందం. డబుల్ బెడ్రూమ్ వద్ద గుండ మల్ల ప్రసాద్, మల్లయ్య, నవీన్ బాబు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. తునికాకు బోనసు, పోడు భూముల పట్టాల సమస్యలు ఎదుర్కొంటున్నట్టు ప్రజలు వారి దృష్టికి తీసుకు వచ్చారు. తునికాకు బోనస్, పోడు పట్టాలు, గిరిజనుల సమస్యలు పరిష్కారం చేసే సీపీఐ(ఎం) పార్టీ అభ్యర్థిని ఆదరించాలని కోరారు.



సీపీఐ(ఎం) అభ్యర్థులను ఆదరించాలి

- రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండీ అబ్బాస్



నవతెలంగాణ-జనగామ

ప్రజల హక్కుల సాధన కోసం కొట్లాడే సిపిఎం ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి అబ్బాస్ కోరారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం సీపీఎం అభ్యర్థి మోకు కనకారెడ్డి గెలుపు కోసం జనగామ మండలంలోని గానుగపాడు, పసరుమడ్ల గ్రామాలలో సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఎండి అబ్బాస్ పాల్గొని మాట్లాడుతూ... దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం లో రోజు రోజు కి పేదరికం పెరిగిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశానికి స్వాతంత్రం వచ్చి 70 సంవత్సరాలు గడిచిన మూడు పూటలు కడుపునిండా అన్నం తినలేని దుస్థితి ఉందన్నారు. పేద ప్రజల కోసం ప్రభుత్వాలు ఏం చేయడం లేదన్నారు. ఆదాని అంబానీ లాంటి కార్పోరేట్ శక్తులకు

మిగతా 2లో...

c m y k

అనుదినం... జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

బుధవారం నవంబర్ 22, 2023 www.navatelangana.com

కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు



నవతెలంగాణ-మహాదేవపూర్

మండలం అంబటిపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రంశెట్టి రాజు ఏఐసీసీ కార్యదర్శి, మాజీ మంత్రి , మేనిఫెస్టో చైర్మన్, ఎమ్మెల్యే దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయనకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధికార ప్రతినిధి, అంబటిపల్లి సర్పంచ్, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



బాధ్యతాయుతంగా ఎన్నికల విధులు నిర్వర్తించాలి

జిల్లా ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా

నవతెలంగాణ-భూపాలపల్లి

ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో పోలింగ్ అధికారుల పాత్ర కీలకం అని,బాధ్యతాయుతంగా, నిబద్ధతతో పిఓ, ఏపిఓ, ఓపిఓలు సమన్వయంతో ఎన్నికల నిబంధనల ప్రకారం విధులు నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు.మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులు చేయవలసిన విధులపై మాస్టర్ ట్రైనర్స్ చే నిర్వహించిన 2 వ లెవెల్ శిక్షణా కార్యక్రమం లో కలెక్టర్ పాల్గొనీ పిపిటి ద్వారా శిక్షణా తరగతుల గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఓటింగ్ ప్రారంభం లో తీసుకోవలసిన జాగ్రత్తలు మాక్ పోలింగ్ నిర్వహించే విధానంలో జాగ్రత్తలు తీసుకోవాలని అలాగే సంభందిత పోలింగ్ అధికారులు ఫామ్ 22 ను క్లుప్తంగా ఒకటికి 10 సార్లు చదివి తప్పులు లేకుండా సరిచూసుకోవాలని అన్నారు. ట్రైనింగ్ పొందే అధికారులు సందేహం ఉన్నట్లయితే వారికి మరొకసారి అవగాహన కల్పిస్తామని అన్నారు. మాస్టర్ ట్రైనర్లు మరియు ప్రెసైనింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



అదనపు బ్యాలెట్ యూనిట్ రాండమైజేషన్ ప్రక్రియ పూర్తి

నవతెలంగాణ-భూపాలపల్లి

రాజకీయ పార్టీ ప్రతినిధుల సమక్షంలో అదనపు బ్యాలెట్ యూనిట్ల మొదటి రాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేశామని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా తెలిపారు. మంగళవారం ఐడిఓసీ లోని మినీ సమావేశ మందిరంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిదుల సమక్షంలో భూపాలపల్లి నియోజకవర్గంలో 23మంది ఎమ్మెల్యే అభ్యర్థులు ఎన్నికల బరి లో ఉన్నందున ఎన్నికల కమిషన్ వారి ద్వారా కేటాయించబడిన అదనపు బ్యాలెట్ యూనిట్ ల మొదటి రాండమైజేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూపాలపల్లి నియోజక వర్గానికి సంబంధించిన అదనపు బ్యాలెట్ యూనిట్లు 396 పారదర్శకంగా ఎన్ఐసి హైదరాబాద్ రూపోందించిన సాఫ్ట్ వేర్ వినియోగిస్తూ ఆన్లైన్లో మొదటి ర్యాండమైజేషన్ ప్రక్రియ అందరి సమక్షంలో పూర్తి చేసామని తెలిపారు. అనంతరం భూపాలపల్లి నియోజకవర్గం లోని వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులు అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు తో కలిసి ఈవీఎం గోదాం భద్రత ను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల విభాగం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ కాదు అది 'స్కాంగ్రెస్' పార్టీ

రైతాంగానికి కష్టాలు తప్పవ న్నారు. కడియం ఫౌండేషన్ తో దాదాపు 22 మంది దళిత బిడ్డలను ఉన్నతవిద్యకు తాను సహకరిస్తున్నారని, కరోన్ విపత్తులో ఆదుకున్నా నని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి 2018 లో పోటీ చేసి, మరల్ 2023లో వచ్చారని, ఐదేళ్ల కాలంలో ప్రజల ఇబ్బందులను ఏనాడు పట్టించు కోలేదని విమర్శించారు. నియోజకవర్గంలో ఓటు హక్కు ఉన్నంత మాత్రాన స్థానికురాలు అయిపోతుందా... హైదరాబాద్ లో ఉంటూ, స్థానికంగా అందుబాటులో ఉండదని అన్నారు. తనకు మరోసారి సేవ చేసే భాగ్యాన్ని కల్పించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ జిల్లా అధ్యక్షుడు పాగాల సంపత్ రెడ్డి, రైస్ మిల్లర్ల రాష్ట్ర ఉపాధ్యక్షులు బెలిదె వెంకన్న, నియోజకవర్గ నాయకులు చింతకుంట్ల నరేందర్ రెడ్డి, రాపోలు మధుసూదన్ రెడ్డి, బూర్ల శంకర్, నీల గట్టయ్య, వినోద్ కుమార్, నాగరబోయిన యాదగిరి, బాలరాజు, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పోగుల సారంగపాణి, సురేష్ కుమార్, మండల అధ్యక్షుడు మాచర్ల గణేష్, ఎంపిటీసీ గన్ను నర్సింహులు, రజాక్, గుర్రం ఫాతి కుమార్, బూర్ల శ్రీనివాస్, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీఅధికారంలోకి రాగానే..



కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుండే బోయిన చిన్నన్న ఎంపీపీ కురుసంబుచ్చక్క ఎంపీటీసీ దందర కళ్యాణి యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గందర రాజేందర్ పంకిన సర్పంచ్ బొచ్చు శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోట రాజబాబు రామ్మోహన్ రావు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తల పాల్గొన్నారు.

పార్టీలోకి ఆహ్వానించిన దుద్దిళ్ల

మండలంలోని పెద్దతూండ్ల,కొండంపేట గ్రామాలకు చెందిన బీఆర్ఎస్, బీజేపీ నాయకులతోపాటు, గౌడ సంఘం నాయకులు పలువురు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బడితేల రాజయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి మంగళవార మంథని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి దుద్దిళ్ల శ్రీదర్ బాబు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ గెలుపునకు ప్రతి ఒక్కరూ సైనికుడిలా పని చేయాలని కోరారు. ఎంపీపి మల్హర్‌రావు, ఎంపిటిసి ఏనుగు నాగరాని, గ్రామశాఖ అధ్యక్షులు జక్కుల వెంకట స్వామి,శనిగరం శ్రీకాంత్, సింగిల్ విండో డైరెక్టర్ ఇప్ప మొండయ్య, సర్పంచ్ బానోత్ రాజు నాయక్,ఎొార్డు సభ్యుడు బండ విష్ణువర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు రాజిరెడ్డి,యూత్ నాయకుడు రాహుల్,రమణారెడ్డి, పాల్గొన్నారు.

అధికారంలోకొచ్చిన 100 రోజుల్లో అమలు చేస్తాం

కాంగ్రెస్ పార్టీ అధికారంలో రాగానే మేనిఫెస్టోలో ఉన్న పథకాలను వంద రోజుల్లో అమలు చేసి చూపిస్తామని కాంగ్రెస్ నాయకులు ఉన్నారు. మంగళవారం మహా ముత్తారం మండలం నర్సింగాపూర్ గ్రామం లో రానున్న ఎన్నికల్లో శ్రీ దుద్దిల్ల శ్రీధర్ బాబు గెలుపు కోసం గడప గడపకు తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాలను ప్రజలకు వివరించారు. కెసిఆర్ ప్రభుత్వం పది సంవత్సరాల నుండి ప్రజలను మభ్యపెడుతూ వచిచ్చిందన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపునకు పాటుపడాలని అన్నారు. మండల అధ్యక్షుడు పక్కల సడవలి, రాష్ట్ర ఎలక్షన్ క్యాంపనింగ్, జాయింట్ కన్వీనర్ ఇనుకొండ వెంకటరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు దేవేందర్ రెడ్డి, జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ జయశంకర్ జిల్లా లింగమల్ల శారద దుర్గయ్య, కిషన్ , మండల ఎలక్షన్ క్యాంపనింగ్ చైర్మన్ ఓలాపు శంకర్, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

రుణమాఫీ కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

అన్నారు. మళ్ళీ మీ ఆశీర్వాదంతో మూడవ సారి తనను ఆదరించాలని కోరారు. నారాయణపూర్, రామా రావుపల్లి, ఎస్సీ-కాలనీ, వెంకటేశ్వర్లపల్లి, మల్లయ్యపల్లి, అందుగులమెది, తిమ్మాపూర్, పొరకలపల్లి, బూర్గుపేట, రామకష్ణపూర్, అనందపూర్, పట్వారుపల్లి గ్రామాలలో సీతక్క ప్రచారం కొనసాగించారు. రాష్ట్ర కిసాన్ సెల్ అధ్యక్షుడు అన్వేష్ రెడ్డి ప్రచారంలో పాల్గొని సీతక్కన మూడోసారి ముచ్చటగా గెలిపిస్తే రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వం మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి ములుగు జిల్లా అభివద్ధికి సేవ చేస్తుందన్నారు. ఆయాగ్రామాలలో ఉన్నటువంటి గ్రామదేవతలను దర్శించుకున్నారు. ప్రతిగ్రామంలో మహిళా సోదరీమణులు ఘన స్వాగతం పలికారు. తిమ్మాపూర్ గ్రామపంచాయతీలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సీతక్క ప్రచారంలో తిరుగుతుంటే తెలంగాణ రాష్ట్ర బీసీ సంఘం అధ్యక్షుడు నాయిని భరత్ సీతక్కను కలిసి బీసీ సంఘం మద్దతు ఉంటుందని తెలిపారు. సీతక్క అభిమానులు, కెసిఆర్ ను వణికిస్తున్న సీతక్క అనే టైటిల్ తో పాటలు కూడా పాడి మరింత ఉత్సాహాన్ని పెంపొందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సీనియర్ నాయకులు, అనుబంధ సంఘాల జిల్లా నాయకులు, మండల నాయకులు, సీతక్క అభిమానులు పాలొన్నారు.

మైనారిటీల సంక్షేమానికి పెద్దపీట

ఆర్ఎస్ఎస్ ప్రచారక్‌గా పనిచేసిన రేవంత్‌రెడ్డి తెలుగుదేశం, ఆ తర్వాత కాంగ్రెస్‌లో చేరి ఇప్పుడు కాంగ్రెస్‌ను నడిపిస్తున్నారని విమర్శించారు. ప్రతిపక్ష పార్టీలు ముఖ్యంగా కాంగ్రెస్ స్పీడ్ తగ్గిందని అన్నారు. గులాబీ తుపాను భీభత్సానికి కాంగ్రెస్ కొట్టుకు పోయిందన్నారు. మన అభ్యున్నతి కోసం పాటు పడుతున్న కేసీఆర్ నాయకత్వం కొనసాగలంటే మళ్ళీ భూపాలపల్లి లో గండ్ర వెంకట రమణారెడ్డి గుర్తుకు ఓటువేసి, ముచ్చటగా మూడోసారి కేసీఆర్ ను ముఖ్యమంత్రి చేయాలని చేశారు. ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర మాట్లాడుతూ భూపాలపల్లి నియోజకవర్గ పరిధిలో ఉన్న ప్రతి ముస్లిం కుటుంబాలలో నేను ఒక సోదరుడిల ఉన్నానని అన్నారు. భూపాల పల్లి జిల్లా కేంద్రంలో ఈద్గా నిర్మాణం చేపట్టి, భూపాల పల్లి జిల్లా కేంద్రంలో 5ఏకరాలతో మైనారిటీ కమ్యూనిటి హల్ నిర్మాణానికి స్థలం కేటాయించామన్నారు. షాది ఖాన కోసం రానున్న రోజుల్లో ఎకరం స్థలం కేటాయిస్తానని తెలిపారు. ఇప్పటికే రూ.70లక్షల నిధులు కేటాయించడం జరిగిందన్నారు ఈద్గాలకు, ఖబరస్థాన్‌లకు నిధులు కేటాయించడం జరిగిందని అన్నారు. బీజేపీ ముస్లింల అభివద్ధికి రూపాయి ఇవ్వలేదన్నారు. అభివద్ధి చేస్తున్న ప్రభుత్వానికి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను అధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్ గౌడ్, పట్టణ అధ్యక్షుడు కటకం జనార్ధన్, బీఆర్ ఎస్ నాయకులు ముస్లిం మైనారిటీ జిల్లా మండల నాయకులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) అభ్యర్థులను ఆదరించాలి

దేశ సంపదనంతా కట్టి పెడుతున్నారని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం లక్షలకొట్ల రాయితీలు పెట్టుబడిధర్లకు ఇస్తున్నారు కానీ రైతులకు రుణమాఫీ చేయడానికి మనసు ఒప్పడం లేదన్నారు. ప్రభుత్వాలు పేదల కోసం కాదు పెట్టుబడుదారుల కోసమేనని దీనిని బట్టి అర్థమవుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ 9 సంవత్సరాలు అధికారంలోకి ఉండి పేదలకు ఒరగ పెట్టిందేం లేదన్నారు. నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తానని ఒక్కరికి కూడా ఇవ్వలేకపోయారన్నారు. అలాగే దళితుల్ని సీఎం చేస్తారని దళిత బంధు, మూడు ఎకరాల భూమి, బీసీ బందు తదితర అన్ని హామీలు తుంగలో తొక్కారన్నారు. ఇంటికో ఉద్యోగం కలగానే మిగిలిపోయింది అన్నారు. 60 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో కుంభకోణాలు తప్ప అభివద్ధి లేదన్నారు. నేడు మేము అభివద్ధి చేస్తామని కాంగ్రెస్ అభ్యర్థులు ముందుకు రావడం సిగ్గుచేటు అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజల్లో ఉద్యమాలు చేపడుతున్న సిపిఎం అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కమ్యూనిస్టు అభ్యర్థులు ఎమ్మెల్యేలుగా గెలిస్తేనే ప్రశ్నించే గొంతుగా నిలబడతారన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సాంబరాజు, యాదగిరి, మండల కార్యదర్శి బోడ నరేందర్, జిల్లా కమిటీ సభ్యులు పోత్కానూరి ఉపేందర్, నాయకులు కానీబోయిన బాలరాజు, బర్ల శ్రీరాములు శాఖ కార్యదర్శి అవుశెట్టి గట్టయ్య, దాడిగే రాజు, గురం యాదయ్య, అశోక్, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సక్రమంగా పోలింగ్ నిర్వహణకు కట్టుదిట్టమైన చర్యలు

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్.

నవతెలంగాణ- ములుగు



అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ సక్రమంగా జరిగే విధంగా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు. మంగళ వారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్, జాయింట్ ప్రధాన ఎన్నికల అధికారి సర్ఫరాజ్ అహ్మద్, రాష్ట్ర స్థాయి ఉన్నత స్థాయి అధికారులతో కలిసి రాష్ట్ర శాసనసభకు జరగబోయే సాధారణ ఎన్నికల ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారు లతో వీడియో సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ములుగు రిటర్నింగ్ అధికారి ఐటిడిఏ పిఓ అంకిత్ తో కలసి జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ పోలింగ్ రోజు అత్యవసర సేవలు కింద విధులు నిర్వహించే ఓటర్లు తమ ఓటు హక్కు ముందస్తుగా వినియోగించుకునేందుకు ఎన్నికల కమిషన్ అవకాశం కల్పించిందని, దరఖాస్తు చేసుకున్న ఓటర్ల కోసం రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ఫెసిలిటేషన్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో పోటీ చేసే అభ్య ర్థులకు తప్పనిసరిగా ఇంటి నుంచి ఓటు హక్కు విని యోగించుకునే ఓటర్ల జాబితా వివరాలను అందజే యాలని అన్నారు. పట్టణ ప్రాంతాల్లోని పోలింగ్ కేంద్రాల్లో వంద శాతం, గ్రామీణ ప్రాంతాల్లోని పోలింగ్ కేంద్రాలలో 60 శాతం వెబ్ క్యాస్టింగ్ చేయాలని, మిగిలిన పోలింగ్ కేంద్రాల బయట సిసి కెమేరాలు ఏర్పాటు చేయాలని అన్నారు. నూతన ఓటర్లకు ఓటర్ గుర్తింపు కార్డులు పంపిణీ జరిగేలా చర్యలు తీసుకోవాలని పేర్కొ న్నారు. పోలింగ్ రోజు విధులు నిర్వహించే ప్రభుత్వ ఉద్యోగులు, ఇతర సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించాలని అన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఈవిఎం యంత్రాల ర్యాండమై జేషన్ పూర్తి చేసి, ఈవిఎం కమిషనింగ్ ప్రక్రియ ప్రారంభిం చాలని అన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఈవిఎం యంత్రాల డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు, రిసెప్షన్ కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎన్నికల ప్రచారం సంబంధించి సమావేశాలు, సభలు నిర్వహించుకునేందుకు వచ్చే దరఖాస్తులకు సకాలంలో అనుమతులు మంజూరు చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో 31 వేల 873 ఓటరు గుర్తింపు కార్డులు ముద్రణకు ఆర్డర్ పెట్టామని, ఇప్పటివరకు 20 వేల 573 ఓటరు గుర్తింపు కార్డులు జిల్లాకు చేరుకున్నాయని, వాటిలో 62 మినహాయించి మిగిలిన కార్డులు పంపిణీ చేశామని అన్నారు. ఓటరు గుర్తింపు కార్డు ప్రింటింగ్ వారితో సమన్వయం చేసుకున్నామని, మరో 2 రోజుల్లో 8 వేల 759 ఓటరు గుర్తింపు కార్డులు వస్తాయని, వీటిని త్వరితగతిన పంపిణీ చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

జాతీయస్థాయి కరాటే పోటీలకు డిస్నీలాండ్ విద్యార్థులు



నవతెలంగాణ-దామెర

తెలంగాణ రాష్ట్రస్థాయిలో ఆదివారం మహబూబాబాద్ జిల్లాలోని నెల్లికుదురులో నిర్వహించిన కరాటే పోటీల్లో డిస్నీల్యాండ్ విద్యార్థులు పాల్గొని జాతీయస్థాయికి ఎంపిక కావటం పట్ల కరస్పాండెంట్ డి.శోభారాణి, డైరెక్టర్లు రాకేష్ భాను, దినేష్ చందర్‌లు హర్షం వ్యక్తం చేశారు. ఈ పోటీల్లో పళ్ళ రాజేష్ గోల్డ్‌మెడల్, పంపన అభిరామ్ సిల్వర్ మోడల్ సాధించి జాతీయ స్థాయికి ఎంపిక కావడం జరిగినది. జాతీయస్థాయిలో జనవరి నెలలో ఢిల్లీలో నిర్వహించే కరాటే పోటీల్లో ఇద్దరు విద్యార్థులు పాల్గొననుండగా వారిని ముఖ్యసలహాదారు దయ్యాలసదయ్య అభినందించి పథకాలను ప్రశంస పత్రాలను అందించారు. విద్యార్థులు జాతీయస్థాయికి ఎంపిక కావటానికి శిక్షణ ఇచ్చిన కరాటే మాస్టర్ కాల్వల వెంకటేష్‌ని యజమాన్యం అభినందించింది. తోటి విద్యార్థులు, ఉపాధ్యాయులు విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

అధికారులు బాధ్యతతో విధులు నిర్వర్తించాలి

- శిక్షణ తరగతుల్లో జిల్లా ట్రైనీ కలెక్టర్ శ్రద్ధశుక్లా



నవతెలంగాణ-పరకాల

ఎన్నికల విధుల్లో భాగస్వాములవుతున్న అధికారులు బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని జిల్లా ట్రైనీ కలెక్టర్ శ్రద్ధశుక్లా అన్నారు. ఈనెల 30న నిర్వహించనున్న పోలింగ్‌పై పరకాల నియోజకవర్గ కేంద్రంలో పీఓ, ఏపీవోలకు ఎన్నికల నిర్వహిస్తున్న రెండు రోజుల శిక్షణ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ త్వరలో జరగనున్న ఎన్నికల్లో అధికారులు బాధ్యతతో విధులు సక్రమంగా నిర్వర్తించాలని ఓటర్లకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. సమస్యాత్మక పోలింగ్ బూత్‌ల్లో ఏవైనా అవాంఛనీయ సంఘటనలు జరిగినా, ఈవీఎం ప్యాడ్స్ మొరాయించిన వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేయాలని ఆదేశించారు. అదేవిధంగా గ్రామాల్లో, పట్టణ కేంద్రాల్లో వద్ధులు, వికలాంగుల ఉండే నివాస ప్రాంతాలను గుర్తించి వారి ఓటింగ్‌కు తీసుకోవాలని అందుకుసంబంధిత పార్టీల ఏజెంట్ల సహకారంతో రెండురోజుల్లో హోం పోలింగ్ కార్యక్రమాన్ని పూర్తి చేయాలని అన్నారు. ఈనెల 30న జరగనున్న సాధారణ అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు గాను మంగళవారం స్థానిక ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ఎన్నికల నిర్వహణ సిఓ, ఏవోలకు రెండు రోజుల శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నట్లు ఎన్నికల ఆర్‌ఓ శ్రీనివాస్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో అధికారులు గోపాలకృష్ణ,ఎన్నికల రిట ర్నింగ్ అధికారి శ్రీనివాస్, సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నాటి నిధులతోనే అభివృద్ధి పనులు

నవతెలంగాణ-శాయంపేట



మాజీ స్పీకర్ సిరికొండ మధు సూదనాచారి హయాం లోనే అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు చేయగా, మంజూరైన నిధులతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని సర్పంచ్ కందగట్ల రవి అన్నారు. శాయంపేట గ్రామ పంచాయతీ ఆవరణలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సోమవారం రాత్రి జరిగిన రోడ్ షోలో ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, జడ్పీ చైర్ పర్సన్ గండ్ర జ్యోతి శాయంపేట గ్రామపంచాయతీ పరిధిలో అభివృద్ధి పనులు చేయలేదని విమర్శలు గుప్పించడంతో, దానిపై సర్పంచ్ స్పందించి మాట్లాడారు. రూ. 1.80 కోట్ల నిధులతో గ్రామంలో సిసి రోడ్లు వేశామని, గ్రామపంచాయతీకి ఈజీఎస్ నుండి మంజూరైన మూడు కోట్ల నిధులతో ఎమ్మెల్యే బినామీలతో బీసీ కాలనీ నుండి శాయంపేట వరకు రోడ్డు పనులు చేయించినట్లు తెలిపారు.

సిడిఎఫ్ నిధులు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని ఆరోపించారు. ఈ సమావేశంలో కో ఆప్షన్ సభ్యులు ఎండి సాదిక్, నాయకులు బూర కుమారస్వామి పాల్గొన్నారు.

అభివృద్ధి చేస్తున్న బీఆర్ఎస్‌కు పట్టంకట్టండి : దాస్యం



నవతెలంగాణ-కాజీపేట

రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్న బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు పట్టం కట్టాలని, ఆశీర్వదించి గెలిపిస్తే ఐదేళ్లు సేవ చేస్తానని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. కాజీపేట 62వ డివిజన్‌లో దాస్యం వినయ్ భాస్కర్, శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్, మేయర్ గుండు సుధారాణి, ఎంపీ పసునూరి దయాకర్‌లతో కలిసి మంగళవారం విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యకర్తలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో జరిగిన సంఘటనలు, సన్నివేశాలు, ఉద్యమమే ఊపిరిగా తను చేసినటు కార్యక్రమాల కొరకు ప్రజలకు తెలుసన్నారు. ఉద్యమంలో, కరోనా కష్టకాలంలో, వరదల సమయంలో ప్రతిపక్ష నాయకులు ప్రజలకు ఏంచేశారో చెప్పాలన్నారు. ప్రజల కష్టకాలంలో కనిపించని నాయకులకు ప్రజలు బుద్ధిచెప్పడానికి సిద్ధంగా ఉన్నారని, శాసనసభ్యుడిగా ఉన్న తను నియోజకవర్గంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఐదేళ్ల పాలనలో రూ.5 కోట్లు తీసుకురాలేకపోయా నన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత ప్రతి డివిజన్‌కు రూ.5 కోట్ల నిధులు తీసుకురావడంతో పాటుగా అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలు తీసుకొస్తున్నానని, 62వ డివిజన్లో సుమారు రూ.19 కోట్లతో అభివద్ధి పనులు చేయడం జరిగిందన్నారు. పశ్చిమ నియోజకవర్గంలో రజకులు, ముదిరాజ్ కమ్యూనిటీ హాల్ లు, మోడల్స్ స్మశాన వాటికలు ఉన్నాయన్నారు.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అనేక అభివద్ధి కార్యక్రమాలు చేయడంతో పాటు పదేళ్ల పాలనలో ఎనలేని అభివృద్ధి చేశానని చెప్పారు. తెలంగాణ రాష్ట్రం రాక ముందు త్రాగునీటి,కరెంటు కష్టాలు ఉన్నాయని ప్రస్తుతం అవి లేకుండా చేసిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌ది అన్నారు. కాజీపేట అభివృద్ధిలో భాగంగా రూ.70 కోట్లనిధులతో బ్రిడ్జి నిర్మాణ పనులు జరుగుతున్నాయని, పశ్చిమ నియోజకవర్గం ఇప్పటికే ఐటీ హబ్,ఎడ్యుకేషనల్ హబ్,కల్చరల్ హబ్‌గా తీర్చిదిద్దడం జరిగిందన్నారు. ప్రజలు మండల కార్యాలయం దూరంగా ఉందని చెప్పడంతో మండల కార్యాలయాన్ని సైతం కాజీపేటకు మార్చడం జరిగిందని తెలిపారు. స్థానిక యువతకు ఉద్యోగ, ఉపాధి కోసం స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలను టాస్క్ వారి సహకారంతో నిర్వహించేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. రైల్వే ఉద్యోగులు ఎటువంటి ఇబ్బందులు పడకుండా వారికి కావలసిన అభివృద్ధి పనులతో పాటు సమస్యలను పరిష్కరించడం జరిగిందన్నారు. కేసీఆర్ భరోసా ద్వారా ప్రతి ఇంటికి 400 గ్యాస్, ఇన్సూరెన్స్, సన్నబియ్యం, పింఛన్ అందించడం జరుగుతుందని, రైతుల కష్టాలు లేకుండా వ్యవసాయం చేయాలన్న ,అన్నివర్గాల ప్రజలు ఆనందంగా ఉండాలన్న కారు గుర్తుకు ఓటువేసి భారీ మెజారిటీతో తమను గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కన్వీనర్ జనార్ధన్ గౌడ్, రైతుబంధు సమన్వయ సమితి సభ్యుడు సుంచు కృష్ణ, ఆర్‌టీఏమెంబర్ కటపుర్ రాజు,నాయకులు పులి రజనీకాంత్, డివిజన్ ఇంచర్జ్ సురసి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నేతల నిబంధనల అతిక్రమణపై కాంగ్రెస్ నిలదీత

- హోం ఓటింగ్‌లో పోలీసులతో కాంగ్రెస్ నాయకుల వాగ్వివాదం



నవతెలంగాణ-పరకాల

ఈనెల 30న జరిగే సాధారణ అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా వృద్ధులకు, వికలాంగులకు హోం ఓటింగ్ కార్యక్రమాన్ని మూడు రోజుల్లో పూర్తి చేయాలని ఎన్నికల అధికారులు ఆదేశించడంతో మంగళవారం మండలంలోని నాగారంలో సంబంధిత ఎన్నికల సిబ్బంది హోంఓటింగ్ కార్యక్రమంలో పాల్గొని గ్రామంలో ఉన్న వృద్ధులు, వికలాంగులైన 14 మంది నివాసాలకు ఇంటికి వెళ్లి సమాచారం తెలుసుకునేందుకు స్థానిక అంగన్‌వాడీ టీచర్, బీఎల్‌వో వెళ్లి వివరాలను నమోదు చేసుకున్న క్రమంలో ఎంపీటీసీ, మండల వైస్‌ఎంపీపీ, బీ ఆర్ఎస్ మండల అధ్యక్షులు చెంతిరెడ్డి మధుసూదన్‌రెడ్డి ఎలాంటి ఐడి ఆధారాలు లేకుండా ఎన్నికల సిబ్బందితో ఓటింగ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. దీంతో స్థానిక కాంగ్రెస్‌పార్టీ నాయకులు, సర్పంచ్ కటుకూరి స్రవంతి, ఉపసర్పంచ్ కొసరి రాజులు ఎలాంటి ఆధారాలు లేకుండా టిఆర్ఎస్ పార్టీ నాయకులు హోం ఓటింగ్‌లో పాల్గొని టిఆర్ఎస్ సపోర్ట్ చేయటం ఏమిటని అభ్యంతరం వ్యక్తంచేయడంతో గ్రామంలో గొడవకు దారితీస్తున్న క్రమంలో సమాచారాన్ని తెలుసుకున్న సీఐ వెంకటరత్నం తన సిబ్బందితో గ్రామంలోకి చేరుకొని హోంఓటింగ్ కార్యక్రమంలో జరుగుతున్న పరిస్థితులను తెలుసు కొని కాంగ్రెస్ పార్టీ నాయకులకు సర్దిచెప్పడంతో గొడవ సద్దుమణగడంతో ప్రశాంతంగా హోంఓటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ గ్రామంలో కార్యక్రమం జరుగుతుందని సమాచారాన్ని ఎన్నికల అధికారులు మాకు తెలియజేయక పోవడమేకాకుండా ఈ కార్యక్రమంలోఆయా పార్టీల ఏజెంట్లుగా ఉండాలనే నియమ నిబంధన లు ఉన్నప్పటికీ మాకు ఎందుకు తెలియజేయలేదని ప్రశ్నించారు. ఎలాంటి ఆధారాలతో స్థానిక ఎంపీటీసీ మధుసూదన్‌రెడ్డి వృద్ధులను బీఆర్ఎస్ వైపు ఓటు వేసేలా ఒప్పంద రహస్యాలు చేయడంలో అంతర్యమేమిటని, బీఆర్ఎస్‌కే చెందిన నాయకులకు ఎన్నికల అధికారులు ఎలా అనుమతిస్తారు ? తమను ఎందుకు అనుమతించరన్నారు. అంతేకాకుండా బీఎల్‌ఓ భర్త టీఆర్ఎస్ మాజీ గ్రామఅధ్యక్షులు, ప్రస్తుత రైతు సమన్వయ కమిటీ గ్రామ అధ్యక్షులు రాజయ్య ఎలా పోలింగ్ చిట్టీలు అందిస్తారని నిలదీయడంతో అలాంటివి ఇక నుండి జరగవని గ్రామంలో ఎన్నికల నిర్వహణ సమర్థవంతంగా జరిగేలా అందరు సహకరించాలని సీఐ వెంకటరత్నం కోరడంతో హోం ఓటింగ్ కార్యక్రమాన్ని ఎస్సై శివకృష్ణ ఆధ్వర్యంలో పూర్తి చేశారు.

ఏ ప్రభుత్వం వచ్చినా హక్కుల కోసం పోరాడుతాం



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ఎన్నికలకు ముందు ఓట్ల కోసం రాజకీయ పార్టీలు గీత కార్మికులకు ఇచ్చిన హామీలు అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని, వాటిని అమలు చేసేదాకా వారి హక్కుల కోసం సంఘం పోరాడుతుందని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల వెంకటరమణ అన్నారు. మంగళవారం కల్లుగీత కార్మిక సంఘం 66వ వార్షికో త్సవం హంటర్‌రోడ్డులోని గౌడహాస్టల్ భవన్‌లో హనుమ కొండ జిల్లా అధ్యక్షులు గౌని సాంబయ్యగౌడ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంవీ. రమణ హాజరైమాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్, ఆర్థికశాఖ మంత్రి హరీష్‌రావు, ఐటి శాఖ మంత్రి కేటీఆర్ , ఎక్సైజ్ మినిస్టర్ శ్రీనివాస్‌గౌడ్ వివిధ సందర్భాల్లో జరిగిన సభలలో గీత కార్మికులకు ఐదు హామీలు ఇచ్చారు. వాటిలో ఏ ఒక్కటి కూడా అమలుకు నోచుకోలేదన్నారు. వేలాది మందితో జిల్లా కలెక్టర్ కార్యాలయాల ముందు, ఇందిరాపార్క్ వద్ద మహాధర్నాలు నిర్వహించామని అయినా వారి నుండి ఎలాంటి సమాధానం రాలేదన్నారు. ఇప్పుడు ఎన్నికల సందర్భంగానైనా ఎందుకు ఇవ్వలేకపోయారో సమాధానం చెప్పి ఓట్లు అడగాలని డిమాండ్ చేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ గోపా అధ్యక్షుడు రాజుగౌడ్, బొనగాని యాదగిరి, తాళ్లపల్లి జనార్దన్‌గౌడ్, రాష్ట్ర కమిటీ సభ్యులు బుర్ర సుధాకర్, జిల్లా ఉపాధ్యక్షులు వల్లాల గంగాధర్, జనగాం బిక్షపతి సీనియర్ సంఘ నాయకులు కోతి సాంబరాజు, మాచర్ల సదానందం, వివిధ మండలాల అధ్యక్ష, కార్యదర్శులు, గీత కార్మికులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఉచిత కంటి వైద్య పరీక్షలు



నవతెలంగాణ-కాశిబుగ్గ

కాశిబుగ్గ ఎల్బీనగర్ లోని శ్రీసాయి విజ్ఞాన భారతి హై స్కూల్ విద్యార్థులకు మంగళవారం దర్శన్ ఐ హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ బచ్చు సింధు ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా హాస్పిటల్ కోఆర్డినేటర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఈరోజుల్లో ప్రతి ఇంట్లో స్మార్ట్ ఫోన్ వాడకం రోజురోజుకు పెరుగుతుందని తద్వారా పిల్లల కంటి పై ప్రభావం చూపుతోందన్నారు ఈ విషయాన్ని తల్లిదండ్రులు జాగ్రత్తగా గమనించి పిల్లలను మొబైల్ ఫోన్ లకు దూరంగా ఉంచాలన్నారు. మొబైల్ ఫోన్ వాడడం వల్ల కలిగే నష్టాలను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో మార్కెటింగ్ మేనేజర్ ఎండి మోయిన్ పాషా, వైద్య సిబ్బంది సంధ్య రాహుల్, పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ సామల శశిధర్ రెడ్డి, డైరెక్టర్లు రోజా రెడ్డి, సంధ్యారాణి, తదితరులు పాల్గొన్నారు.

ఆశీర్వదించండి అభివృద్ధి చేసుకుందాం : చల్లా

నవతెలంగాణ-గీసుగొండ



పార్టీ అధికారంలోకి రానే రాలేదు రాగానే హైదరాబాద్ చుట్టుపక్క ఉన్న ప్రభుత్వ భూములన్నీ అగ్రాస్ పెడతానని రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించడాన్ని పరకాల అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి తీవ్రంగా ఖండించారు. మండలంలోని బొడ్డు చింతలపల్లి, శాయంపేట, వంచనగిరి, ఊకల్ గ్రామాలలో ఎమ్మెల్యే అభ్యర్థి చల్లాధర్మారెడ్డి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆడపడుచులు కోలాటాలతో బతుకమ్మలతో మంగళహారతులు ఇస్తూ ఆయనకు ఆహ్వానం పలికారు ఈ సందర్భంగా చల్లా మాట్లాడుతూ టిఆర్ఎస్ అధికారంలోకి రాగానే ల్యాండ్ పూలింగ్ చేస్తాదని అసత్య ప్రచారాలను కాంగ్రెస్ చేస్తుందని ప్రజలు నమ్మవద్దని, ల్యాండ్ పూలింగ్ అనేది ఉండదని ప్రజలకు వివరించారు. టెక్స్‌టైల్ పార్కులో రైతుల వద్ద నుంచి తీసుకున్న భూములు రైతుల సమ్మతితోనే తీసుకున్నామని ఏ రైతుకు అన్యాయం చేయలేదని దానివల్ల రైతులు కూడా బాగుపడ్డారని ఆయన అన్నారు.

కాంగ్రెస్ పార్టీకి పరకాలలో రోజురోజు ఆదరణ కరువుతుందని అన్నారు,కాంగ్రెస్ పార్టీ కి పరకాల నియోకవర్గంలో సరైన నాయకుడు లేక పక్క నియోజకవర్గ నుండి అరువు తెచ్చుకున్నారని ఆయన ఎదవ చేశారు,సంక్షేమ పథకాలు చూసి ప్రతిపక్ష పార్టీలకు కళ్ళు ఓర్వలేక అసత్య ప్రచారాలు చేస్తున్నారని అసత్య ప్రచారాలు చేసే కాంగ్రెస్ కు తగిన గుణపాఠం చెప్పాలని ప్రజలను కోరారు,టిఆర్ఎస్ సంక్షేమ పథకాలు చూసి ప్రతిపక్ష పార్టీలకు కళ్ళు ఓర్వలేక అసత్య ప్రచారాలు చేస్తున్నారని అసత్య ప్రచారాలు చేసే కాంగ్రెస్ కు తగిన గుణపాఠం చెప్పాలని ప్రజలను కోరారు. కెసిఆర్ పాలనలో ప్రతి గడపగడపకు సంక్షేమ పథకాలు అందాయని కేసీఆర్ ను కొనియాడారు.

ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పోలీస్ ధర్మారావు, అధ్యక్షులు వీరగోని రాజకుమార్, యూత్ అధ్యక్షులు శిరీసె శ్రీకాంత్, దళిత బంధు చైర్మన్ కోట ప్రమోద్, మండల నాయకులు కొలుపుల కట్టయ్య, ముంత రాజయ్య వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణలో పోలింగ్ అధికారులే కీలకం



- జిల్లా ఎన్నికల అధికారిణి, కలెక్టర్ పి. ప్రావీణ్య
- పీఓ, ఏపీఓ శిక్షణ కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్



నవతెలంగాణ-వర్ధన్నపేట

ఎన్నికల నిర్వహణలో పోలింగ్ అధికారుల పాత్ర కీలకమని జిల్లా ఎన్నికల అధికారిణి, కలెక్టర్ పీ.ప్రావీణ్య పేర్కొన్నారు. మంగళవారం బొల్లికుంట లోని వాగ్దేవి ఇంజనీరింగ్ కళాశాలలో ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు ఏర్పాటు చేసిన ఎన్నికల శిక్షణ శిబిరాన్ని ఆమె వర్ధన్నపేట రిటర్నింగ్ అధికారి, అదనపు కలెక్టర్ ఆశిని తానాజీ వాఖడే తో కలిసి సందర్శించి కొనసాగుతున్న శిక్షణ విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శిక్షణ అధికారులకు అత్యంత ముఖ్యమని, శిక్షణ పొందు ఎన్నికల సిబ్బందికి ఎలాంటి సందేహాలు ఉన్న నివృత్తి చేసుకోవాలని, తొలి సారి శిక్షణ పొందుతున్న సిబ్బంది జాగ్రత్తగా నేర్చుకోవాలని, ఎన్నికల శిక్షణ లో భాగంగా తొలివిడత శిక్షణ ఇప్పటికే అందజేయడం జరిగిందని, రెండవ దఫా శిక్షణ నిర్వహించడం జరుగుతుందని, ఎన్నిక నిర్వహణ విధానంలో భాగంగా బ్యాలెట్, కంట్రోలింగ్ యూనిట్, వీవీ ప్యాట్ ల అమరిక తదితర అంశాల గురించి అధికారులు సంపూర్ణ అవగాహన కలిగి వుండాలని, విధి నిర్వహణలో ఉన్న అధికారులకు పోస్టల్ బ్యాలెట్ అందజేయ డం జరిగిందని, శిక్షణ పొందు అధికారులు ఓటు వినియోగానికి వీలుగా ఇక్కడే రెండు ఫెలిటిటేషన్ కేంద్రాలు ఏర్పాటు చేసి సీసీ కెమెరాలు అమర్చడం జరిగిందని, ఆయా రాజకీయ పార్టీల , పోలింగ్ ఎజెంట్ లు కూడా ఇక్కడ అందుబాటులో ఉండాలని సూచించారు. అనంతరం వర్ధన్నపేటలోని ఆర్ఓ కార్యాలయంలో నిర్వహిస్తున్న పోస్టల్ బ్యాలెట్ నిర్వహణ ప్రక్రియ ను కలెక్టర్ పరిశీలించి సమర్ధంగా నిర్వహించుటకు అధికా రులకు తగు సూచనలు చేశారు.

ఈ శిక్షణ కార్యక్రమంలో అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి విజయ్, మాస్టర్ ట్రైనీ లు తదితరులు పాల్గొన్నారు.

కారు గుర్తుకు ఓటు వేసి అభివృద్ధికి అండగా నిలవాలి

- అవినీతి పాలనకు కేరాఫ్ అడ్రస్ కాంగ్రెస్ పార్టీ
- ప్రజలందరికి అందుబాటులో ఉండి అండగా నిలిచేది మీ బిడ్డ అరూరినే





నవతెలంగాణ-వర్ధన్నపేట

తెలంగాణ రాష్ట్రంలో ప్రతి గడపగడపకు సంక్షేమ పథకాలు అందించిన ప్రభుత్వం ఏదైనా ఉందంటే అది సీఎం కేసీఆర్ సారథ్యంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలోనే జరిగిందని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు వర్ధన్నపేట నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఆరూరి రమేష్ అన్నారు. మంగళవా రం మండలం కట్ర్యాల, రామవరం, దివిటిపల్లి, దమ్మన్నపేట, బండౌతాపురం, అంబేద్కర్‌నగర్, బొక్కల గూడెం, ల్యాబర్తి, కొత్తపల్లి, ఇల్లంద గ్రామాల్లో వర్ధన్నపేట నియోజకవర్గ అభ్యర్థి అరూరి రమేష్ ఎన్నికల ప్రచారం నిర్వహిం చారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరూరి రమేష్‌కి పార్టీ శ్రేణులు, ప్రజలు ఊరురా బ్రహ్మరథం పట్టారు. డప్పు చౌప్పుల్లు, కోలాటాలం, బతుకమ్మలు, బోనాలు, మంగళహరుతులతో ఘన స్వా గతం పలికారు. ప్రచారంలో భాగంగా అరూరి రమేష్ మాట్లాడుతూ నిత్యం అందుబాటులో ఉంటూ వారి కష్టసుఖాలలో పాలుపంచుకొని అండగా ఉంటూ ప్రజలకు సంక్షేమ పథకాలు అందాయంటే పనిచేసిన ప్రభుత్వం కెసిఆర్ ప్రభుత్వమేనని వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి కేఆర్.నాగరాజు కొత్త నాటకాలకు తేరతీసారని ఆరోపించారు. ప్రజా మద్దత్తు లేక ఎం మాట్లాడుతున్నాడో ఆయనకే తెలియడం లేదు. గత పదేళ్లుగా ప్రజల మధ్యలో ఉంటూ వారి కష్ట సుఖాల్లో పాలుపంచుకుంటున్నానని తెలిపారు.

ఎవరి చరిత్ర ఎలాంటిదో ప్రజలకు తెలుసని, వారే సరైన సమయంలో చెబుతారని అన్నారు. ప్రజా సేవా పరామవధిగా ప్రతీ నిత్యం ప్రజా క్షేత్రంలో ఉంటున్నానే తప్ప ఎప్పుడు ఎవరికీ అన్యాయం చేయలేదని అన్నారు. కానీ నీ వల్ల ఎన్ని కుటుంబాలు రోడ్డునపడ్డాయో జిల్లా ప్రజలకు, నియోజకవర్గ ప్రజలకు తెలుసనీ ఆరోపించారు. నియోజకవర్గ స్థితిగతులపై కనీస అవగాహన లేకుండా, ఏ గ్రామంలో ఏం అభివృద్ధి జరిగింది. ఇంకా ఏం జరగాలి అనే విషయాల పట్ల నీకు కనీస అవగాహన ఉందా ?అని ప్రశ్నించారు. గత పదేళ్లుగా వర్ధన్నపేట నియోజకవర్గ అభివృద్ధికి, నియోజకవర్గ ప్రజా సంక్షేమానికి అహర్నిశలు కృషి చేస్తున్నానని వెల్లడించారు. నియోజకవర్గ ప్రజలు నా నమ్మకం ఉంచి మరో సారి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా డీసీసీబీ చైర్మన్ మార్నెనీ రవీందర్‌రావు,ఎంపిపి అప్పారావు, జెడ్పీటీసీ బిక్షపతి,పాక్స్ చైర్మన్ రాజేష్‌కన్నా, ఆత్మచైర్మన్ గోపాల్‌రావు, మండల పార్టీ అధ్యక్షుడు తూళ్ల కుమారస్వామి, వైస్ ఎంపీపీ సోమలక్ష్మిసోమయ్య, మా ర్కెట్ చైర్మన్ స్వామిరాయుడు, సర్పంచ్ గుజ్జ సంపత్‌రెడ్డి, సుంకరి సాంబయ్య, గొడిశాల శ్రీనివాస్, మరుపట్ల అరుణ సాయికుమార్, ఎంపీటీసీ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలి : రవీష్ గుప్త



నవతెలంగాణ-పాలకుర్తి

ఈనెల 30న జరిగే సాధారణ ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించేందుకు పిఓలు, ఏపీవోలు సిద్ధంగా ఉండాలని పాలకుర్తి నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు, ఐఏఎస్ అధికారి రవీష్ గుప్త ఎన్నికల సిబ్బందికి సూచించారు. మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించిన పిఓ,ఎపిఓల శిక్షణ కార్యక్రమానికి పాలకుర్తి నియోజకవర్గ ఎన్నికల ఆర్వో రోహిత్ సింగ్‌తో కలిసి ఆయన మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణను అధికారులు ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియ రోజు బూతులలో చేపట్టాల్సిన విధి విధానాలపై వివరించారు. ప్రజలు ఓటు హక్కు వినియోగించుకునేందుకు వచ్చినప్పుడు నిబంధనలను తప్పకుండా అమలు చేయాలని, ఓటరు క్రమ సంఖ్య, వేలిపై ఇంకు పెట్టడం తదితర అంశాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఎప్పటికప్పుడు ఎన్నికల సిబ్బందికి సూచనలు సలహాలు ఇవ్వాలని తెలిపారు. ఎన్నికల సిబ్బంది ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉండాలన్నారు. సమావేశంలో నియోజకవర్గంలోని ఆరు మండలాల ఏఆర్వోలు, ఎలక్షన్ డిటి, రెవిన్యూ ఇన్స్పెక్టర్లు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

బచ్చన్నపేటలో పల్లా రాజేశ్వర్ రెడ్డి ప్రచారం



నవతెలంగాణ-బచ్చన్నపేట

మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక చౌరస్తాలో ఆయన ప్రజలతో మాట్లాడారు.ప్రచారంలో 200 నుండి 300 వరకు మహిళలు పాల్గొన్నారు. రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతుండ గానే యువతి సొమ్మసిల్లి పడిపోయారు. అక్కడ ఉన్న ఎమ్మెల్యే రాజయ్య ఆ యుతిని తన కాళ్లపై పడుకోబెట్టుకొని యువతి కళ్ళపై నీళ్లు చల్లి యువతిని లేపి పక్కన కూర్చోబెట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రతీ ఓటరును కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే రాజయ్య, మాజీ ప్రభుత్వ చీఫ్ విప్ వెంకటేశ్వర్లు, మండల ప్రధాన కార్యదర్శి గుర్రపు బాలరాజు, బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు గంధమల్ల నరేందర్, సర్పంచ్ వడ్డేపల్లి మల్లారెడ్డి, ఉప సర్పంచ్ కొండా హరికిషన్, పీఏసీఎస్ చైర్మన్ పులిగిల్ల పూర్ణచందర్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బొడిగం చంద్రారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సేవాకుడిని గెలిపించాలి : ఉషాదయాకర్ రావు



నవతెలంగాణ-దేవరుప్పుల

నిరంతరం ప్రజా క్షేత్రంలో ఉంటూ ప్రజల బాగోగులతో పాటు, పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధిని పరుగులెత్తించిన మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఎర్రబెల్లి దయాకర్ రావు ట్రస్టు చైర్‌పర్సన్ ఉషాదయాకర్ రావు పిలుపు నిచ్చారు. మండలంలోని పడమటి తండ, లక్ష్మణ్ తండా, సీత్యాతండా, లకావత్ తండ, పొట్టిగుట్ట తండా, దేవుని గుట్టతండా, దుబ్బతండా, తూర్పుతండా,చిప్పరాళ్ల బండతండా, నల్లకుంట తండా, పెద్దతండాల్లో మంగళవారం ఆమె పర్యటించారు.

యశస్విని గెలుపే లక్ష్యంగా ప్రచారం



నవతెలంగాణ-దేవరుప్పుల

పాలకుర్తి నియోజక వర్గ కాంగ్రెస్ అభ్యర్థి మామిడాల యశస్విని రెడ్డి గెలుపు కోసం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెద్ది కృష్ణ మూర్తిగౌడ్ అధ్వర్యంలో 'గడప గడపకు కాంగ్రెస్' ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ నాయకులు దేవరుప్పుల గ్రామంలో విస్తృత ప్రచారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు కాసారపు ధర్మారెడ్డి,గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు ఉప్పలయ్య,నాయకులు రెడ్డి రాజుల రమేశ్, సోమ నర్సయ్య, చలమా రెడ్డి, ప్రకాష్, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ నిర్వహణకు కట్టుదిట్టమైన చర్యలు

- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

సక్రమంగా పోలింగ్ నిర్వహణకు అవసరమైన కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, అత్యవసర సర్వీస్ల ఉద్యోగుల కోసం రిటర్నింగ్ అధికారుల కార్యాలయంలో ఫెసిలిటేషన్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని, ప్రతి ఓటర్కు తప్పనిసరిగా ఓటరు సమాచార స్లిప్‌లు పంపిణీ చేయాలని, పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ పూర్తి చేసి అవసరమైన శిక్షణ అందించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. మంగళవారం హైదరాబాదు నుండి రాష్ట్ర సంయుక్త ప్రధాని ఎన్నికల అధికారి సర్ఫరాజ్ అహ్మద్, రాష్ట్ర స్థాయి ఉన్నత స్థాయి అధికారులతో కలిసి ఆయన ఎన్నికల ఏర్పాట్లపై జిల్లాల అధికారులతో వీడియో సమావేశంలో సమీక్షించారు. ఈ సందర్భంగా వికాస్ రాజ్ మాట్లాడుతూ ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని,రాజకీయ పార్టీలు, అభ్యర్థులకు అవసరమైన అనుమతులు నిబంధనలు మేరకు సకాలంలో అందించాలని ఆదేశించారు. పట్టణ ప్రాంతాల్లోని పోలింగ్ కేంద్రాల్లో 100% గ్రామీణ ప్రాంతాల పోలింగ్ కేంద్రాల్లో 60 శాతం వెబ్ క్యాస్టింగ్ చేయాలని, మిగిలిన పోలింగ్ కేంద్రాల బయట సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. నూతన ఓటర్లకు ఓటర్ గుర్తింపు కార్డులు పంపిణీ జరిగే చర్యలు తీసుకోవాలని చెప్పారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఏవీఎం యంత్రాలు పూర్తిచేసి ఈవీఎం కమిషన్ ప్రక్రియ ప్రారంభించాలన్నారు. ఎన్నికల కోడ్ పై వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఇంటి వద్ద నుంచి ఓటు సేకరణ వివరాలు ప్రతిరోజు మీడియా ద్వారా తెలియజేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి సిహెచ్ శివలింగయ్య, అదనపు కలెక్టర్, పాలకుర్తి ఆర్వో రోహిత్ సింగ్, ఉపఎన్నికల అధికారి సుహాసిని, జనగామ ఆర్వో మురళీకృష్ణ, స్టేషన్‌ఘన్పూర్ ఆర్వో రామ్మూర్తి, ఎన్నికలనోడల్ అధికారులు సయ్యద్ ఇస్మాయిల్, అనిల్ కుమార్, వినోద్ కుమార్, ఎస్ఐసి రాంప్రసాద్, ఏవో రవీందర్, ఈడీఎం దుర్గారావు, తహసిల్దార్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మోకు కనకారెడ్డిని అసెంబ్లీకి పంపించండి

- పట్టణాన్ని సమగ్రంగా అభివృద్ధి చేస్తాం
- ఇంటింటికి సీపీఎం ప్రచారం





నవతెలంగాణ-జనగామ

30న జరగనున్న శాసనసభ ఎన్నికల్లో సీపీఎం అభ్యర్థి మోకు కనకా రెడ్డికి ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన సతీమణి మోకు భవాని కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం జనగామ పట్టణంలోని రెడ్డిస్ట్రీట్, గుండ్లగడ్డ, కూరగాయల మార్కెట్ ఏరియా, ధర్మశాల, బ్రాహ్మణ వీధి, వాసవి కాలనీ, ప్రగతినగర్, అంబేద్కర్‌నగర్, దుర్గమ్మగుడి ఏరియాలో ఇంటింటిప్రచారం నిర్వహించారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికుల హక్కుల కోసం నిరంతరం ఉద్యమిస్తున్న రైతాంగ ఉద్యమ నేత మోకు కనకా రెడ్డి సుత్తి, కొడవలి, నక్షత్రం గుర్తుపై ఓట్లు వేసి మీ ప్రతినిధినిగా అసెబ్లీకి పంపించాలని కోరారు. ప్రజలు ఆదరించి గెలిపిస్తే అర్హులైన వారికి రేషన్‌కార్డులు, డబల్ బెడ్ రూమ్ ఇల్లు, పట్టణంలో స్వచ్ఛమైన మంచీనీరును అందించేలా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జనగాం సీనియర్ నాయకులు బొట్ల శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యులు ఎండి షబానా, గంగాపురం మహేందర్, పట్టణ కమిటీ సభ్యులు కళ్యాణం లింగం, బాల్నె వెంకట మల్లయ్య, పందిళ్ళ కళ్యాణి, పల్లెల లలిత, దూసరి నాగరాజు,సీనియర్ నాయకులు పాము కృష్ణమూర్తి, బూడిదిఅంజమ్మ, చీర రజిత, బూడిది జ్యోతి, గాడి శివ, ఆడెపు రమేష్, రజిత, లక్ష్మి, ఎండి గౌసియా, నాజియా, సాయి ప్రకాష్, రాజు, లక్ష్మి, సునీత, గంపల సురేష్, పొన్నాల వరలక్ష్మి, దానమ్మ ఉమా, చీర రజిత, ముసపట్ల జయ, మానస, స్వప్న, పావని, రేణుక, కవిత, విజయ,శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

24న సభను జయప్రదం చేయండి

సీపీఎం ఎమ్మెల్యే అభ్యర్థి మోపు కనకారెడ్డి గెలుపు కోసం ఈనెల 24వ తేదీన జనగామ పట్టణంలో నిర్వహించే ఎన్నికల బహిరంగ సభను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కమిటీ పిలుపు నిచ్చింది. బహిరంగ సభ ఏర్పాట్ల పనులను సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు మంగళవారం పర్యవేక్షించారు.ఈసందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు, జనగామ పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలలో సీపీఎం అభ్యర్థి మోకు కనకారెడ్డి సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక గెలిపించాలని కోరారు. కనకా రెడ్డి గెలుపు కాంక్షిస్తూ పట్టణంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ పక్కన గల, ధర్మ కొండల్ రెడ్డి గ్రౌండ్లో బహిరంగ సభను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈబహిరంగ సభకు ముఖ్య అతిథులుగా మాజీ ఎంపీ, సీపీఎం సభ్యురాలు కామ్రేడ్ సుభాషిణితో పాటు సిపిఎం రాష్ట్ర నాయకత్వం హాజరవుతున్నారని తెలిపారు. జనగామ నియోజకవర్గంలోని నియోజకవర్గంలో ఉన్న పార్టీ సభ్యులు, శ్రేణులు, సానుభూతిపరులు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర కార్యదర్శి పుప్పాల శ్రీకాంత్, సిపిఎం సీనియర్ నాయకులు బొట్లశ్రీనివాస్,జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి, పాము రామకృష్ణమూర్తి, మహేందర్, శంకర్, అడేపు రాంమల్లయ్య, కనకచారి తదితరులు పాల్గొన్నారు.

దొరల రాజ్యం కావాల్నా..? ప్రజల రాజ్యం కావాల్నా..?

- పల్లా స్వార్థంతో సైనిక్ స్కూల్ రాలే..
- ఒక్క ఆడబిడ్డను ఓడించేందుకు

ఇందరా : తీన్మార్ మల్లన్న



నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

దొరల రాజ్యం కావాల్నా..? ప్రజల రాజ్యం కావాల్నా..? మనల్నిమోసం చేసిన కేసీఆర్‌ను మనము మోసమే చేద్దామని ఒక్కసారి ఆలోచించి ఓటు వేయాలని కాంగ్రెస్ నేత, రాష్ట్ర ప్రచార కమిటీ కన్వీనర్ తీన్మార్ మల్లన్న అన్నారు. మంగళవారం ఆయన నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి సింగపురం ఇందిర తరపున కార్నర్ మీటింగ్‌లో పాల్గొని మాట్లాడారు. మాయల ఫకీర్ ప్రాణం చిలుకలో ఉన్నట్లుగా, కేసీఆర్ ప్రాణాలు ధరణిలో ఉన్నాయని ధరణిపోతే రైతుబంధు రాదని అంటున్న కేసీఆర్, నువ్వు గెలిస్తే కదా వచ్చేదని ఎద్దేవా చేశారు. లక్షల కోట్ల కేసీఆర్ మోసాన్ని బయటకు గుంజి, పేదలకు పంచుతామన్నారు. పక్కనగల మంత్రి ఎర్రబెల్లి కాలి సీసాలతో గ్రామపంచాయతీ నడపాలని చెప్పిన ప్రబుద్ధుడన్నారు. రాష్ట్ర క్యాబినెట్లో ఉన్న మంత్రులంతా పరమానందయ్య శిష్యుల కంటే అధ్వాన్నమని, ఆత్మగౌరవం నిలబెట్టే కాంగ్రెస్‌ను గెలుపించుకోవాలని, ఆత్మగౌరవం తాకట్టు పెట్టే...కడియం శ్రీహరిని గెలిపించుకుంటారో తేల్చుకోవాలని ప్రజలకు హితవు పలికారు. పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆయన విద్యా సంస్థలకోసం..సైనిక్ స్కూల్ నియోజక వర్గానికి రాకుండా అడ్డుకున్నారని ఆరోపించారు. తెలంగాణ ఇచ్చిన సోనియమ్మ ఇందిరక్కను నియోజకవర్గ ప్రజల చేతిలో పెట్టిందని, కడియం, పల్లా, కేసీఆర్ మోకాళ్ళమీద దేకుకుంట వచ్చినా.. ఇక్కడ గెలిచే పరిస్థితి లేదని తాము చేసిన సర్వేలో తేలిందన్నారు. కడియంశ్రీహరి, రాజయ్యలు నియోజక వర్గంలో కాంగ్రెస్ గెలిస్తే, కాంగ్రెసులోకి రావాల్సిందేనన్నారు. ఇందిరను గెలిపించి అసెంబ్లీకి తీసుకుపోయే జిమ్మేదారి తనదని ఛాలెంజ్ చేశారు.

బతుకులు ఆగం చేసిండు : ఇందిరా

పండగల పేరుతో బతుకమ్మచీరలతో,గల్లీకో బెల్టు షాపు తెచ్చి, తెలంగాణ మహిళల బతుకులు ఈ కేసీఆర్ ఆగం చేసిండని కాంగ్రెస్ అభ్యర్థి సింగపురం ఇందిర ధ్వజమెత్తారు. శివునిపల్లి గ్రామంలో రచ్చబండ పేరిట ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తెలంగాణ వస్తే నీళ్ళు,నిధులు, నియామకాలు అంటూ నమ్మబలికి కేసీఆర్ చదువుకున్న యువతకు మొండి చేయి చూపి, గొర్రెలు బర్రెలు కాసుకోమని చెప్పి, పదేళ్లు తమ జీవితాలతో చెలగాటం ఆడుతున్నారన్నారు. కాంగ్రెసును ఓటేసి గెలిపిస్తే, ఒక్క గ్యారెంటీ మాకిస్తే, పది గ్యారెంటీలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే రాజారెడ్డి, జిల్లా నాయకులు జెడ్పీ స్టాండింగ్ కమిటీ చైర్మన్ మారపాక రవి, లింగాల జగదీష్ రెడ్డి, మండల అధ్యక్షుడు శిరీష్ రెడ్డి, నాగరబోయిన శ్రీరాములు,మాజీజెడ్పీటీసీ గుర్రం యాదగిరి, మేకల మల్లేశం, నీల లింగం, నీల రాములు, చింత జ్యోత్స్న సమ్మయ్య, కోల శ్రీనివాస్, బిక్షపతి, రాజేష్, ఉప్పలయ్య, అరుణ, తదితరులు పాల్గొన్నారు.

కడియంని మహిళలు తరిమికొడతారు

రఘునాథపల్లి : నేను స్టేషన్‌ఘన్పూర్‌లో లోకల్ అని... కడియం శ్రీహరి పర్వతగిరి మండలానికి చెందిన వాడని అతన్ని మహిళలు తరిమికొట్టే రోజులు దగ్గరలో ఉన్నాయని, ఎన్‌కౌంటర్లు సృష్టించిన కడియం శ్రీహరిని దళితులు తరిమికొడతారని స్టేషన్‌ఘన్పూర్ కాంగ్రెస్ అభ్యర్థి సింగపురం ఇందిరా అన్నారు. మంగళవారం రఘునాథపల్లి మండలం, వీరారెడ్డి తండా, చింతలగూడెంలో భారీ బైక్‌ర్యాలీ నిర్వహించారు. అమ్మను గెలిపించాలనిఆమె కూతురు డాక్టర్ సింగపురం ఆరిప్తా కార్యకర్తలకు ప్రజలను కోరారు. యువత చూపు కాంగ్రెస్ వైపు ఉందని,ఈసారి కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఇందిరా మాట్లాడుతూ రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ మెజార్టీ స్థానాల్లో అధికారంలోకి వస్తుందన్నారు. శ్రీహరిని ప్రజలు, దళితులు తరిమికొట్టడానికి ఇంకా పది రోజులు మాత్రమే ఉందన్నారు. ఒకసారి అవకాశం ఇస్తే అభివృద్ధి, సత్తా చూపిస్తానని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జేడ్పీటీసీ సభ్యులు లింగాల జగదీశ్ చంద్ర రెడ్డి, ఎంపీపీ మేకల వరలక్ష్మి నరేందర్, మండ లాధ్యక్షులు కోళ్ల రవి గౌడ్, పోరెడ్డి మల్లారెడ్డి, బిట్ల బాబు, నీలం మోహన్, కొమురెల్లి రచ్చ సోమనాథ్ తదితరులు పాల్గొన్నారు.

ఆదరిస్తే మరింత అభివృద్ధి చేస్తా : మంత్రి ఎర్రబెల్లి

నవతెలంగాణ-కొడకండ్ల

పాలకుర్తి నియోజకవర్గం ప్రజలు ఆదరించి ఆశీర్వదిస్తే పాలకుర్తి నియోజకవర్గాన్ని అభివృద్ధిలో మరింత ముందుకు తీసుకెళ్తానని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. మండలంలోని రేగుల తండాలో మంత్రి ఎర్రబెల్లి, మండలంలోని పలు గ్రామాల్లో మంత్రి సతీమణి ఉషారాణి పలు గ్రామాల్లో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ గత తొమ్మిది సంవత్సరాల కాలంలో కేసీఆర్ సారథ్యంలో అనేక సంక్షేమ పథకాలు చేపట్టి పాలకుర్తి నియోజకవర్గం ముందంజలో ఉందని, నియోజకవర్గ ప్రజలు మళ్లీ ఆదరించి ఆశీర్వదిస్తే పాలకుర్తి నియోజకవర్గాన్ని మరింత ముందుకు తీసుకెళ్తానన్నారు. కాంగ్రెస్ పార్టీ చెప్పే బూటకపు మాటలను నమ్మి మోసపోవద్దని, కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని సూచించారు. ఈకార్యక్రమంలో జెడ్పీటీసీ సత్య



మ్మ, ఎంపీపీ జ్యోతి, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, టిఆర్ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎర్రజెండాను అసెంబ్లీకి పంపించండి



నవతెలంగాణ-బయ్యారం

పేదల హక్కుల కోసం పోరాటం చేస్తున్న ఎర్రజెండాను అసెంబ్లీకి పంపాలని సీపీఐ (ఎం) పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు మండ రాజన్న, మండల కార్యదర్శి నంబూరి మధులు కోరారు. మంగళవారం మండల కేంద్రంలో ఇంటింటికి తిరుగుతూ ఓట్లను అభ్యర్థించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల తరఫున పోరాటం చేసేది ఎర్రజెండా అని, పేద ప్రజల వెంట ఉంటూ ఇంటి స్థలాల కోసం మండలంలో ఎన్నో పోరాటాలు చేశామన్నారు. వ్యవసాయ కార్మికులు కూలీల హక్కుల కోసం పోరాటం చేసింది కూడా ఎర్రజెండ సీపీఐ (ఎం) పార్టీ అని అన్నారు. 30న జరిగే ఎన్నికల్లో సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకి ఓటు వేసి దుగ్గి కృష్ణను గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మెరుగు వెంకన్న, రైతు సంఘం మండల కార్యదర్శి తిరుపతిరావు, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

హరిప్రియాకు పట్టం కట్టాలి : బీఆర్ఎస్

నవతెలంగాణ-గార్ల



ఇల్లందు నియోజక వర్గంతో పాటు మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఇల్లందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియాకు ఈ నెల 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికలలో మరోసారి గెలిపించాలని ఆ పార్టీ ఎంపీటీసీ శీలం శెట్టి రమేష్ కోరారు. ఇల్లందు నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బానోత్ హరిప్రియాను గెలిపించాలని ఎంపిటీసి రమేష్ అధ్వర్యంలో మండల కేంద్రంలో అ పార్టీ శ్రేణులు మంగళవారం కరపత్రాలతో ఇంటింటి ప్రచారంనిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ మహిళ ఎమ్మెల్యేగా ఉన్న హరిప్రియా పల్లె నిద్ర పాదయాత్ర చేపట్టి మండలంలో అన్ని గ్రామాలలో సీసీ రోడ్లు నిర్మించారని, రాంపురం చెక్ డ్యాంపై హై లెవల్ బ్రిడ్జి నిర్మాణంకు నిధులు మంజూరు చేసి శంకుస్థాపన చేశారని చెప్పారు. అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు చేస్తున్న ఎమ్మెల్యే హరిప్రియాను మరో సారి గెలిపించుకోవాల్సిన బాధ్యత మండల ప్రజలపై ఉందని చెప్పారు. ఈ ప్రచారంలో కె.రమేష్, వి.వెంకటేశ్వర్లు, జి.అరుణ్, టి.రవీందర్,శ్రీనివాస్,భాస్కర్‌రావు, ప్రశాంత్ పాల్గొన్నారు.

ప్రచారంలో దూసుకెళ్తున్న బీఆర్ఎస్

నవతెలంగాణ-బయ్యారం



ఇల్లందు నియోజక వర్గ బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం మండలంలోని బాలాజీ పేట గ్రామ పంచాయతీలో జగ్నితండలో బీఆర్ఎస్ సర్పంచ్ జగన్ అధ్వర్యంలో జరిగిన ఇంటింటి ప్రచారంలో ముఖ్య అతిథిగా జెడ్పీ చైర్‌పర్సన్ బిందు నాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి భానోత్ హరిప్రియ నాయక్ గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, ఓటర్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

నవతెలంగాణ-బయ్యారం



మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో మంగళవారం బయ్యారం, జగ్గుతండాలలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఇల్లందు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోరం కనకయ్య చేతి గుర్తుకు ఓటు వేయాలని సుమారు 300 మందితో భారీ ర్యాలీ చేట్టారు.ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షులు కంబాల ముసలయ్య, పట్టణ అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ ధనసరి కోటమ్మ, ఉపసర్పంచ్ వీరబోయిన కవిత, జగ్గుతండా సర్పంచ్ బోడ రమేష్, ఎంపీటీసీ తిరుమల శైలజ రెడ్డి, తమ్మిశెట్టి కుమారి, జిల్లా కార్యదర్శి ములకూరు వీరారెడ్డి, తిరుమల ప్రభాకర్ రెడ్డి, వెంకటపతి, నాగరాజు, సూరం సుధాకర్ రెడ్డి, పోతుగంటి సుమన్, పగడాల శ్రీను, నందగిరి భద్రయ్య, వెంకటేశ్వర్లు, కోయగురి రామకృష్ణ రెడ్డి, దాసరి శ్రీధర్, వీరన్న, పాషా, కమల్, కొండూరు రవి, లోకుంట్ల రవి, రేణుక, శివమ్మా, రామగిరి వెంకటేశ్వర్లు, సూర్యనారాయణ పాల్గొన్నారు.

హమాలీ కార్మికుల సమస్యలను పరిష్కరిస్తా

- పాలకుర్తి కాంగ్రెస్ ఇన్‌చార్జి ఝూన్సీ రెడ్డి

నవతెలంగాణ-తొర్రూరు

పట్టణంలో పని చేస్తున్న హమాలీ కార్మికుల సమస్యల పరిష్కరిస్తానని పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ హనుమాన్ల ఝూన్సీ రాజేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం రోడ్డు మీద పని చేసే కార్మికులకు, బండ, సివిల్ సప్లై కార్మికులు దాదాపు 150 కుటుంబాల కార్మికులను శాసనసభ ఎన్నికల్లో సీపీఐ పార్టీ బలపరుస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి యశస్వినీ రెడ్డి చేతి గుర్తుకు ఓటు వేయాలని కోరారు. అలాగే మీ సమస్యలు ఏమి ఉన్నా నేను ఎన్నికల తర్వాత తప్పక పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు తమ్మెర విశ్వేశ్వరరావు, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు ఓమ బిక్షపతి, సీపీఐ మండల సహాయ కార్యదర్శి కామ్రేడ్ బందు మహేందర్, ఏఐటీయూసీ నాయకులు మంగళంపల్లి మల్లయ్య, కార్మిక నాయకులు వీరన్న, ప్రభాకర్, మంగళంపల్లి ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



సీపీఎం అభ్యర్థుల గెలుపుతోనే అభివృద్ధి సాధ్యం

- గెలిచాక పార్టీలు మారనని అభ్యర్థులు చెప్పగలరా..?
- సీపీఎం అభ్యర్థి దుగ్గి కృష్ణ గెలుపుకై రోడ్ షో

నవతెలంగాణ-గార్ల



పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలంటే సీపీఎం అభ్యర్థుల గెలుపుతోనే సాధ్యం అని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పి.సోమయ్య, జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్‌లు అన్నారు. ఇల్లందు నియోజకవర్గ సీపీఎం ఎమ్మెల్యే అభ్యర్థి దుగ్గి కృష్ణ గెలుపును కాంక్షిస్తూ సీపీఎం అధ్వర్యంలో మండలంలోని నగరం, బాలాజీ తండ, పినిరెడ్డిగూడెం, గోపాలపురం, సీతంపేట తదితర గ్రామాలతో పాటు గార్ల పట్టణంలో మంగళవారం భారీ రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా స్దానిక సీపీఎం కార్యాలయం నుండి పట్టణ పురవీధులలో భారీ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం స్దానిక నెహ్రూ సెంటర్‌లో కందునూరి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ముగింపు బహిరంగ సభలో మాట్లాడుతూ తమ్మినేని వీరభద్రం ఎంపిగా ఉన్న సమయంలో ఎంపి నిధులతో ఎర్ర కాలువ నిర్మాణం చేపట్టడం ద్వారా గార్ల పెద్ద చెరువుకు సాగు నీరు అందించడంతో రైతులకు పుష్కలంగా పంటలు పండుతున్నాయని, వై.రాధాకృష్ణ మూర్తి ఎంపిక ఉన్న కాలంలో రాంపురం, బుద్దారం లిఫ్ట్ ఇరిగేషన్ నిర్మించడం వలన రైతుల పంటలకు సాగు నీరు అందుతుందని గుర్తు చేశారు. 2005లో సీపీఎం ఎంపిల కృషితో అటవీ హక్కుల చట్టం, ఉపాధి హామీ చట్టాలను తీసుకురావడం జరిగిందని,సీపీఎంఅభ్యర్థులను గెలిపిస్తే ప్రజలకు ఉపయోగపడే పనులు చేస్తారని స్పష్టం చేశారు. అంబేద్కర్ కల్పించిన ఓటు హక్కును అమ్ముకుని దుర్వినియోగం చేసుకోవద్దని, ప్రజల హక్కులు ఎలుగెత్తి చాటేందుకు సీపీఎం అభ్యర్థులకు ఓట్లు వేయాలని కోరారు. అనంతరం అభ్యర్థి దుగ్గి కృష్ణ మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ నుండి గెలిచిన ఎమ్మెల్యే అభ్యర్థులు కనకయ్య, హరిప్రియాలు స్వార్థం కోసం పార్టీలు మారారని, మరలా ఓట్లు అడగడానికి వచ్చిన అభ్యర్థులు ఇకపై గెలిచిన పార్టీలోనే ఉంటామని పార్టీలు మారమని హామీ ఇస్తారా..? అని ప్రశ్నించారు. మండల ఓటర్లు సీపీఎం అభ్యర్థిని ఆశీర్వదించి అసెంబ్లీకి పంపించాలని కోరారు. దుగ్గి కృష్ణకు మహిళలు పూలతో ఘన స్వాగతం పలికారు. ఈ రోడ్ షోలో జిల్లా, మండల కమిటీ సభ్యులు ఎస్.రాజమౌళి, కె.ఉపేందర్, కె.కవితా, బి.హరి, వి.వెంకటేశ్వర్లు, జి.రాజారావు, ఐ.గోవింద్, ఎ.సత్యవతి, ఎ.వీరాస్వామి,వి.కొండయ్య, ఉప సర్పంచ్‌లు కె.మహేశ్వరావు, బి.లోకేశ్వరావు, ఎల్లయ్య ఉపేందర్ రెడ్డి, వశ్యా, రామ కృష్ణ, నవీన్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఆదరించండి

- మంత్రి సత్యవతి రాథోడ్

నవతెలంగాణ-గూడూరు



గత తొమ్మిది సంవత్సరాల్లో కేసీఆర్ చేసిన అభివృద్ధిని చూసి ఆదరించండి,మూడోసారి ముచ్చటగా శంకర్ నాయక్‌ను ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలిపించాలని మంత్రి సత్యవతి అన్నారు. మంగళవారం గూడూరు మండలంలో పలుగ్రామాలలో ఎన్నికల ప్రచారంలో మంత్రి సత్యవతి రాథోడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాలలో గిరిజనులకు సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న పోడు భూముల సమస్యను పరిష్కరించి పట్టాలిచ్చింది బీఆర్ఎస్ ప్రభుత్వమేని సీఎం కేసీఆర్‌కే ఘనత దక్కుతుందన్నారు. సంక్షేమ పథకాలు అమలు జరగాలంటే తప్పక టిఆర్ఎస్‌ను గెలిపించాలన్నారు. కేసీఆర్ ప్రభుత్వం వచ్చాక తెలంగాణ పల్లెల్లో ఎంతో అభివృద్ధి జరిగిందన్నారు. మండలంలో చిర్రకుంట తండా, రాములు తండా, పడమటి తండా, గూడూర్ టౌన్, పొనుగోడు, అయోధ్యపురంలో ప్రచారం కొనసాగింది. అమూల్యమైన ఓటును కారు గుర్తుకు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నూకల నరేష్ రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బీరవెల్లి భరత్ కుమార్ రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ బిందు, జిల్లా పరిషత్ కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్ ఖాసీం, గూడూరు జెడ్పీటీసీ సుచిత్ర బాలు నాయక్, మండలాధ్యక్షులు వేం వెంకటకృష్ణా రెడ్డి, వైస్ ఎంపీపీ అరే వీరన్న, ఎంపీటీసీల ఫోరమ్ అధ్యక్షులు బోడ కిషన్ నాయక్, మండల సర్పంచ్‌ల ఫోరమ్ అధ్యక్షులు ముక్క లక్ష్మణ్ రావు, ప్రధాన కార్యదర్శి నూకల సురేందర్, నాయకులు చీదుల వెంకన్న, సోమునాయక్, పెసరి శివ, భాస్కర్ నాయక్, రహిమ్, వల్లపు శ్రీను, మండల కొమురయ్య, కటార్ సింగ్, కత్తి వెంకన్న, బొంత రాములు, నూకల అశోక్, రవి నాయక్, సురేష్ నాయక్, మండల కుమార్, బోడ ఎల్లయ్య, ఒగ్గుల విజయ్, బోడ సూరయ్య, సంపంగి రాములు, తదితరులు పాల్గొన్నారు.

హెలీ ప్యాడ్ స్థలాన్ని పరిశీలించిన మంత్రి

ఈనెల 25 గూడూరు మండలంలో మంత్రి హరీష్ రావు పర్యటన సందర్భంగా మండల కేంద్రంలో ఏర్పాటు చేయనున్న బీఆర్ఎస్ సభ, హెలిప్యాడ్ స్థలాలను మంత్రి సత్యవతి రాథోడ్ పరిశీలించారు. భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నూకల నరేష్ రెడ్డి, జెడ్పీ చైర్ పర్సన్ బిందు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బీరవెల్లి భరత్ కుమార్ రెడ్డి, జెడ్పి కోఆప్షన్ నెంబర్ ఎండి కాసిం, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఉపాధ్యక్షులుగా నాయిని శ్రీనివాస్ ఎన్నిక

నవతెలంగాణ-బయ్యారం



బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులుగా నాయిని శ్రీనివాస్‌ను మండల పార్టీ అధ్యక్షులు తాతా గణేష్ అధ్యక్షతన ఇల్లందు బీఆర్ఎస్ అభ్యర్థి బానోత్ హరిప్రియ మంగళవారం నియమించారు. ఈ సందర్భంగా నాయిని శ్రీనివాస్ మాట్లాడుతూ తన పై నమ్మకంతో బాధ్యతలు అప్పగించినందుకు ఎమ్మెల్యే హరిప్రియకు, తాత గణేష్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అభివృద్ధికి, ఎమ్మెల్యే అభ్యర్థి గెలుపుకు శక్తివంచన లేకుండా కృషిచేస్తానని తెలిపారు.

గూడూరు కాంగ్రెస్ అధ్యక్షులుగా చిట్టె వెంకన్న నియామకం

నవతెలంగాణ-గూడూరు

గూడూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా చిట్టె వెంకన్నను నియమిస్తూ మహబూబాబాద్ డిసిసి అధ్యక్షులు జన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి మంగళవారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో నియామక పత్రం అందజేశారు. మండలంలోని బోల్లపల్లి గ్రామానికి చెందిన చిట్ట వెంకన్న సుదీర్ఘకాలంగా కాంగ్రెస్ పార్టీలో ఉంటూ సేవలందిస్తున్నారు. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ నా నియమకానికి సహకరించిన జిల్లా పార్టీ అధ్యక్షులు భరత్ చందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ మురళి నాయక్, జిల్లా నాయకులు. రమేష్ చందర్ రెడ్డి, ప్రదీప్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు.



కనకయ్య గెలుపునకు ప్రచారం

నవతెలంగాణ-గార్ల



తెలంగాణ ఇచ్చిన పార్టీగా కాంగ్రెస్‌ను గుర్తించి ఈ ఎన్నికలలో కాంగ్రెస్‌కు అధికారం కట్టబెడితే ఆరు గ్యారంటీ సంక్షేమ పథకాలను ఖచ్చితంగా అమలు చేసి తీరుతామని ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోరం కనకయ్య స్పష్టం చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల పరిధిలోని మర్రిగూడెం, బుద్దారం,గార్ల, రాంపురం, మద్దివంచ గ్రామ పంచాయతీలలో మంగళవారం జోరుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా తీర్లాపురం గ్రామంలో పలు పార్టీలకు చెందిన 80 కుటుంబాలు అ పార్టీ పిఎసిఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గా ప్రసాద్ అధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు. కనకయ్య మాట్లాడుతూ ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్, బీజేపీలకు ప్రజలు గుణపాఠం చెప్పేందుకు, కాంగ్రెస్‌కు పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. ఈ ప్రచారంలో జెడ్పీటీసి జాటోత్ ఝాన్సీ లక్ష్మీ, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ధనియాకుల రామారావు,సర్పంచ్‌లు అజ్మీర బన్సీలాల్, బానోత్ ప్రవళ్లిక, భూక్య కమిలి, ఎంపీటీసీ మాళోత్ వెంకట్ లాల్, నాయకులు రావూరి వెంకట్రామయ్య,గుండా వెంకటరెడ్డి, ఎస్.ప్రవీణ్ కుమార్, సీపీఐ రాష్ట్ర నాయకులు కట్టెబోయిన శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

Format C-1

(for candidate to publish in Newspapers, TV)

Declaration about criminal cases:

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of candidate : Smt. DANASARI ANASUYA SEETHAKKA, H. No. 1-98 Jaggannapet Village, Mulugu Mandal of Mulugu District. 506343.

Name of Political Party: **INDIAN NATIONAL CONGRESS**

(Independent candidates should write "Independent" here)

Name of Election: **GENERAL ELECTIONS TO THE TELANGANA LAGISLATIVE ASSEMBLY, 2023**

* Name of Constituency: **109-MULUGU (ST)**

I, **DANASARI ANASUYA SEETHAKKA** (name of candidate), a candidate for the above mentioned election; declare for public information the following details about my criminal antecedents:

A) PENDING CRIMINAL CASES

Sl No.	Name of the Court	Case No. and dated	Status of Case(s)	Section of Acts concerned and brief description of offence(s)
1	1-JUDICIAL MAGISTRATE OF FIRST CLASS, (CRIMINAL COURT FOR AGENCY AREAS) BHADRACHALAM	CASE NO : CC/335/2023 FIR DETAILS: Cr.No.171/ 2022 BURGAMPAHAD PS, BADRADRI KOTHAGUDEM	PENDING TRIAL	U/sec.143,149,341-IPC UNLAWFUL ASSEMBLY AND WRONGFUL RESTRAIN
2	SPI SESSIONS COURT FOR TRIAL OF MPS/ MLAS HYD	CASE NO: NOT KNOWN FIR DETAILS: Cr.No.012/2022 SAIFABAD PS, HYDERABAD	AD PREVENTIVE ARREST	151CrPC STAGED DHARNA BY RAISING SLOGANS DEMANDING THE GOVERNMENT TO INITIATE MEASURES TO REVOKE THE G.O 317 PERTAINING TO TELANGANA PUBLIC EMPLOYMENT AND ZONAL SYSTEM OF ALLOCATION OF JOBS
3	SPI SESSIONS COURT FOR TRIAL OF MPS/ MLAS HYD	CASE NO: NOT KNOWN FIR DETAILS: Cr.No.301/2021 SAIFABAD, HYDERABAD	AD PREVENTIVE ARREST	151CrPC GAVE SLOGANS AGAINST THE GOVERNMENT OF A.P. AND DEMANDED FOR PASS THE TELANGANA BILL IN ASSEMBLY FOR SEPARATE
4	SPI SESSIONS COURT FOR TRIAL OF MPS/ MLAS HYD	CASE NO: NOT KNOWN FIR DETAILS: Cr.No.07/2017 MULUGU PS, MULUGU	PREVENTIVE ARREST & RELEASED	151CrPC DAMAGE THE GOVERNMENT BOARDS BY PASTING MULUG NAME STICKERS ON THE JAYASHANKAR NAME AND CAUSED NUISANCE IN THE PUBLIC AND MADE AGITATIONS TO DECLARE MULUG DISTRICT BY THE GOVERNMENT.
5	SPI SESSIONS COURT FOR TRIAL OF MPS/ MLAS HYD	CASE NO: NOT KNOWN FIR DETAILS: Cr.No.49/2011 S AIFABAD PS HYDERABAD	AD PREVENTIVE ARREST	151CrPC GATHERED AT IN FRONT OF AP SECRETARIAT, HYDERABAD, AND GAVE SLOGANS AGAINST THE GOVERNMENT OF A.P. AND DEMANDED FOR SEPARATE TELENGANA STATE AND THEY WERE SQUATTED ON THE ROAD AND ALSO THEY TRIED TO OBSTRUCT THE FREE FLOW OF THE TRAFFIC
6	SPI SESSIONS COURT FOR TRIAL OF MPS/ MLAS HYD	CASE NO: NOT KNOWN FIR DETAILS: Cr.No.789/2010 SAIFABAD PS HYDERABAD	AD PREVENTIVE ARREST	151CrPC GAVE SLOGANS AGAINST THE GOVERNMENT STATING THAT LEADERS OF RAITHU SANGHAM WERE ARRESTED ILLEGALLY AND DEMANDED THEIR RELEASE.

B) DETAILS ABOUT CASES OF CONVICTION FOR CRIMINAL OFFENCES

Sl No.	Name of Court & punishment impose	Description of offence(s) & punishment imposed	Maximum Punishment imposed
01	NIL	NIL	NIL

* In the case of Election to Council of states or election to Legislative Council by MLAs, mention the election concerned in place of name of constituency.

Sd/-

DANASARI ANASUYA SEETHAKKA



జిల్లా వైద్యాధికారి ఆర్థికసాయం

నవతెలంగాణ- తాడ్వాయి

ములుగు జిల్లా తాడ్వాయి మండలం బంధాల ఏజెన్సీ గ్రామానికి చెందిన ఆగబోయిన సంధ్య అనే ఆదివాసి విద్యార్థిని వింత వ్యాధితో బాధపడుతుంది అనే నవతెలంగాణ పత్రిక శీర్షిక ప్రచురితం కావడంతో ములుగు జిల్లా వైద్యాధికారి అల్లం అప్పయ్య ప్రత్యేక శ్రద్ధతో ఆదివాసి విద్యార్థినికి వైద్యం అందిస్తున్నారు. అందులో భాగంగా మంగళవారం వరంగల్ ఎంజీఎం హాస్పిటల్ లో వైద్యం పొందుతున్న గిరిజన విద్యార్థిని ఆగబోయిన సంధ్య ను ఆసుపత్రికి వెళ్లి వైద్యుల సహాయంతో పరిశీలించారు. విద్యార్థినికి నార్మల్ రిపోర్టు వచ్చాయని, కండరాల పరీక్ష నిర్వహించుకోవడానికి వారి వద్ద డబ్బులు లేకపోవడంతో, జిల్లా వైద్యాధికారి అల్లెం అప్పయ్య, తన సొంత ఖర్చులతో ఆర్థిక సహాయం అందించారు. పాప ఆరోగ్యం కొంత కుదుటపడిందని, ఇంకా సమయం పడుతుందని అన్నారు. ఆదివాసి విద్యార్థిని పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించిన జిల్లా వైద్యాధికారికి వివిధ ఆదివాసి సంఘాలు నాయకులు అల్లం అప్పయ్య కు ధన్యవాదాలు తెలిపారు.



జాతీయస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థులు

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని ఎడ్లపల్లి గ్రామానికి చెందిన విజయగిరి లక్ష్మీ సమ్మయ్య దంపతుల రెండో కుమారుడు విజయగిరి సాయి కష్ణ అండ్ టీం జాతీయ హాండ్ బాల్ పోటీలకు ఎంపికైయ్యారు. సాయి కృష్ణ స్టేషన్ ఘనపూర్ మండలంలో సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం చదువుతు మహబూనగర్ జిల్లాలో ఈనెల 10 తేదీ నుండి 13 తారీకు వరకు తెలంగాణ ఎస్‌జిఎఫ్‌ఐ అండర్ 19 హ్యాండ్ బాల్ రాష్ట్రస్థాయి పోటీలో వరంగల్ ఉమ్మడి జిల్లా నుండి పోటీలలో క్రీడాలో నైపుణ్యత ప్రతిభ కనబరిచి జట్టువిజయంలో కీలకపాత్ర పోషించారు. గ్రామస్థాయి నుండి రాష్ట్రస్థాయి వరకు ప్రతిభ కనబరిచిన అతను జాతీయ స్థాయి హ్యాండ్ బాల్ టీంకు సెలక్షన్ అయినందుకు డిసెంబర్ వారంలో హర్యానా రాష్ట్రంలో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచి తెలంగాణ జట్టు ప్రథమ స్థానం నిలవాలని మండల ప్రజాప్రతినిధులు, నాయకులు కోరారు. తెలంగాణ రాష్ట్రహ్యాండ్ బాల్ కోచ్ ఏ డ్ల ప్రవీణ్ కుమార్ విద్యార్థులను ఈ స్థాయికి తీసుకొచ్చినందుకు ప్రిన్సిపల్ కాళహస్తి, పిటి శ్రీనివాస్ లకు అందరికీ సాయి కృష్ణ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

బీఆర్ఎస్ శ్రేణులు విస్తృత ప్రచారం

నవతెలంగాణ -తాడ్వాయి

మండలంలో బీఆర్ఎస్ పార్టీ ములుగు ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని మండల అధ్యక్షుడు దండల మల్లయ్య ఆధ్వర్యంలో మండలంలో విస్తత ప్రచారం బీఆర్ఎస్ శ్రేణులు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా మంగళవారం కాటాపూర్‌లో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మాజీ జెడ్పిటిసి రామసాయం శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపిటిసి బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ముంద్రాది రాజమౌళి, గ్రామ కమిటీ అధ్యక్షులు రంగు సత్యనారాయణ, పిఎసిఎస్ వైస్ చైర్మన్ ఇందారపు లాలయ్య, యూత్ నాయకులు తడక హరీష్, పాలకుర్తి రవీందర్, దేసోజు కోటయ్య లు విస్తతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముచ్చటగా మూడోసారి ప్రభుత్వానికి గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అభివద్ధి గణనీయంగా సాధించామని, మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో వచ్చే విధంగా అధిక మెజార్టీతో గెలిపించాలని ఇల్లు ఇల్లు తిరిగి కోరుతున్నారు.

జోరుగా బీఆర్ఎస్ ప్రచారం

నవతెలంగాణ-గోవిందరావుపేట
మండల ఎంపీపీ సూడి శ్రీనివాసరెడ్డి కారు గుర్తుకు ఓటేయాలంటూ జోరుగా ప్రచారం నిర్వహిస్తున్నారు. మంగళవారం మండలంలోని వస్రా గ్రామపంచాయతీ పరిధి అభ్యుదయ కాలనీ 11వ వార్డులో గడప గడపకు పర్యటించారు. ఎంపీపీ సుడి శ్రీనివాస్ రెడ్డి పాల్గొని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతింని భారీ మెజారిటీతో ఆదరించాలని కోరారు. విశ్వాసం లేని పార్టీల మాటలు ప్రజలు నమ్మవద్దని, మూడోసారి రాష్ట్రంలో కేసీఆర్ సీఎం కావడం ఖాయం అన్నారు. అన్నారు. బడే నాగజ్యోతిని భారీ మెజారిటీతో ఆశీర్వదించాలని కోరారు. కేసీఆర్ ప్రవేశ పెట్టిన మేనిఫెస్టో అధికారంలోకి రాగానే అమలుపరుస్తారని అన్నారు. పీఏసీఎస్ డైరెక్టర్ శ్యామల జ్యోతి సమ్మిరెడ్డి, గ్రామ అధ్యక్షుడు తాటికొండ



శ్రీనివాసచారి, వరదం చందర్ రాజు ,సామ వెంకటరెడ్డి ,సుడి మోహన్ రెడ్డి,సుడి సతీష్ రెడ్డి, ఎల్లావుల శేఖర్, ముక్కల కుమార్, పసుమర్తి నాగేష్, తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌లోకి 30 బంజార కుటుంబాలు చేరిక

- ఆహ్వానించిన ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి

నవతెలంగాణ- ములుగు
ములుగు మండలంలోని కన్నయ్య గూడెం గ్రామానికి చెందిన 30 మంది బంజారా కుటుంబాల సభ్యులు ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో మంగళవారం బీఆర్ఎస్‌లో చేరగా వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ తండాలను గ్రామ పంచాయతీలు చేసిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందని, బంజార సామాజికవర్గ అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేస్తున్నారని అంతే కాకుండా చిరకాల వాంఛ అయిన పోడు పట్టాల సమస్యను పరిష్కరించారని, మునుముందు ఇంకా ఎన్నో సంక్షేమ పథకాలు అందుకోబోతున్నాం ఆని అన్నారు. కేసీఆర్ హ్యాట్రిక్ సీఎం అవ్వడం ఖాయమని, అర్హులైన ప్రతీ ఒక్కరికీ అన్ని సంక్షేమ పథకాలు అందేలా చూస్తానన్నారు. మీరంతా బడే నాగజ్యోతి ని అత్యధిక మెజారిటీతో ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు బంజార నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



బడే నాగజ్యోతికి ముది రాజ్ మహాసభ మద్దతు

- బీఆర్ఎస్‌లో చేరిన ముదిరాజ్‌లు

నవతెలంగాణ- ములుగు
జిల్లా ముదిరాజ్ మహా సభజిల్లా అధ్యక్షులు ఏర్ల వెంకన్న ముధి రాజ్ ఆధ్వర్యంలో ముదిరాజ్‌లు ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాసరెడ్డి సమక్షంలో మంగళవారం బీఆర్ఎస్‌లో చేరారు. అనంతరం వారు బడే నాగ జ్యోతి కి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ముదిరాజ్ మహా సభ నాయకులు కార్యకర్తలు ములుగు నియోజకవర్గం లో ముది రాజ్ జనాభా 40 వేల పై చిలుకు ఓటుబ్యాంకు ఉన్నదని, ప్రతి గ్రామం లో ఉన్న ముదిరాజ్‌లు పేద బిడ్డ నాగజ్యోతికి పూర్తి స్థాయి మద్దతు ఇస్తున్నట్లు జిల్లా అధ్యక్షులు ఏర్లా వెంకన్నముదిరాజ్ ఎమ్మెల్సీకి తెలిపారు. నాగ జ్యోతికి మద్దతు ప్రకటించిన ముదిరాజ్‌లకు ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాసరెడ్డి అభినందనలు తెలిపారు.

నాగజ్యోతి గెలుపు కోసం ఇంటిటి ప్రచారం



నవతెలంగాణ -ములుగు
ములుగు పట్టణ కేంద్రంలో ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగ జ్యోతి గెలుపుకై ఇంటింటి ప్రచారంలో భాగంగా మంగళవారం గంద్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్ ఇంటింటి ప్రచారము నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత తొమ్మిది సంవ్సరాలలో కెసిఆర్ చేసిన అభివృద్ధి కార్యక్రమాలు తెలియజేస్తూ సంక్షేమ పథకాల గురించి వివరించారు. మళ్ళీ అధికారంలోకి వచ్చిన తర్వాత చేయబోయే పనుల గురించి చేపట్టబోయే పథకాల గురించి వివరించారు. బడే నాగజ్యోతిని ఆదరించాలని ఇంటింటి ప్రచారం చేశారు. ఈ కార్యక్ర మంలో ఇన్‌చార్జి రాజేష్ ఖన్నా, ఎనగందుల వెంకటేష్, శ్రవణ్, ప్రదీప్, రాజు నాయక్, సందీప్, సోను, అనిల్, నరేష్, సచిన్, కొత్త రాజేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

దుబ్బపల్లికి న్యాయం చేసింది నేనొక్కడినే...

- మోసం చేసిన వారందరికి గుణపాఠం చెప్తా...
- భూపాలపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర వెంకటరమణ రెడ్డి

నవతెలంగాణ-గణపురం
దుబ్బపల్లి గ్రామస్తులకు న్యాయం చేసింది నేనొక్కడి నేనని గ్రామం తరలింపు కోసం 200 కోట్లు మంజూరు చేశానని భూపాలపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర వెంకటరమణరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని చేల్పూర్ శివారు దుబ్బపల్లి గ్రామంలో ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జెన్కో మూలంగా భూములు కోల్పోయిన భూ నిర్వాసితులకు జెన్కోలో ఉద్యోగాలు ఇప్పించిన ఘనత తనదేనన్నారు. గ్రామస్తులు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా ఆ గ్రామాన్ని తరలించేందుకు ప్రభుత్వంతో మాట్లాడి 200 కోట్ల రూపాయలు మంజూరు చేశానని త్వరలో దుబ్బపల్లి గ్రామాన్ని తరలిస్తారన్నారు. 100శాతం గ్రామాన్ని తరలించి పునరావాస ప్యాకేజీ అందిస్తానని హామీ ఇచ్చారు. ఇప్పటినుండి పాత రమణారెడ్డి కాదని ఇప్పుడు మోసం చేసిన ప్రతి ఒక్కరికి తగిన గుణపాఠం చెప్తానన్నారు. పార్టీ మండల శాఖ అధ్యక్షుడు మోతే కరుణాకర్ రెడ్డి, సర్పంచ్ నడిపల్లి మధుసూదన్ రావు, ఎంపిటిసి చెన్నూరి రమాదేవి మధుకర్, పార్టీ మహిళా అధ్యక్షురాలు రజిత, మండల యువజన అధ్యక్షుడు మోత్కూరి పవన్, ఉపసర్పంచ్ రజియా, గ్రామ కమిటీ అధ్యక్షుడు శ్రీనివాస్, నాయకులు పిన్నింటి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఆదరించండి : గండ్ర జ్యోతి

భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి చేసిన అభివృద్ధిని చూసి మరోసారి ఆదరించాలని వరంగల్ రూరల్ జెడ్పీ చైర్‌పర్సన్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి అన్నారు. మంగళవారం మండలంలోని లక్ష్మారెడ్డి పల్లి గ్రామంలో ఇంటింటి ప్రచారం చేశారు. స్వరాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు సమపాలల్లో చేస్తున్న కేసీఆర్ నాయకత్వాన్ని ముచ్చటగా మూడోసారి గెలిపించుకోవాలని కోరారు. స్థానికంగా మన అభ్యర్థి నిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజల కష్టసుఖాల్లో పాలు పంచుకుంటూ ప్రజాసేవకే అంకితమైన రమణారెడ్డిని ఆదరిచాలన్నారు. కల్లిబొల్లి మాటలు చెబుతూ అబద్ధపు ప్రచారం చేస్తున్న వ్యక్తులను తరిమికొట్టాలన్నారు. పార్టీ మండలశాఖ అధ్యక్షుడు



మోతే కరుణాకర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పొలుసాని లక్ష్మీనరసింహారావు, సొసైటీ చైర్మన్ పోరెడ్డి పూర్ణ చంద్రారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



మా నాన్నను ఆశీర్వదించాలి : ప్రియాంకరెడ్డి

నిత్యం ప్రజాసేవకే అంకితమైన మా నాన్న భూపాలపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర వెంకట రమణారెడ్డిని గెలిపించాలని ఆయన కూతురు ప్రియాంక రెడ్డి అన్నారు మంగళవారం మండలంలోని సీతారాంపూర్ గ్రామంలో ఇంటింటా ప్రచారం చేశారు. మా నాన్న గండ్ర వెంకట రమణారెడ్డి భూపాలపల్లి నియోజకవర్గం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజాసేవకే అంకితమయ్యాడన్నారు. ఎంపీటీసీ మంద అశోక్ రెడ్డి, సర్పంచ్ భద్రయ్య, నాయకులు కాళ్ల రంగయ్య, గ్రామ కమిటీ అధ్యక్షుడు వైనాల వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు

ప్రజలకు నమ్మకమైన నాయకుడు కేసీఆర్ : గండ్ర

రేగొండ : ముఖ్యమంత్రి కేసీఆర్ అంటే ప్రజలందరికీ ఒక నమ్మకం ఒక ధీమా అని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని నాగుర్లపల్లి, కనిపర్తి, రాయపల్లి, రేగొండ గ్రామాలలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాలలో వెంకటరమణారెడ్డి మాట్లాడారు. వెనుకబడ్డ తెలంగాణలో అరిగోస పడుతున్న రైతులకు 24 గంటల కరెంటు తెచ్చి పంటలను సమద్ధిగా పండేలా చేసినట్టు చెప్పారు. వైద్యం విద్య వ్యాపార రంగాల్లో అభివృద్ధి సాధించి ముందుకు తీసుకువచ్చిన కెసిఆర్‌ని మరొకసారి ముఖ్యమంత్రిగా చేయాల్సిన బాధ్యత ప్రజలందరికీ ఉందని అన్నారు. 6 గ్యారంటీలని కాంగ్రెస్ పార్టీ మోసం చేయాలని చూస్తుందని ఆరోపించారు. కేంద్ర బిజెపి తెలంగాణకు నిధులు ఇయ్యకుండా, కాళేశ్వరానికి జాతీయ హెూదా దక్కకుండా చేసి తెలంగాణ అభివద్ధికి అడ్డుపడుతుందని ఆరోపించారు. అవినీతి అక్రమాలకు పాల్పడుతు, ప్రజలను మోసం చేయాలని చూస్తున్న కాంగ్రెస్, బిజెపిలను బంగాళాఖాతంలో కలపాలని అన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రవేశపెట్టిన మేనిఫెస్టోను ప్రజలందరికీ వివరించాలని కార్యకర్తలకు సూచించారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివద్ధి చేశానని అన్నారు. మరొకసారి తనను ఆశీర్వదిస్తే మరింత అభివద్ధి చేసి చూపిస్తామన్నారు.

తెలంగాణ నెంబర్ వన్ : సాయికుమార్

అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో ఉందని బీఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు సాంబారి సాయికుమార్ అన్నారు. మంగళవారం గోరి కొత్తపల్లి మండలంలో మండల అధ్యక్షులు మట్టికే సంతోష్, జడ్పిటిసి సాయిని విజయ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య జండా ఊపి ప్రారంభించారు. అనంతరం సాయి కుమార్ బైక్ ర్యాలీని మండలంలోని అన్ని గ్రామాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా సాయి కుమార్ మాట్లాడుతూ గండ్ర వెంకట రమణారెడ్డికి ప్రతి ఒక్కరు మద్దతు ఇచ్చి ఆదరించాలన్నారు.

గండ్ర వెంట పీఏసీఎస్ చైర్మన్ నడిపెల్లి విజ్జన్ రావు, జడ్పిటిసి సాయిని విజయ ముత్యం, వైస్ ఎంపీపీ కుందూరు ఉమారాణి విద్యాసాగర్ రెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ సామల పాపిరెడ్డి, మండల అధ్యక్షులు అంకం రాజేందర్, టౌన్ ప్రెసిడెంట్ కొలెపాక బిక్షపతి, ఎంపీటీసీలు మైస సుమలత బిక్షపతి, అయిలి శ్రీధర్ గౌడ్, కేశిరెడ్డి ప్రతాపరెడ్డి, సర్పంచులు శ్రీనివాసరావు, నారాయణరెడ్డి, సుధాకర్, జిల్లా నాయకులు ఉమేష్ గౌడ్, రాజేశ్వరరావు, రజనీకాంత్, ప్రశాంత్ రావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కానుగంటి శ్రీనివాస్, పీఏసీఎస్ డైరెక్టర్ ఆవుల మహేందర్, సర్పంచులు సంతోష్, చందు, రజిత రాజు, సంతోష్, తది తరులు ఉన్నారు.

ఆలోచించకుండా ఓటు వృథా చేసుకోవద్దు

- మంథని ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్

నవతెలంగాణ-మల్హర్‌రావు
ఎన్నికలు వస్తే ఆగమై ఆలోచన చేయకుండా ఓటు వేసి వృథా చేసుకోవద్దని మంథని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ పిలుపునిచ్చారు. మంగళవారం మంథని మండలంలోని అక్కెపల్లి, మల్లేపల్లి, సిరిపురం, బెస్తపల్లి గ్రామాల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్‌కు ఘనస్వాగతం పలికారు. అడుగడుగునా మహిళలు బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014లో తనను ఆశీర్వదించి ఎమ్మెల్యేగా అవకాశం కల్పిస్తే నాలుగేండ్లు ఎంతో అభివృద్ధి చేశానన్నారు. తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు సింగరేణి ప్రభావిత గ్రామాల్లోని నిర్వాసితుల సమస్యలు పరిష్కరించామని, ఆర్అండ్ఆర్ ప్యాకేజీలు, ఎక్స్‌గ్రేషియలాంటివి ఇప్పించిన చరిత్ర తనదేనన్నారు. సింగరేణి సంస్థ కోసం భూములు ఇండ్లు త్యాగం చేసిన నిర్వాసితులను గత ప్రభుత్వాలు పట్టించుకోలేదని అన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలోనే న్యాయం జరిగిందన్నారు. అక్కెపల్లి గ్రామాన్ని ఇంకా సంస్థ స్వాధీనం చేసుకోలేదని, కొన్ని సమస్యలు ఉన్నాయని, వాటిని పూర్తి స్థాయిలో పరిష్కరిస్తామన్నారు. నిర్వాసితుల పక్షాన నిలబడి సింగరేణి అధికారులతో పోరాటం చేశామన్నారు. అక్కెపల్లి నిర్వాసితుల కోసం కూడా పోరాటం చేస్తామన్నారు. సింగరేణి ఓసీపీల్లో ఈ ప్రాంతానికి చెందిన నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. సిరిపురం బ్యారేజీనీ టూరీజంగా తీర్చిదిద్ది ఇక్కడి యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపర్చుతామన్నారు. ప్రాజెక్టులో చేపలు పెంచి ఈ ప్రాంతంలోని ముదిరాజ్‌లు, రైతులు, మత్స్యకారులు పట్టుకునే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు. బ్యారేజీతో కొన్ని ఇబ్బందులున్నా వాటిని పరిష్కరించేలా చూస్తామన్నారు. రాష్ట్రంలో మూడోసారి ప్రభుత్వం రాగానే మరిన్ని పథకాలు అమలు చేస్తామన్నారు. తాను సొంతంగా కొన్ని సేవా కార్యక్రమాలు చేస్తానని అన్నారు. తనను ఆదరించి ఆశీర్వదిస్తే ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటానని, సేవకుడిలా పనిచేస్తానని హామీ ఇచ్చారు.

పుట్టను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

మంథని ఎమ్మెల్యేగా బీఆర్ఎస్ పార్టీ మంథని ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మదుకర్‌ను అత్యధిక మెజార్టీతో ఆదరించాలని మండల రైతు సమితి అధ్యక్షుడు గొనె శ్రీనివాసరావు కోరారు.మంగళవారం మండలంలోని మల్లారం, డబ్బగట్టు,తాడిచెర్ల గ్రామాల్లో బిఆర్ఎస్ నాయకులు, మహిళల ఆధ్వర్యంలో గడపగడపకు ప్రచారం నిర్వహించారు. మహిళ అధ్యక్షురాలు చంద్రకళ, సుంకరి రాణి,విజయగిరి రాజు, శ్రీనాత్ పాల్గొన్నారు.





పుట్ట మధుకు మద్దతుగా చేరికలు

మహాదేవపూర్ : మండల కేంద్రానికి చెందిన యాదవ సంఘం నేతలు సుమారు 30 మందికి పైగా సర్పంచ్ శ్రీపతిబాపు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారిలో గొర్రెల పెంపక దారుల సహకార సంఘం చైర్మెన్ మేకల లక్ష్మణ్,సభ్యులు బియ్యం కొమురయ్య, సల్వాల గట్టయ్య, స్వామి, తదితరులు ఉన్నారు. పుట్ట మధుకే తమ మద్దతు అని ముందే నిర్ణయించుకున్నామన్నారు. ఉపసర్పంచ్ సల్మాన్‌ఖాన్, బీఆర్ఎస్ మండల యువజన అధ్యక్షులు అలీం ఖాన్, వార్డు సభ్యులు పోత రామకష్ణ, నాయకులు చాగర్ల నాగరాజు,సుంకే రాజు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
9
జయశంకర్
ములుగు - భూపాలపల్లి
బుధవారం | నవంబర్ 22, 2023 | www.navatelangana.com



ఓటర్ ప్రశ్నించే గొంతు కావాలి

నోడల్ అధికారి ప్రేమలత

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటిడిఏ

ఓటర్ ప్రశ్నించే గొంతుక కావాలని అలాంటప్పుడే సమాజంలో మార్పులు సంభవిస్తాయని జిల్లా ఎస్ వి ఈ ఈ పి నోడల్ అధికారి, జిల్లా సంక్షేమ అధికారి ప్రేమలత తెలిపారు. మండల కేంద్రంలో మంగళవారం డిగ్రీ కళాశాల విద్యార్థులు ఎన్ఎస్ఎస్ విద్యార్థులతో ఓటర్ చైతన్య ర్యాలీ నిర్వహించారు. సందర్భంగా ప్రేమలత మాట్లాడుతూ జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. నూతనంగా ఓటు హక్కుకుఅర్హత సాధించిన యువతీ యువకులు అర్హులైన అభ్యర్థులకు ఓట్లు వేసి వారి నిజాయితీని చాటుకోవాలి అన్నారు. ఓటు హక్కు చాలా విలువైందని దాన్ని అమ్ముకోవడం పట్ల మన గౌరవాన్ని పోగొట్టుకున్న వాళ్ళమవుతామన్నారు. బాధ్యతాయుతమైన ప్రభుత్వాన్ని ఎంపిక చేసుకోవాలన్నారు. ఓటర్లు కూడా బాధ్యతగా నిజమైన అభ్యర్థులకే ఓటు వేయాలన్నారు. డబ్బులకు ఆశించకుండా సమాజాన్ని తీర్చిదిద్దే ప్రభుత్వాన్ని ఎంపిక చేసుకోవాలన్నారు. అనంతరం డిగ్రీ కళాశాలలో డిగ్రీ విద్యార్థిని విద్యార్థులతో సమావేశమయ్యారు. ప్రస్తుతం ఓటర్లంతా యువతరం కాబట్టి నోట్లకు అమ్ముడుపోకుండా మీ తల్లిదండ్రులను, మీ చుట్టుపక్కల వారిని కూడా నిజాయితీగా ఓటు వేసే విధంగా ప్రోత్సహించాలన్నారు. అవినీతి రహిత ప్రభుత్వాన్ని ఎంపిక చేసుకున్నప్పుడే మనం కలలు కన్న సమాజం ఏర్పడుతుందని ప్రేమలత తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఎన్నికల ఐకాన్, పర్వతారోహకుడు వివేక్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి ఘన్ సింగ్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ చిన్న జిల్లా బాలల ప్రొటెక్షన్ అధికారి హరికష్ణ సఖి లీగల్ అధికారి కర్నే ప్రణయ్ చైల్డ్ హెల్ప్ లైన్ సూపర్వైజర్ సుదర్శన్ కళాశాల అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



కల్వర్టులు, రోడ్ తనిఖీ చేసిన పోలీసులు

నవతెలంగాణ- తాడ్వాయి

ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని కాటాపూర్ రోడ్డు, కల్వర్టుల ను మంగళవారం తాడ్వాయి ఎస్సై ఓంకార్ యాదవ్ ఆధ్వర్యంలో ఆర్ఓపి (రోప్ పార్టీ) పోలీసులు విస్తతంగా తనిఖీ నిర్వహించారు. ఎన్నికల ఉన్న సందర్భంగా తాడ్వాయి నుండి కాటాపూం- బీరెల్లి బయారం రోడ్డు ను ప్రతి మోరీ, కల్వర్టులను, రోడ్లను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ చింత నారాయణ, పోలీస్ కానిస్టేబుల్స్ సంజయ్, షబ్బీర్, బీడీ టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



గండ్ర గెలుపు కోసం పనిచేయాలి : నాగూర్ల

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

భూపాలపల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర వెంకట రమణారెడ్డి గెలుపు కోసం మండలంలోని తెలంగాణ ఉద్యమకారులంతా శక్తి వంచన లేకుండా పనిచేసే భారీ మెజార్టీతో ఆదరించాలని తెలంగాణ రైతు విమోచన కమిషన్ చైర్మన్ నాగూర్ల వెంకటేశ్వరరావు అన్నారు. మంగళవారం మండలంలోని ములకలపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే తెలంగాణ ఉద్యమ నేతలందరికీ సముచిత స్థానం కల్పించేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్ణయం తీసుకున్నారని తెలిపారు.ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను, రాష్ట్రంలో చేసిన అభివద్ధిని ప్రజలకు చేరవేసి భూపాలపల్లిలో గులాబీ జెండా ఎగురవేయడం కోసం బార్డర్ లో సైనికుని వలె పనిచేయాలని సూచించారు. పార్టీ సిద్ధాంతం కోసం పట్టుదలగా పనిచేసే గులాబీ క్యాడర్ జిల్లాలో నియోజకవర్గంలో ఉందని, బీఆర్ఎస్ క్యాడర్ గ్రూపులుగా విడిపోకుండా అందరూ సమిష్టిగా కలిసికట్టుగా పనిచేస్తే ప్రతిపక్షాల డిపాజిట్ గల్లంతవ్వడం ఖాయమన్నారు. కాంగ్రెస్ పార్టీ వాళ్ల మాయమాటలు నమ్మి మోసపోతే తీవ్ర ఇబ్బందులు ఎదురవుతాయన్నారు. కాంగ్రెస్, బిజెపి మోసపూరిత వైఖరిని ఎండగట్టి, సబ్బండ వర్గాల అభివద్ధే లక్ష్యంగా పనిచేస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రజలు ఆదరించి అక్కున చేర్చుకునేలా ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో చిట్యాల ఏఎంసీ చైర్మన్ కొడారి రమేష్ యాదవ్, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బల్గూరి తిరుపతిరావు, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు ముల్కలపల్లి గ్రామ సర్పంచ్ చదువు అన్నారెడ్డి, వివిధ గ్రామాల సర్పంచ్ లు,ఎంపిటిసిలు, తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ 6గ్యారెంటీలపై ప్రచారం

నవతెలంగాణ-మహాదేవపూర్

మండలంలోని రాపెల్లికోట, సూరారం గ్రామాలలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీ పథకాలను ప్రతి ఇల్లు ఇల్లు తిరిగి వివరించారు. ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీధర్ బాబును భారీ మెజార్టీతో ఆదరించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ దళిత సంఘాల నాయకులు కొయ్యాల సత్యం, జిల్లెల్ల నాగరాజు, మందపల్లి వెంకటస్వామి, మధుకర్, సురేష్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

బీఎస్పీ ఎన్నికల ప్రచారం

నవతెలంగాణ-మహాదేవపూర్

మంథని నియోజకవర్గ అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా మంగళవారం మహాదేవపూర్ మండలంలోని సూరారం, ఎలాకేశ్వరం, బొమ్మాపూర్, కాళేశ్వరం, అన్నారం గ్రామాల్లో, కాటారం మండలంలోని దామెరకుంట గ్రామంలో బీఎస్పీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్లా నారాయణ రెడ్డి గెలుపు కోసం ఇంటింటి ప్రచారం చేపట్టారు.

చర్యలు తీసుకోవాలి : ఎస్ఎఫ్ఐ

నవతెలంగాణ-వెంకటాపురం



ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల తో పనులు చూపిస్తున్న కనీసం విద్యాధికారి వారిపై చర్యలు తీసుకోవడం లేదని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రవి ఆరోపించారు. మంగళవారం మండలంలోని పాఠశాల్లో బంద. పర్యటించిందన్నారు. కొన్ని పాఠశాల్లో విద్యార్థులతో పని చేయిస్తున్నారు. విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని వారిని డిమాండ్ చేశారు. అదేవిధంగా మండల వ్యాప్తంగా విద్యార్థులకు పూర్తిస్థాయిలో పాఠ్య పుస్తకాలు రాలేదన్నారు అదేవిధంగా చూడాలని కోరారు. తాగునీటి సమస్య, కాంపౌండ్ వాల్ లేక బాత్రూం లేక, నీల చారుతో భోజనం పెడుతున్నారని అన్నారు . ఉపాధ్యాయులు సమయపాలన పాటించకుండా వారి ఇష్టం వచ్చినట్టు వస్తున్నారని తెలిపారు. అధికారులు స్పందించి విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని అన్నారు. లేని ఎడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని హెచ్చరించారు .ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు సోడి అశోక్, కొరుస వంశీ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌ను ఆదరించి జగదీష్ ఆశయాన్ని నెరవేర్చాలి

మల్లంపల్లి రోడ్ షోలో మంత్రి సత్యవతి రాథోడ్ ఎమ్మెల్సీ శ్రీనివాస్ రెడ్డి
సాకులు చెప్పాను పని చేసి చూపిస్తా : బడే నాగ జ్యోతి

నవతెలంగాణ - ములుగు

మల్లంపల్లి ముద్దుబిడ్డ,ఉద్యమ నాయకుడు దివంగత జడ్పీ చైర్మన్ కుసుమ జగదీష్ ఆశయం ములుగు గడ్డపై బీఆర్ఎస్ ను గెలిపించి జగదీష్ అన్నా ఆశయాన్ని నెరవెర్చాలని గిరిజన మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్, ఎమ్మెల్సీ ములుగు ఎన్నికల ఇంచార్జ్ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం ములుగు మండలంలోని మల్లంపల్లి గ్రామంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి ఎమ్మెల్సీ ములుగు ఎన్నికల ఇన్చార్జ్ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, దివంగత ములుగు జడ్పీ చైర్మన్ సుష్మ జగదీష్ సతీమణి రమాదేవితో కలిసి మల్లంపల్లిలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ మలిదశ ఉద్యమ నాయకుడు, దివంగత జడ్పీ చైర్మన్ కుసుమ జగదీష్ మన మధ్యలో లేకపోవడం బాధాకరమన్నారు. మోసపోయి ఓటు వేస్తే గోసపడాల్సి వస్తుందని అన్నారు. 65 సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో పేద ప్రజలకు పట్టించుకున్న దాఖలాలు లేవని అన్నారు. రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఘనత కేసీఆర్‌కి దక్కుతుందని అన్నారు. వంద సంవత్సరాల చరిత్ర ఉన్న కాంగ్రెస్ పార్టీ నేడు శిథిలావస్థకు చేరుకుందని ఎద్దేవా చేశారు. పది సంవత్సరాలు ములుగు నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా ఉన్న సీతక్క నియోజకవర్గానికి తట్టెడం మట్టి తీసిన దాఖలాలు లేవని గుర్తు చేశారు. మల్లంపల్లిని మండలం తో ఎటునాగారం రెవిన్యూ డివిజన్, ములుగుకు మెడికల్ కళాశాల తమ ప్రభుత్వం ఏర్పాటు చేసిందని అన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతిని భారీ మెజారిటీతో ఆదిరించాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగ జ్యోతి మాట్లాడారు. తనను ములుగు ఎమ్మెల్యేగా గెలిపిస్తే సాకులు చెప్పనని పని చేసి చూపిస్తానని అన్నారు. కాంగ్రెస్ పాలనలో రైతులను పట్టించుకున్న



నాధుడే లేరని, ఢిల్లీలో ఉన్న నాయకుల మెడల్వంచి రాష్ట్రాన్ని సాధించిన ఘనత సీఎం కేసీఆర్ కి దక్కుతుందని రాష్ట్ర ప్రజలకు అభివృద్ధి అంటే ఏంటో సీఎం కేసీఆర్ చూపించారని అన్నారు. బీఆర్ఎస్‌ను భారీ మెజారిటీతో ఆదరించాలని అన్నారు. మల్లంపల్లి మండలం ఏర్పాటు అయితే టిఆర్ఎస్ పార్టీని బాజీ భారీ మెజారిటీతో గెలిపిస్తానన్న మండల సాధన జేఏసీ నాయకులు ఆ దిశగా ఆలోచించాలని సూచించారు. నిండు మనసుతో ప్రతి ఒక్కరు ఆలోచించి తమ ఇంట్లో ఆడబిడ్డగా ఆదరించి తనను గెలిపించాలని కోరారు.అనంతరం దివంగత జగదీష్ సతీమణి రమాదేవి మాట్లాడారు. జెడ్పీ చైర్మన్‌గా ఉన్న సమయంలో కుసుమ జగదీష్ కు ఈ ప్రాంతం ప్రతి సమస్యలో అండగా నిలిచిందని అన్నారు. మల్లంపల్లి మండలం కావాలనే జగదీష్ ఆశయమని, ఆయన ఆశయ సాధన కోసం కృషి చేస్తానని అన్నారు, మల్లంపల్లి మండలం గా ఏర్పాటు చేసిన టిఆర్ఎస్ పార్టీకి రుణపడి ఉండాలని అన్నారు. రెడ్కో చైర్మన్ వై సతీష్ రెడ్డి గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద నాయక్, మల్లంపల్లి సర్పంచ్ చంద కుమారస్వామి ఎంపీటీసీ మాచర్ల ప్రభాకర్ గ్రామ పార్టీ అధ్యక్షుడు చిదర సంతోష్ యువజన నాయకులు , మండల జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ విస్తృత ప్రచారం



నవతెలంగాణ-మల్హర్‌రావు

మంథని ఎమ్మెల్యేగా దుద్దిళ్ల శ్రీదర్ బాబు అత్యధిక మెజార్టీతో గెలువాలని ఆశీర్వదించాలని శ్రీపాద ట్రస్ట్ చైర్మన్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు దుద్దిళ్ల శ్రీను బాబు అభ్యర్థించారు. మంగళవారం ఆరు గ్యారంటీల ప్రచారంలో భాగంగా మంథని ప్రజలతో మమేకమై కాంగ్రెస్ పార్టీ గ్యారంటీ పథకాలు వివరించారు. విజయభేరి భారి బహిరంగ సభలో సోనియా గాంధీ ప్రకటించిన అభయ హస్తం పథకాలలో మహాలక్ష్మి, రైతు భరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత, యువ వికాసం, కార్యక్రమాలతోపాటు ఆరు గ్యారెంటీ కార్డులను అందజేశారు.కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి పేద ప్రజలకు ప్రతి ఒక్క పథకం అందేలా కృషి చేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితేనే పేదల జీవితాల్లో వెలుగులు నిండుతాయని, కాంగ్రెస్‌ను ఆదరించాలని, కాంగ్రెస్ మేనిపేస్టో చైర్మన్, మంథని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దుద్దిళ్ల శ్రీదర్ బాబును భారీ మెజార్టీతో ఆశీర్వదించాలని కోరుతూ తాడిచెర్ల, పివి నగర్,ఇప్పలపల్లి గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. సోనియా గాంధీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ పథకాలని వివరిస్తూ విస్తతంగా ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ దొంగ హామీలు, మాయమాటలు నమ్మకూడదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే అన్ని వర్గాల ప్రజలకు అభివద్ధి లభిస్తుందన్నారు. మంథని నియోజకవ ర్గంలో విద్య, వైద్యంపై శ్రీధర్ బాబు పెద్దపీట వేశా రన్నారు. మండల కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలు కొండ రాజమ్మ,సింగిల్ విండో డైరెక్టర్ వొన్న తిరుపతి రావు, ఎంపిటిసి ఏనుగు నాగరాని, నాయకులు రమేష్, బొబ్బిలి రాజు,రావుల ఆంజనేయులు, బూడిద సాగర్, ఆకుల శ్రీనివాస్, రాములు, రమేష్, గోపి, ఐలయ్య, సురేష్,అశోక్,మాచర్ల రామస్వామి, ఓదెలు, సారయ్య, చెంద్రయ్య, లింగయ్య, పాల్గొన్నారు.

మహాదేవపూర్ :మహాదేవపూర్ మండలంలోని పల్గుల కుంట్లం గ్రామాల లో మహాదేవపూర్ మండల అధ్యక్షు రాలు ఓడేటి స్వప్న ఆధ్వర్యంలో గడప గడప కు ప్రచారం నిర్వహించడం జరిగింది వారి వెంట పల్గుల సర్పంచ్ మానేం లస్మయ్య ఉప సర్పంచ్ మచ్చ వెంకటేష్ మరియు గ్రామ అధ్యక్షుడు బర్ల కుమార్ పల్గుల గ్రామ మహిళ అధ్యక్షురాలు నిట్టూరి మమత, వార్డ్ మెంబర్స్, సీనియర్ నాయకులు నిట్టూరి శంకరయ్య, మంద పోచయ్య, రాగం రాజేందర్, తొర్రెమ్ మహేష్, కొట్టె సంపత్, గ్రామ పెద్దలు, మహిళలు ప్రజా ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ -మహాముత్తారం

మహాముత్తారం మండలం కొర్లకుంట గ్రామపంచాయతీ కి చెందిన కాంగ్రెస్ బీజేపీ నాయకులు స్థానిక సర్పంచ్ ముక్కెర నవీన్ గౌడ్ ఆధ్వర్యంలో సునావత్ రాజశేఖర్, లావుడియా అర్జున్, అజ్మీరా బాలు నాయక్, పలువురు నాయకులు బీఆర్ఎస్‌లో చేరగా వారికి పార్టీ మంథని ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధుకర్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ముక్కెర నవీన్ గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ సోమ శాంతకుమార్, ఉప సర్పంచ్ ఆలోత్ తిరుపతి, పిఎసిఎస్ డైరెక్టర్ అల్లావుద్దీన్, భూక్య వెంకటరామ్, బొబ్బిలి వినోద్, ముక్కెర వినోద్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీకి రవికి సంబంధం లేదు

మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సీతారాం నాయక్

నవతెలంగాణ-గోవిందరావుపేట

కాంగ్రెస్ పార్టీకి మరియు పసర గ్రామానికి చెందిన ముద్దబోయిన రవికి ఎలాంటి సంబంధం లేదని కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రసపుత్ సీతారాం నాయక్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యకర్తలు సమావేశంలో సీతారాం నాయక్ మాట్లాడారు. గత కొంతకాలంగా అన్నదమ్ముల్లా కలిసి ఉన్న గిరిజన, గిరిజనేతరుల మధ్య కొంత మంది కావాలని చిచ్చు రగిలిస్తున్నారు. అందుకు బాధ్యులైన వారిపై కాంగ్రెస్ పార్టీ చర్యలు తీసుకోవడమే కాకుండాపార్టీకి చెడ్డ పేరు తెస్తున్న వారిని బహిష్కరించడం కూడా జరిగిందన్నారు.అన్ని వర్గాల ఆడబిడ్డ సీతక్క, అందరినీ కడుపుల పెట్టుకుని దాచుకుంటది, సాగు చేసుకునే ప్రతి ఒక్కరికీ పట్టాలు అందిస్తాం అన్నారు.నియోజకవర్గంలో ఎవరి భూములు గుంజుకున్న చరిత్ర సీతక్కకు లేదు అన్న విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తించాలని అన్నారు. కొందరు చిల్లర రాజకీయ ప్రయోజనం కోసం సీతక్క మీద దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. ధరణిని తొలగించి ప్రతి ఒక్కరికీ పట్టాలు ఇప్పించే బాధ్యత మాదే కావాలని కొంతమంది అగ్ర పార్టీ నాయకులు ముద్దబోయిన రవి లాంటి వారిని పావుగా వాడుకుంటూ కాంగ్రెస్‌పై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. సీతక్క వస్తేనే అందరికీ సాగు భూమి పట్టాలు వస్తాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీ మానిఫెస్టోలోనే ధరణి పోర్టల్ రద్దు చేస్తాం అని, భూమాత పోర్టల్ ద్వారా అన్ని వర్గాల ప్రజలకు పట్టాలు అందిస్తామని చెప్పారని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బీజేపీ, బీఆర్ఎస్‌ను బొంద పెట్టాలని, అన్నారు. సీతక్కను అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ గిరిజన రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ నాయకులు అందరూ పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం : సాయికుమార్

నవతెలంగాణ-గోవిందరావుపేట



కారు తోనే అభివద్ధి సాధ్యమని బీఆర్ఎస్ గోవిందరావుపేట మండల అధ్యక్షుడు సురపనేని సాయికుమార్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు. సూరపనేని సాయికుమార్ ఆధ్వర్యంలో ఇంటింటా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించడం జరిగింది. ప్రధానంగా ప్రభుత్వం ప్రజలకు వివిధ రకాల సంక్షేమ మరియు అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేయడం జరిగిందని చెప్పడం జరిగింది. వీటన్నింటిని దృష్టిలో పెట్టుకొని బీఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతిని ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు జాలిపర్తి రామారావు తలశిల వెంకటేశ్వరరావు సూరినేని రవీందర్ రావు ఎండి ఫక్రుద్దీన్ అల్లమనేని హనుమంతరావు తుమ్మల శివ మునగాల వెంకన్న కర్ణాకర్ అక్కినేపల్లి రమేష్, లక్కాకుల రాజారావు, నిమ్మగడ్డ నరేందర్ ఎం.డి బాబర్, ఈర్ల పాపులు కొలసాని శ్రీనివాసరావు, మామిడి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

ఊరట్టం ఆశ్రమ పాఠశాలలో విషాదం..

బ్రెయిన్ స్ట్రోక్ తో ఉపాధ్యాయుడు మతి

నవతెలంగాణ -తాడ్వాయి



ములుగు జిల్లాలోని ఊరట్టం ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో ఓ ఉపాధ్యాయుడు బ్రెయిన్ స్ట్రోక్‌తో మృతి చెందాడు. ఊరట్టం పాఠశాలలో శనివారం విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయుడు కొప్పుల విశ్వనాథం(50) శనివారం ఉదయం ఉన్నట్టు ఉండి బ్రెయిన్ స్ట్రోక్ తో కుప్ప కూలి పోయాడు. మెరుగైన చికిత్స కోసం హన్మకొండలోని ఓ ప్రైవేటు హాస్పిటల్ లో వైద్యం చేయించారు. వైద్యం పొందుతూ ఈరోజు మంగళవారం ఉదయం 7.30 గం. సమయంలో మతి చెందారు. దీంతో ఆయన పుట్టిన ఊరు కాల్వపల్లి, విధులు నిర్వహిస్తున్న ఊరు ఊరట్టం, పసర తదితర గ్రామాల్లో విషాదఛాయలు అలుముకున్నాయి. ఇతనికి భార్య సత్యవతి, ఇద్దరు కుమారులు, ఒక అమ్మాయి లు ఉన్నారు. వీరి కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని వివిధ ఉపాధ్యాయ సంఘాల నేతలు, ఆదివాసీ సంఘాల నేతలు ప్రభుత్వాన్ని కోరుతున్నాయి.



మా మద్దతు పుట్ట మధుకే

నవతెలంగాణ-కాటారం

ఈనెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో పుట్ట మధుకు బీసీ సంఘాల మద్దతు ఇస్తుందని బీసీ సంఘాల నాయకులు పేర్కొన్నారు. కాటారం మండలంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ బీసీ ముద్దుబిడ్డ పుట్ట మధూకర్‌ను మంథని నియోజకవర్గ ఎమ్మెల్యే గా భారీ మెజారిటీతో గెలిపించాలని కాటారం డివిజన్ లోని బీసీ కులస్తులకు పిలుపునిచ్చారు. సంఖ్యాపరంగా మెజార్టీగా ఉన్న బీసీ,ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ కులాలను కేవలం ఓటర్ యంత్రాలుగా భావిస్తున్న అగ్ర వర్ణ నాయకులకు తమ ఓటు ద్వారా బుద్ధి చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాటారం సర్పంచ్ తోట రాధమ్మ, ఎంపిటిసి తోట జనార్దన్, బహుజనసేవ రాష్ట్ర కార్య నిర్వాహక అధ్యక్షులు వాసుకే యాదవ్, బీసీ జిల్లా సంఘాల బాధ్యులు నల్లబెల్లి శంకర్,విజ్జగిరి సమ్మయ్య, కాటారం డివిజన్ బీసీ జేఏసి కన్వీనర్ నిడిగొండ మైనర్ బాబు,ఆర్గనైజర్ స్వామి యాదవ్ , దబ్బేట రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారం

నవతెలంగాణ-మహాదేవపూర్

మండలంలోని సూరారం, అంబటిపెల్లి,కృష్ణపేట రాపల్లి కోట, బెగులూరు, బొమ్మపూర్, మహాదేవపూర్, ఎడపల్లి కుదురుపల్లి వీరా సాగం, మెట్పల్లి, అన్నారం, మదనపల్లి, నాగపల్లి సెంటర్ పెళ్లి పలుగుల గ్రామాలో కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు, ప్రచార కమిటీ అధ్యక్షులు ఆదేశాలతో మంగళవారం ఆయా గ్రామాలకు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు 6 గ్యారంటీల గురించి వివరిస్తూ గడపగడపకు పర్యటించారు. బడుగు, బలహీన వర్గాల ప్రజల అభివద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని నాయకులు అన్నారు. అనంతరం పథకాల గ్యారెంటీ కార్డులను పంపిణీ చేశారు.



బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిక

నవతెలంగాణ-గణపురం

గణపురం మండలం బుద్దారం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకుడు హర్షణ పెల్లి రాజేశ్వరరావు మంగళవారం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ అభ్యర్థి గండ్ర సత్యనారాయణ రావు సమక్షంలో చేరారు. ఈ సందర్భంగా రాజేశ్వరరావు మాట్లాడుతూ నవంబర్ 30న జరిగే ఎన్నికలలో గండ్ర సత్యనారాయణ రావు గెలుపు కోసం అహర్నిశలు కషి చేస్తానని ప్రతి ఒక్కరు అవినీతి పాలనను అంతమందించేందుకు గండ్ర సత్యనారాయణ రావు ను గెలిపించాలన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ విడిధినేని అశోక్ గణపురం మండల బీసీ సెల్ నాయకులు మాల భద్రయ్య మాల రవి తదితరులు పాల్గొన్నారు.

జయశంకర్ ఫౌండేషన్ ఆర్థిక సాయం

నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్ మండల కేంద్రంలోని నిరుపేద కుటుంబానికి చెందిన పురంశెట్టి సమ్మయ్య కూలి పని చేసుకుంటూ జీవనం సాగిస్తూ వికలాంగురాలైన భార్య శంకరమ్మను పోషించుకుంటూ చేదోడువాదోడుగా ఆసరా అయ్యేవాడు . సమ్మయ్య కూలి పనికి వెళ్తే గాని ఇల్లు గడవని పరిస్థితి. పది రోజుల క్రితం కొత్తగా నిర్మిస్తున్న బిల్డింగ్ పై కూలి పని చేస్తుండగా ప్రమాద శాత్తు కరెంటు షాక్ కొట్టి చనిపోవడం జరిగింది. సంవత్సరం క్రితం వారి కొడుకు గోవర్ధన్ (28) కూడా గుండెపోటుతో చనిపోయాడు. అతనికి ఇద్దరు చిన్నపిల్లలు ఉన్నారు పురంశెట్టి సమ్మయ్య, భార్య శంకరమ్మ కూడా వికలాంగురాలు. ఆమెకు కూడా గుండె ఆపరేషన్ అయింది. వారి నిరుపేద పరిస్థితి తెలుసుకొని ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి బాధిత కుటుంబాని పరామర్శించారు. రూ.10,000 ఆర్థిక సాయం చేశారు. ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సంబరతి పోషణ గారు, యూత్ ఇంచార్జ్ చింతకింది రాజు, కొండి దేవేందర్, పురంశెట్టి సంతోష్, పుప్పాల మహేష్, తదిఇతర సభ్యులు పాల్గొన్నారు మనస్సున్న మహా 'లక్ష్మి'.



పుట్టకు ఎన్నికల ఖర్చుకు రూ.10వేలు ఆర్థిక సహాయం

నవతెలంగాణ-మల్హర్‌రావు

రూపాయి రూపాయి పోగేసి మంథని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మదుకర్ అత్యధిక మెజార్టీతో గెలువాలని, ఆయన ఎన్నికల ఖర్చుల కోసం ఓ అవ్వ రూ.10వేలు ఆర్థిక సహాయం చేసి పలువురిని ఆలోచింపజేసింది.ఎన్నికల ప్రచారంలో భాగంగా మదుకర్ మంథని మండలంలోని మల్లెపల్లి గ్రామంలో గడపగడపకు విస్తతంగా ప్రచారం చేపట్టారు.ఈ క్రమంలో ఇదే గ్రామానికి చెందిన ఎరుకల లక్ష్మి రూ.10వేలు పుట్టకు ఆర్థిక సహాయం చేస్తూ అత్యధిక మెజార్టీతో మంథని ఎమ్మెల్యేగా గెలుపొందాలని ఆశీర్వదించింది.పేదింటి బిడ్డ ఎమ్మెల్యేగా గెలిస్తే మనలాంటోళ్లకు ఎంతో మందికి సాయం చేస్తాడంటూ తన మనస్సుల్లో మాటను ప్రజలకు లక్ష్మి చెప్పింది.దీంతో పుట్ట బాగద్వేగానికి గురై లక్ష్మికి పాదాభివందనం చేశాడు.

ఎల్కేశ్వరం గ్రామంలో బీఆర్ఎస్ కార్యాలయం ఏర్పాటు

నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్ మండలంలోని ఎల్కేశ్వరం గ్రామంలో మంగళవారం గ్రామ సర్పంచి ఇమ్మిడి శెట్టిమల్లక్క ఆధ్వర్యంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు రాళ్ళబండి బక్కయ్య పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాళ్లయూత్ నాయకులు రాళ్లబండి రాజేందర్ గ్రామనాయకులు కార్యకర్తలు అధికంగా పాల్గొనడం జరిగింది. అనంతరం పార్టీ ర్యాలీ తీశారు.

రేవంత్ రెడ్డి ఫొటో లేకుండానే ప్రచారం

నవతెలంగాణ -మహాముత్తారం

కాంగ్రెస్ పార్టీ పిసిసి తెలంగాణ అధ్యక్షులు రేవంత్ రెడ్డి ఫోటో లేకుండానే ప్రచారం ఇది శ్రీధర్ బాబు నైజం అని మండల రాజిరెడ్డి అన్నారు. మంగళవారం కాంగ్రెస్ పార్టీ అధినేత రాష్ట్ర అధ్యక్షులు రేవంత్ రెడ్డి ఫోటో లేకుండానే రథాలు ఈ నియోజకవర్గంలో తిరుగుతున్న యి ప్రజలకు ఏం సేవ చేస్తాడు. రాష్ట్ర అధ్యక్షుని గౌరవించని నేత శ్రీధర్ బాబు ఇతని నైజం తెలుసుకోండి మంథని ప్రజలను ఎలా గౌరవిస్తాడు అందుకే ఈ ప్రాంతం అభివద్ధి చెందలేదు. రాష్ట్ర రెడ్డి సామాజిక వర్గానికి చెందిన నాయకులారా ఒక్కసారి ఆలోచించాలని ఆయన తెలిపారు.

200 మంది కాంగ్రెస్ పార్టీలో చేరిక

నవతెలంగాణ-మహాదేవపూర్



మండలంలోని నాగేపెల్లి మరియు పెద్దంపేట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీకి చెందిన 200 మందికి ఏఐసీసీ కార్యదర్శి,మాజీ మంత్రి వర్యులు,మ్యానిఫెస్టో చైర్మన్, ఎమ్మెల్యే శ్రీ దుద్దిళ్ళ శ్రీధర్ బాబు సమక్షంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలోబ్లాక్ టస్ పార్టీ అధ్యక్షులు కోట రాజా బాబుమండల అధ్యక్షుడు ఎండి అక్బర్ ఖాన్, జెడ్పిసి గుడాల అరుణ శ్రీనివాస్ చేరికల కమిటీ చైర్మన్ మంచినీళ్ల దుర్గయ్య, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

బీరన్న గుడి నిర్మాణానికి విరాళం

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

మండలకేంద్రంలో నూతనంగా నిర్మించనున్న యాదవుల ఆరాధ్యదైవం బీరన్న గుడి నిర్మాణానికి మండలకేంద్రానికి చెందిన ఎర్రబెల్లి జనార్ధన్ రావు జ్ఞాపకార్థం ఆయన సతీమణి ఎర్రబెల్లి భారతి, ఆయన సోదరులు ఎర్రబెల్లి పున్నం చందర్ రావు, ఎర్రబెల్లి కోటేశ్వరరావు లు మంగళవారం గొల్ల కురుమ సంఘం నాయకులకు 100016 లక్ష నూట పదహారు రూపాయల విరాళం అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గొల్ల కురుమలు ఆర్థికంగా అభివద్ధి చెంది సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో గొల్ల కురుమ సంఘం నాయకులు ఆకుల వీరన్న, యాదండ్ల మొండయ్య,బాషిక కుమార స్వామి, బోయిని రవి,తిరుపతి, కుమారస్వామి, రాస ఐలయ్య,బండారి మల్లేశం, కొడారి శ్రీనివాస్, కూకట్ల రవి, కొడారి రవి, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబాబాద్
బుధవారం | నవంబర్ 22, 2023 | www.navatelangana.com

23, 24 తేదీలలో డోర్నకల్ నియోజకవర్గంలో హోం ఓటింగ్ : ఆర్వో నర్సింహారావు

నవతెలంగాణ-మహబూబాబాద్

101- డోర్నకల్ నియోజకవర్గ హోం ఓటింగ్ కార్యక్రమాన్ని ఈనెల 23, 24 తేదీలలో చేపడుతున్నట్లు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి నరసింహారావు నేడు ఒక ప్రకటనలో తెలిపారు. హోమ్ ఓటింగ్ కార్యక్రమం పై 101- డోర్నకల్ నియోజకవర్గములోని మరిపెడ తహసీల్దార్ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి తెలియజేస్తూ డోర్నకల్ నియోజకవర్గంలో 526 మంది పోలింగ్ కేంద్రాలకు రాలేని 80 సంవత్సరాలు దాటిన వయోవృద్ధులు, దివ్యాంగులు ఉన్నారని భారత ఎన్నికల కమిషన్ హోం ఓటింగ్ నిర్వహించాలని ఆదేశించినందున ప్రజా ప్రతినిధులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి వివరిస్తూ నియోజకవర్గ పరిధిలో 14మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నందున నియోజకవర్గంలో 30 రూట్స్‌లోగుర్తించిన 526 మంది హోం ఓటర్ల నివేదికను సంబంధిత పార్టీ ప్రతినిధులకు అందజేశామన్నారు. ఈనెల 23, 24 తేదీలలో ఓటింగ్ చేపడుతున్నామని ఓటర్లు అందుబాటులో ఉండాలని కోరారు. హోం ఓటింగ్ కు ప్రత్యేక బృందం ఏర్పాటు చేసినందున ఓటర్లు ఈ అవకాశాన్ని తప్పనిసరిగా వినియోగించుకోవాలన్నారు.

మిర్చి పంటలకు నష్టపరిహారం చెల్లించాలి

నవతెలంగాణ-గార్ల

మిర్చి పంటలకు వేరు కుళ్ళు తెగులు సోకి రైతులు పంటలను నష్టపోయారని తెగులుతో దెబ్బతిన్న మిర్చి పంటలకు ఎకరానికి లక్ష రూపాయలు నష్ట పరిహారం చెల్లించాలని, మరలా ఇతర పంటలు సేద్యం చేసుకోవడానికి విత్తనాలు ఇవ్వాలని పివైఎల్ జిల్లా ఉపాధ్యక్షులు గౌని భద్రయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని మద్దివంచ గ్రామంలో వైరస్‌తో దెబ్బతిన్న మిర్చి పంటలనుమంగళవారం రైతులతో కలిసి ఏఐకేఎంఎస్ బృందం క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా భద్రయ్య మాట్లాడుతూ మిర్చి పంటకు ధర అధికంగా ఉండటంతో రైతులు చేసిన అప్పులు తీరిపోతాయనే ఆశతో రైతులు మిర్చి పంటలు వేశారని తెగులు బారిన పడటం వలన మిర్చి పంటలు నష్టపోయి మిర్చి పంటలకు పెట్టిన ఖర్చులు కూడా రాని పరిస్థితి ఉందని ఆవేదన వెలిబుచ్చారు. విత్తనాలు కొనుగోలు నుండి పురుగు మందులు, ఎరువులు, కూలీల ఖర్చులు ఇలా సుమారుగా ఎకరానికి లక్ష 70 వేల రూపాయలు ఖర్చు అయ్యాయని రైతులు వాపోతున్నారని అందోళన వ్యక్తం చేశారు. తక్షణమే మిర్చి పంటలు దెబ్బతిన్న రైతులకు పంట నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని కోరారు. పంటలను పరిశీలించిన వారిలో సర్పంచ్ కుసిని బాబురావు, నాయకులు బాబు సింగ్, చిర్ర కృష్ణ, ఎర్రయ్య తదితరులు ఉన్నారు.

బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలను ఓడించాలి

నవతెలంగాణ-గార్ల

దేశంలో, రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు అధికారంలోకి వచ్చేందుకు అచరణ సాధ్యం కాని హామీలను ఇచ్చి అవకాశవాద రాజకీయాలు చేస్తున్న ఈ రెండు పార్టీలను ఈ ఎన్నికలలో చిత్తుగా ఓడించాలని, దేశాన్ని, రాష్ట్రాన్ని సుదీర్ఘ కాలం పాలించిన కాంగ్రెస్ పార్టీని నిలదీయాలని ఇల్లెందు నియోజకవర్గ స్టీరింగ్ కమిటీ సభ్యులు జడ సత్యనారాయణ అన్నారు. స్థానిక న్యూ డెమోక్రసీ కార్యాలయంలో మంగళవారం జరిగిన స్టీరింగ్ కమిటీ సమావేశంలో సత్యనారాయణ ప్రసంగించారు.అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపిని గెలిపిస్తే బీసీ సీఎం చేస్తామని, మిమ్ముల్ని అధికార పీఠం ఎక్కిస్తే మరింత మెరుగైన పాలన అందిస్తామని బీఆర్ఎస్ పార్టీలు వాగ్దానాలు ఇస్తున్నాయని కానీ పాలకవర్గ పార్టీలన్నీ ఒకే తాను గుడ్డలని బీజేపీ-బీఆర్ఎస్‌లు ఒకటే అని ప్రశ్నించే గొంతులను అణచాలని చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తొమ్మిది సంవత్సరాలు పాలనలో ఉన్న బీఆర్ఎస్ అనేక వాగ్దానాలు ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి అమలు చేయలేదన్నారు. ఆదివాసుల పోడు భూములకు హక్కు పట్టాల కోసం అగ్రభాగాన నిలిచిన ఎన్‌డి పార్టీ అభ్యర్థి మోకాళ్ళ కృష్ణను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. నేడు ఇల్లెందులో జరిగే భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో స్టీరింగ్ కమిటీ మండల కన్వీనర్ జి.సత్ర, కో కన్వీనర్ గౌని భద్రయ్య, నాయకులు రవి,గణేష్, మాన్య, మనోహర్, వెంకన్న, శ్రీను, శంకర్, భద్రాజి తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి బియ్యం వితరణ

నవతెలంగాణ-గార్ల

మండలంలోని ముల్కనూరు పంచాయతీ గుంపెళ్లగూడెం గ్రామానికి చెందిన ఈసం కృష్ణ కుటుంబానికి ఆగ్రామ యువత 50కేజీల బియ్యాన్ని మంగళవారం యువత తరపున సర్పంచ్ వట్టం జానకి రాణి చేతుల మీదుగా అందజేశారు.మృతిని కుటుంబానికి మనోధైర్యం అందించి అండగా ఉంటామని భరోసా కల్పించారు. బియ్యం అందజేసిన వారిలో యువత, గ్రామ పెద్దలు కె.కోటేశ్వరరావు, లక్ష్మయ్య, రాము, రాజీవ్, వెంకట్రావు, నాగరాజు ఉన్నారు.

యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో సన్మానం

నవతెలంగాణ-గూడూరు

నూతనంగా నియమకమైన కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు చిట్టె వెంకన్న ను గూడూరులో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మాధవపెద్ది ప్రదీప్ రెడ్డి,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొల్లికొండ మధు, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఎడ్ల నరేష్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు చంటి స్వామి, జిల్లా కార్యదర్శి వాంకుడోత్ కొమ్మాలు, అర్రెమ్ వీరస్వామి, యూత్ ప్రధాన కార్యదర్శి హెచ్చు శివ, పట్టణ అధ్యక్షుడు రాసమల్ల యాకయ్య, పూజారి శంకర్, గోపగాని మహేందర్, యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ ధారావత్ కిషన్, మైనారిటీ సెల్ అధ్యక్షుడు సయ్యద్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు ముత్యం లక్ష్మీ నారాయణ,రాసమల్ల రాములు, వార్డు సభ్యులు శ్రీను, యూత్ లక్ష్మణ్, అజ్మీరా సురేష్, రాజు, మనోజ్ పాల్గొన్నారు

బీఎస్పీ ముమ్మర ప్రచారం

నవతెలంగాణ-బయ్యారం

మండలంలో బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి బాదావత్ ప్రతాప్ మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మండల కేంద్రంలో ఇంటింటికి తిరిగి ఏనుగు గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. అలాగే గ్రామంలో ఉన్న సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. నియోజకవర్గంలోని గ్రామాల్లో ఎక్కడ కూడా డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల లేవని, వెనుకబడిన నియోజకవర్గానికి ఎందుకు విస్మరించారని బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

పోలింగ్ విధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి : కలెక్టర్

నవతెలంగాణ-మరిపెడ



పోలింగ్ విధులను పూర్తిగా అవగాహన పొందితేనే సమర్థవంతంగా చేపట్టగలుగుతామని విధుల పట్ల నిర్లక్ష్యం చేయకుండా అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శశాంక అన్నారు. మంగళవారం ఎన్నికలలో పోలింగ్ విధుల నిర్వహణకు ఏర్పాటు చేసిన శిక్షణ తరగతులను పరిశీలించేందుకు 101 డోర్నకల్ నియోజకవర్గంకు సంబంధించి మరిపెడలోని మోడల్ జూనియర్ కళాశాలను, జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 102 మహబూబాబాద్ నియోజక వర్గం ఎన్నికల శిక్షణ తరగతులలో జనరల్ అబ్జర్వర్ ఇరా సింఘాల్‌తో జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ పాల్గొని కార్యక్రమ నిర్వహణను నోడల్ అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా రెండవ ఎన్నికల పోలింగ్ శిక్షణ తరగతులలో శిక్షణ పొందుతున్న ప్రొసైడింగ్, సహాయ ప్రొసైడింగ్ అధికారులతో ఎన్నికల అబ్జర్వర్ ఇరా సింఘాల్‌తో కలిసి జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ పాల్గొని అనుమానాలను నివృత్తి చేశారు. ఎన్నికల విధులలో పోలింగ్ అధికారులకు సరఫరా చేసే సామాగ్రిని పరిశీలించుకోవాలన్నారు. భారత ఎన్నికల కమిషన్ పోలింగ్ కేంద్రాలకు వచ్చి ఓటు వేయలేని పరిస్థితుల్లో ఉన్న 80 సంవత్సరాలు దాటిన వృద్ధులకు, దివ్యాంగులకు ఇంటి వద్ద ఓటు హక్కు కల్పించడం జరిగిందన్నారు. పోలింగ్ విధులు నిర్వహించే అధికారులకు పోస్టల్ బ్యాలెట్ ఇవ్వడం జరుగుతుందని అదే రోజు పూర్తి చేసి ఫెసిలిటేషన్ కేంద్రంలో ఇవ్వాలన్నారు. గతంలో పోస్టల్ బ్యాలెట్ ఓట్ల పత్రాలలో 20% మాత్రమే లెక్కింపుకు తీసుకోవడం జరిగిందని ఈసారి 100% పోస్టల్ బ్యాలెట్ ఓట్లు లెక్కింపు జరగాలన్నారు. ఈవీఎంలపై అర్థమయ్యేంత వరకు వివరించి చెప్పడం జరుగుతుందని శిక్షణ నోడల్ అధికారులు పోలింగ్ అధికారులతో స్వయంగా చేపించి వారిలో నెలకొన్న అపోహలను తొలగింప చేయాలన్నారు. అనుమానాలు ఉంటే తెలపాలని అధైర్య పడరాదని, తెలియని వారు ఒకటికి రెండు సార్లు అడిగి తెలుసు కోవాలని, పొరపాట్లు మాత్రంచేయరాదన్నారు. సమర్థవంతంగా పనిచేస్తామని నమ్మకం అధికారులకు కల్పించాలన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో 101 డోర్నకల్ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి నరసింహారావు, 102 మహబూబాబాద్ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి అలివేలు, సిపిఓ సుబ్బారావు, విద్యాశాఖ అధికారి రామారావు, ఎన్నికల శిక్షణ నోడల్ అధికారులు సూర్యనారాయణ,సహాయ ఎన్నికల రిటర్నింగ్ అధికారులు నరసింహారావు, సహాయ అధికారులు తాసిల్దార్లు, సెక్టోరియల్ అధికారులు (ఎంపీడీవోలు) ప్రొసైడింగ్, సహాయ ప్రొసైడింగ్ అధికారులు, రెవెన్యూ ఇతర శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి బీఆర్ఎస్‌కు ఓటు వేయండి

- ఆరోగ్యశ్రీ ట్రస్ట్ చైర్మన్ సుధాకర్ రావు

నవతెలంగాణ-పెద్దవంగర



పాలకుర్తి నియోజకవర్గంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు చేసిన అభివృద్ధిని చూసి, ఆలోచనతో ప్రజలు బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని రాష్ట్ర ఆరోగ్యశ్రీ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ నెమరుగొమ్ముల సుధాకర్ రావు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం మండలంలోని అవుతాపురం, పోచంపల్లి, గంట్లకుంట, కొరిపల్లి గ్రామాల్లో గడపగడపకు బీఆర్ఎస్ కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో నాయకులు కలియ తిరుగుతూ ఎర్రబెల్లికి ఓటు వేయాలని అభ్యర్థించారు. అనంతరం సుధాకర్ రావు మాట్లాడుతూ నవంబర్ 30న తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికలు జరగనున్నాయని ఆఎన్నికల్లో ఓటు వేయడానికి వెళ్లే ముందు ప్రజలు అభివృద్ధి సంక్షేమాలను ఒకసారి గుర్తు చేసుకొని వెళ్లి ఓటు వేయాలని సూచించారు. రాజకీయాల్లో లబ్ధి పొందడానికి ప్రతిపక్ష పార్టీలు రోజుకొక అసత్య ప్రచారం చేస్తూ, ప్రభుత్వంపై బురద జల్లి రాజకీయ లబ్ధి పొందడానికి ప్రయత్నిస్తున్నారని అలాంటి వారి పట్ల జాగ్రత్త వహించాలని, మన ఉజ్వలమైన భవిష్యత్తు కొరకు పని చేసే కేసీఆర్ ప్రభుత్వాన్ని,ఎర్రబెల్లిని ఎన్నుకుని మన గ్రామాలను మరింత అభివృద్ధి చేసుకుందామన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ, సోమేశ్వర్ రావు, శ్రీరాం సుధీర్, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ సంజయ్ కుమార్,ముత్తినేని శ్రీనివాస్, పాలకుర్తి యాదగిరిరావు, ఎంపీటీసీల ఫోరం మహబూబాబాద్ జిల్లా కన్వీనర్ బానోత్ రవీందర్ నాయక్, సలిదండి సుధాకర్, బొమ్మెరబోయిన రాజు, విశ్వనాథుల జ్ఞానేశ్వర చారి, సుధగాని మనోహర్, సోమన్న పాల్గొన్నారు.



పేదల సేవలో అమ్మ చారిటబుల్ ట్రస్ట్

నవతెలంగాణ-పాలకుర్తి

అనాథలతో పాటు పేదల సేవలో అమ్మ చారిటబుల్ ట్రస్టు నిరంతరం కృషి చేస్తుందని ట్రస్ట్ చైర్మన్ యతిపతి శ్రీకాంత్ తెలిపారు. పాలకుర్తి పట్టణకేంద్రానికి చెందిన కమ్మగాని శ్రీను అనారోగ్యంతో మరణించగా మంగళవారం మృతిని కుటుంబానికి అమ్మ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యం, నిత్యవసర సరుకులను అందజేశామని తెలిపారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ జీడి వేద్రశ్రీ (సంజయ్) మొదటి పుట్టినరోజు సందర్భంగా మృతుడి కుటుంబానికి సహాయం అందించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి జీడి హరీష్, రాపాక అశోక్,కమ్మగాని రమేష్, ,ముద్దరబోయిన సంతోష్, చెరిపల్లి విజయ్ పాల్గొన్నారు.

వృద్ధురాలిని గొంతు కోసి హత్య చేసిన దుండగులు

నవతెలంగాణ-జఫర్‌గడ్

మండలంలోని తీగారం గ్రామంలో మహిళ వృద్ధురాలిని గొంతు కోసి అతి దారుణంగా హత్య చేసినసంఘటన మంగళవారం తీగారం గ్రామంలో చోటుచేసుకుంది. జనగామ జిల్లాలోని జఫరగడ్ మండలంలోని తీగారం గ్రామానికి చెందిన ముసుగు రామ నరసమ్మ (65) దా రు ణంగా గొంతి కోసి హత్య చేశారు. రామ నర్సమ్మకు ఇద్దరు కూతుళ్లు, ఇద్దరి కూతుళ్లకు పెళ్లి అయింది. రామ నరసమ్మ భర్త నాలుగు సంవత్సరాల క్రితమే చనిపోయారు. అప్పటి నుంచి వృద్ధురాలు తన ఇంటి వద్దనే ఒంటరిగా ఉంటుంది. మంగళవారం ఉదయం వరలక్ష్మి అనే మహిళ రాంనర్సమ్మ ఇంటి తలుపులు తెరిచి ఉండడంతో చూడగా గొంతు కోసి రక్తం మడుగులో పడి ఉంది. ఈ విషయం సర్పంచ్ జైపాల్ రెడ్డి వారి కూతుర్లకు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వర్ధన్నపేట ఏసిపి రఘుచందర్, సీఐ శ్రీనివాస్ ఎస్సై మహేందర్ క్లూస్ టీంతో సంఘటన స్థలాన్ని డాగ్స్ స్క్వాడ్‌తో పరిశీలించారు. కూతురు ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకునిదర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

మత్స్యకారులు ఐక్యంగా ఉద్యమించాలి

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

మత్స్యకారులు ఐక్యంగా ఉద్యమించాలని తెలంగాణ మత్స్యకారులు మత్స్య కార్మిక సంఘం (టీఎంకేఎంకెఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి మునిగెల రమేష్ అన్నారు. ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా మంగళవారం రిజర్వాయర్ కట్టపై ఈరోజు తెలంగాణ మత్స్యకారులు మత్స్య కార్మిక సంఘం జెండాను సంఘం మండల కార్యదర్శి గోనెల వెంకన్న ఆవిష్కరించగా, ముఖ్యఅతిథిగా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మునిగెల రమేష్ హాజరై మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మత్స్యకారుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు మునిగెల వెంకటేశ్వర్లు, కార్యదర్శి గోనెల అనిల్, డైరెక్టర్లు పొన్నం నాగరాజు, గోనెల రాజయ్య, నీల వెంకటాద్రి, మునిగెల రమేష్, గోనెల చందు, మునిగెల కుమారస్వామి, జి.రవి, సంపత్ పాల్గొన్నారు.

శివునిపల్లిలో ఆవిర్భావ దినోత్సవం...

మండలంలోని శివునిపల్లి గ్రామంలో మత్స్య పారిశ్రామిక జిల్లా డైరెక్టర్,సహకార సంఘం చైర్మన్ బూర్ల శంకర్ ముఖ్య అతిథిగా మంగళవారం ముదిరాజ్ యూత్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు, యువజన నాయకులు గోరంట్ల యాదగిరి అధ్యక్షతన ఆ సంఘం జెండాను ఆవిష్కరించారు.అనంతరం మాట్లాడుతూ ముదిరాజుల సమగ్ర కార్యాచరణ ప్రణాళిక ప్రకారం అనేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మత్స్య పారిశ్రామిక సహకార సంఘం కార్యదర్శి చెన్నూరు వెంకటేశ్వర్లు, యూత్ వెల్ఫేర్ సొసైటీ ఉపాధ్యక్షులు పిట్టల అనిల్, కోశాధికారి బూర్ల రాజశేఖర్, తిరుపతి రమేష్, నాగరాజు, సోమయ్య, శ్రీనివాస్, శ్రీనివాస్, కుమార్ పాల్గొన్నారు.

నూతన ఆటో యూనియన్ ఎన్నిక

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

డివిజన్ కేంద్రంలోని ఆటో యూనియన్ నూతన కమిటీ అధ్యక్షులుగా రాజారపు జయపాల్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఉపాధ్యక్షుడిగా మొగిలి, ప్రధాన కార్యదర్శిగా సదానందం, కార్యదర్శి గావు మోహన్, కోశాధికారి నక్క సంపత్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు పేర్కొన్నారు. ఆటో డ్రైవర్ల సమస్యల పరిష్కారానికి పాటుపడతానని అన్నారు. ఈకార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు రాజు, రాజశేఖర్, వెంకటస్వామి, లక్ష్మణ్, అంకుష్, ప్రశాంత్ పాల్గొన్నారు.



నవతెలంగాణ
వరంగల్
బుధవారం | నవంబర్ 22, 2023 | www.navatelangana.com

బీఆర్ఎస్‌లో చేరిన పద్మశాలీ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆడెపు నగేష్



నవతెలంగాణ-మట్టెవాడ
వరంగల్ తూర్పు నియోజకవర్గ యువ నాయకుడు పద్మశాలి యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆడెపు నగేష్ మంగళవారం వరంగల్ తూర్పు పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఈగ మల్లేశం, మాజీ ఎమ్మెల్యే దొనపూడి రమేష్ బాబు ఆధ్వర్యంలో హైదరాబాదు లో భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో బారాసాలో చేరారు. పార్టీలో చేరిన ఆయనకు మంత్రి కేటీఆర్ సాధారణంగా స్వాగతం పలికి పార్టీ కండువాను మెడలో వేశారు.

అప్పల్‌రావుపేటలో మత్స్యకార్మిక దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-నెక్కొండ
మండలంలోని అప్పల్‌రావుపేట గ్రామంలో మత్స్యకార్మిక దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా ఉపాధ్యక్షుడు గుంటుక సోమయ్య జెండా ఆవిష్కరించి వేడుకలు ప్రారంభిచారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వడ్డె రజితసురేష్, సొసైటీ హాజీ వైస్ చైర్మన్ యాసం బాలకృష్ణ, ఉపసర్పంచ్ అశోక్, గ్రామ పార్టీ అధ్యక్షుడు దామోదర్, ముదిరాజ్ మండల అధ్యక్షుడు తోట సాంబయ్య, గ్రామశాఖ అధ్యక్షుడు మారబోయిన వెంకన్న, ఉపాధ్యక్షుడు మారబోయిన రాజు, సొసైటీ నాయకులు చెలుకలపెల్లి యాకయ్య, రమేష్, గడ్డల వెంకన్న, దొంతరబోయిన సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

అరూరి గెలుపే లక్ష్యంగా యువత పని చేయాలి

నవతెలంగాణ-వర్ధన్నపేట



ప్రజా సంక్షేమం, అభివృద్ధేధ్యేయంగా ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతో కృషి చేస్తున్నారని, నవంబర్ 30న జరిగే శాసనసభ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే అరూరి రమేష్ గెలుపే లక్ష్యంగా యువత సైనికుడిలా పనిచేయాలని బీఆర్ఎస్ నాయకులు ఐత ప్రవీణ్‌కుమార్ పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణంలో అరూరి యువసేన నాయకులు ఎర్ర గౌతమ్ ఆధ్వర్యంలో మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు, సీనియర్ జర్నలిస్ట్ ఐత ప్రవీణ్‌కుమార్ ఇటీవల బీఆర్ఎస్‌లో చేరిన సందర్భంగా శాలువా కప్పిఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ మేనిఫెస్టోను ప్రజల్లోకి విస్తృతంగా చేరవేసే విధంగా పనిచేయాలని కోరారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ గెలుపు కోసం పట్టణంలో విస్తత ప్రచారం చేపట్టి లక్ష మెజారిటీ సాధించే దిశగా ప్రతీ కార్యకర్తను సమన్వయం చేస్తూ లక్ష్య సాధనకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తుమ్మల చైతు, తుమ్మల రాధే, తుమ్మల శివసాయి, తుమ్మల కిషన్, తుమ్మల శోభన్, తుమ్మల ఉదయ్, కన్నం శశికిరణ్, చెన్నరాజు, కొండేటి గణేష్, ఒంగూరు రాజశేఖర్, ఒంగూరు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ చర్చకు సిద్ధం

నవతెలంగాణ-శాయంపేట
శాయంపేట అంబేద్కర్ సెంటర్లో మాజీ సర్పంచ్ చంద్రమౌళి విసిరిన సవాలుకు తాను బహిరంగ చర్చకు సిద్ధమని మాజీ ఎంపీపీ, ఎంపీటీసీ బాసాని చంద్రప్రకాష్ అన్నారు. మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సోమవారం రాత్రి జరిగిన రోడ్ షోలో మాజీ సర్పంచ్ చంద్రమౌళి తనపై సవాలు విసరడాన్ని స్పందిస్తూ, తనపై చేసిన ఆరోపణలు చెప్పడానికి సిద్ధంగా ఉంటే, నేను సిద్ధమని ప్రతి సవాలు విసిరారు. మాజీ సర్పంచ్ చంద్రమౌళి హయాంలో వచ్చిన నిధులు ఏ విధంగా ఖర్చు చేశారో బస్టాండ్‌కూడలిలో నాలుగు ఫీట్ల వెడల్పుతో వేసిన పైపులే నిదర్శనమని అన్నారు. అనంతరం వసంతాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ ఈదుల పోషాలు కాంగ్రెస్ పార్టీలో చేరగా ఎంపిటిసి చంద్రప్రకాష్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సమావేశంలో మాజీ జెడ్పిటిసి చల్లా చక్రపాణి, పరకాల ఏఎంసీ మాజీ చైర్మన్ పోలపల్లి శ్రీనివాస్ రెడ్డి, నాయకులు మారేపల్లి రవీందర్, చిందం రవి, దుబాసి కష్ణమూర్తి, ఎండి రఫీ, యూత్ మండల అధ్యక్షుడు సాదు నాగరాజు పాల్గొన్నారు.

ప్రపంచ ఆహార, ఆరోగ్య సదస్సుకు ఆహ్వానం

నవతెలంగాణ-ఎక్సైజ్ కాలనీ



నవంబర్ 22 నుంచి 24 తేదీ వరకు సౌత్రన్ తైవాన్ యూనివర్సిటీ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ తయనన్ విశ్వవిద్యాలయం-తైవాన్ వారు ప్రపంచ ఆహార, ఆరోగ్య సదస్సు తయనన్‌లో నిర్వహిస్తున్నారు. ఈ సదస్సుకు పింగిలి మహిళా కళా శాల (స్వయం ప్రతిపత్తి)రసాయనిక శాస్త్ర విభాగం నుండి డాక్టర్ శ్రీనివాస్ నేరెళ్ల కు ఆహ్వానం లభించిందని కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ చంద్రమౌళి తెలిపినారు. డాక్టర్ శ్రీనివాస్ ఈ సదస్సులో పాల్గొని ప్రకతి సిద్ధ పదార్థాల నుంచి క్యాన్సర్ ఔషధాలు అనే అంశంపై ప్రసంగించనున్నారని, ఈ సదస్సులో ప్రపంచం నలుమూలల నుండి 25 దేశాలకు చెందిన ప్రఖ్యాత శాస్త్రవేత్తలు పాల్గొంటున్నారని, ఈ సదస్సులో పాల్గొనడానికి వెళుటకు డాక్టర్ నేరెళ్ల శ్రీనివాస్ కు కేంద్ర ప్రభుత్వం నుంచి ట్రావెల్ గ్రాండ్ లభించిందని ప్రిన్సిపల్ తెలిపినారు. తైవాన్ వెళ్తున్న డాక్టర్ నేరెళ్ల శ్రీనివాస్ అక్కడి వివిధ విశ్వవిద్యాలయాలను సందర్శించి బోధనా, పరిశోధన పద్ధతులను గురించి కూడా తెలుసుకుంటారని కళాశాల ప్రిన్సిపల్ లెఫ్టినెంట్ ప్రొఫెసర్ బి.చంద్రమౌళి తెలియజేశారు. తైవాన్ బయలుదేరిన డాక్టర్ నేరెళ్ల శ్రీనివాస్ ను ప్రిన్సిపల్, కళాశాల అధ్యాపక బందం విద్యార్థులు అభినందించారు.

కాంగ్రెస్ హయాంలోనే నిరుపేదలకు న్యాయం

నవతెలంగాణ-శాయంపేట
కాంగ్రెస్ హయాంలోనే నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందాయని, అన్ని వర్గాలకు సమన్యాయం జరిగిందని పెద్దకోడపాక సర్పంచ్ అబ్బు ప్రకాశ్‌రెడ్డి అన్నారు. శాయంపేట గ్రామంలో భూపాలపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గండ్ర సత్యనారాయణ రావు గెలుపు కోరుతూ మంగళవారం కాంగ్రెస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తూ, కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన మేనిఫెస్టోను కాపీకొట్టి ఓట్లు దండుకోవడానికి ప్రజల వద్దకు వస్తున్నారని, ప్రజలే వారిని నిలదీయాలని అన్నారు. జీఎస్ఆర్‌ను ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పరకాల ఏఎంసీ మాజీ చైర్మన్ పోలపల్లి శ్రీనివాస్ రెడ్డి, నాయకులు చింతల రవిపాల్, బాసాని శాంతా రవి, మారపల్లి రవీందర్, చిందం రవి, వల్పదాసు వెంకటరమణ, మారపల్లి రాజు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే గండ్రను గెలిపించాలి : ఎంపీపీ

నవతెలంగాణ-శాయంపేట



ఈ నెల 30న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ భూపాలపల్లి నియోజకవర్గ అభ్యర్థి ఎమ్మెల్యే గండ్ర వెంకటర మణారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మండలంలోని ప్రగతి సింగారం గ్రామంలో ఎమ్మెల్యే గండ్ర గెలుపు కోరుతూ మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ అభివద్ధి, సంక్షేమం నిరంతరం కొనసాగాలంటే బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని గెలిపించుకోవాలన్నారు. రైతు సంక్షేమ ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని, సీఎం కేసీఆర్ అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందించినట్లు తెలిపారు. కాంగ్రెస్ పాలనలో జరిగిన అభివద్ధి శూన్యమన్నారు. గత ఐదేళ్లలో ఎమ్మెల్యే గండ్ర చేసిన అభివద్ధి కళ్ళకు కనిపిస్తుందని, ప్రతిపక్షాలు మాత్రం ఎన్నికల ముందు కల్లబొల్లి మాటలు చెప్పి ఓట్లు దండుకోవడానికి వస్తున్నారని, వారు చేసిన అభివద్ధి ఏమిటో ప్రజలే ప్రశ్నించాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పోతు సుమలత రమణారెడ్డి, నాయకులు కర్ర ఆదిరెడ్డి, పెద్దిరెడ్డి వేణుగోపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కులవృత్తుల వారిని కడుపులో పెట్టుకుని కాపాడుకుంటా : దాస్యం





నవతెలంగాణ-హన్మకొండ
పశ్చిమ నియోజకవర్గంలో సకల కుల వత్తుల వారిని కాపాడుకుంటానని అలాగే ప్రైవేటు వాహనాల డ్రైవర్లకు ఎల్లప్పుడూ అండగా ఉన్నానని బీఆర్ఎస్ అభ్యర్థి ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. మంగళ వారం హనుమకొండ బాలసముద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో హనుమకొండ నాయిబ్రాహ్మణ సంఘం, ఆటో, ట్రాలీ,జీప్ డ్రైవర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. సంఘం సభ్యులంతా వినయ్‌భాస్కర్‌కు మద్దతు ప్రకటించారు. కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమానికి 61 వ డివిజన్ కార్పొరేటర్ ఎలకంటి రాములు సభా అధ్యక్షత వహించగా, ముఖ్యఅతిథిగా ప్రభుత్వ చీఫ్ విప్, వరంగల్ పశ్చిమ నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి దాస్యం వినయ్ భాస్కర్ హాజరై మాట్లాడుతూ కుల వృత్తుల వారిని కాపాడుకుంటామన్నారు. ఈ కార్యక్రమానికి ఎంపీ పసునూరి దయాకర్, మాజీ కార్పొరేటర్, తెలంగాణ రాష్ట్ర జాగృతి ఉపాధ్యక్షుడు దాస్యం విజయభాస్కర్, కాటాపురి రాజు, నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు జంపాల ప్రభాకర్, కాజీపేట్ గూడ్స్, ట్రాలీ ఓనర్స్ అండ్ డ్రైవర్స్ అధ్యక్షులు చిలువేరు మహేష్, తెలంగాణ జీప్ యూనియన్ ఉపాధ్యక్షుడు సతీష్‌రెడ్డి, నాయకులు సదానందం, తిరుపతి, సుధాకర్, సుదర్శన్, రాజేంద్రప్రసాద్, వెంకటేష్, సూరయ్య, రాజు, నాగరాజు, రాజేష్, రాములు, బాలయ్య పాల్గొన్నారు.

మాల సంఘాల జేఏసీ మద్దతు ....

హనుమకొండ : భారత రాష్ట్ర సమితి అభ్యర్థి దాస్యం వినయ్ భాస్కర్‌కు తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జేఏసీ మద్దతు ప్రకటించింది. మంగళవారం హనుమకొండ జిల్లా బీఆర్ఎస్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర మాల సంఘం జేఏసీ ఆధ్వర్యంలో మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జేఏసీ చైర్మన్ చెరుకు రామచందర్, కన్వీనర్ నల్లాల కనకరాజు హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న మాలల సమస్యలను పరిష్కరిస్తామన్న బీఆర్ఎస్‌కే తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల మద్దతు ఉంటుందన్నారు. కార్యక్రమంలో వర్కింగ్ చైర్మన్ గుడిమల్లె వినోద్ కుమార్, కో-చైర్మన్ గడ్డం సత్యనారాయణ, వైస్ చైర్మన్లు నాను, అనిల్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.

గుడిసెవాసుల సంఘం మద్దతు ....

వరంగల్ పశ్చిమ నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి దాస్యం వినయ్‌భాస్కర్ కు రోజురోజుకు మద్దతు పెరుగుతుంది. మంగళవారం హనుమకొండ బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ గుడిసే వాసుల సంఘం అధ్యక్షుడు కారు ఉపేందర్, గౌరవ అధ్యక్షుడు సిరబోయిన కరుణాకర్ ఆధ్వర్యంలో సీపీఐ నుండి పలువురు బీఆర్ఎస్‌లో చేరారు.వారికి ప్రభుత్వ చీఫ్ విప్ మరియు వరంగల్ పశ్చిమ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి దాస్యం వినయ్ భాస్కర్ కండువా కప్పి, పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా దాస్యం వినయ్‌భాస్కర్ మాట్లాడుతూ కెసిఆర్ అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి పార్టీలో చేరినటువంటి వారికి శుభాకాంక్షలు తెలిపారు. కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటారని వారికి సముచిత స్థానం కల్పిస్తానన్నారు.

ఈ కార్యక్రమంలో గుడిసె వాసుల సంఘం కోశాధికారి ఎర్రం చంద్రమౌళి పాల్గొనగా,63వ డివిజన్ కాజీపేట లోని ఏఆర్ఆర్ కాలనీ సిపిఐ కార్యదర్శి రామంచ సారంగపాణి, కాజీపేట కార్యదర్శి గంగారపుశంకర్, సిపిఐ సమితి సభ్యులు పస్కుల ఉపేందర్, జెరిపోతుల కర్ణాకర్, ఉస్మాన్, రాజు, రాజా సాహెబ్, కిరణ్ కుమార్, మొగిలి,వెంకటేష్, నరేష్, గణేష్‌తో పాటు పలువురు సిపిఐ పార్టీకి రాజీనామా చేసి బీఆర్ఎస్‌లో చేరారు.

జాంబవ సంఘం నాయకుల మద్దతు

కాజీపేట : బాపూజీనగర్ జాంబవ సంక్షేమ సేవా సంఘం మాదిగ కులస్తులు, కార్యవర్గ సభ్యులు 100 కుటుంబాలతో కలిసి కాజీపేట మీడియా పాయింట్ నందు ఏర్పాటు చేసిన సమావేశంలో వరంగల్‌పశ్చిమ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి దాస్యం వినయ్‌భాస్కర్ కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపిస్తామని మంగళవారం మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గబ్బెట శ్రీనివాస్, అధ్యక్షులు ఇమ్మడి రవి, ఉపాధ్యక్షులు సిరిపాక కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ సిలివేరు మల్లికార్జున్, కార్యదర్శి రామగిరి రామచందర్, కార్యవర్గ సభ్యులు కాలేశ్వరం శ్రీకాంత్, సిరిపాక ప్రదీప్,బంగారు నవీన్,దుప్పటి పురుషోత్తం, కొండేటి సునంద్, మనోహర్, మధు, మల్లికార్జున్, కరుణ్, రేణుక, మాలతి, రాదా ,ఎలీషా, శాంత, ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

జోరుగా సాగుతున్న ఎన్నికల ప్రచార సరళి

- ఇక బూత్‌స్థాయిలో టీంల ఏర్పాటు
- క్షేత్రస్థాయిలో ప్రచారం ముమ్మరం
- కాలనీ సంఘాలు, కుల సంఘాలు, టార్గెట్
- ఓటు బ్యాంకు ఉన్న వారితో ప్రత్యేక సమావేశాలు

నవతెలంగాణ-నెక్కొండ
ఎన్నికలకు సమయం దగ్గరపడుతుండడంతో ప్రధాన రాజకీయ పార్టీలు క్షేత్రస్థాయి ప్రచార సరళిని పూర్తిగా మార్చేస్తున్నాయి. డిజిటల్ ప్రచారాలతో పాటు కాలనీ సంఘాలు, కులసంఘాలపై ఎక్కువగా ఫోకస్ చేయడంతో పాటు నగర శివార్లలో సెటిలర్స్‌పై ప్రధానంగా దష్టికేంద్రీకరిస్తున్నాయి. ప్రచార కార్యక్రమాలతో సంబంధం లేకుండా క్షేత్రస్థాయిలో మరోవ్యవస్థను ఏర్పాటు చేస్తున్నాయి. ఎన్నికల్లో ఓట్ల కొనుగోలుకు అభ్యర్థులు బూత్‌స్థాయిలో టీమ్‌లను సిద్ధం చేస్తున్నారు. ఎన్నికలకు గడువు సమీపిస్తుండడంతో రాజకీయ పార్టీలు ప్రచార వ్యూహాలు మార్చుకుంటున్నాయి. సాధారణంగా ఎన్నికల సమయంలో నిర్వహించే భారీ సభలు, ర్యాలీలతో పాటు ఓటర్లను ఆకట్టుకునేందుకు ఆయా పార్టీలు పోటీపడి క్షేత్రస్థాయిలో ఓటుబ్యాంకును కొల్లకొట్టేయత్నం చేస్తున్నాయి. దీంతో ఆయా పార్టీలు తమ అగ్రనేతలతో ముమ్మరంగా ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయి. బీఆర్ఎస్, కాంగ్రెస్‌లకు చెందిన అగ్రనేతలంతా దాదాపు ఇప్పటికే పలు చోట్ల ఎన్నికల ప్రచారాల్లో పాల్గొన్నారు. భారీ బహిరంగసభలు.

ర్యాలీలు రోడ్డుషోల్లో అగ్రనేతలు పా ల్గొని తమ అభ్యర్థుల గెలుపుకోసం విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. అయితే ఎన్ని కలకు సమయం మరింత దగ్గరపడుతుండడంతో ప్రధాన రాజకీయ పార్టీలు క్షేత్రస్థాయి యుద్ధానికి దిగుతున్నాయి.

సర్వేలు ....

బూత్‌స్థాయిలో ప్రచార కార్యక్రమాలను రూపొందించి ఆ మేర ముమ్మర ప్రచారాన్ని నిర్వహిస్తున్నాయి. ఇందుకోసం బూత్ స్థాయిలో ఎప్పటికప్పుడు సమాచారం సేకరించి ఓటర్లను తమవైపు తిప్పుకునేందుకు వ్యవస్థలను ఏర్పాటు చేసుకుంటున్నాయి. ఇందుకోసం ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని కూడా వినియోగిస్తున్నాయి. ఎప్పటికప్పుడు ఓటర్ల నాడి తెలుసుకునేందుకు నిత్యం సర్వేలు నిర్వహిస్తున్నాయి. ఇందుకోసం ప్రత్యేకయాప్‌లు రూపొందించి సర్వేటీమ్‌ల ద్వారా క్షేత్రస్థాయిలో సర్వేలు నిర్వహిస్తున్నాయి. ఈ ఫలితాల ఆధారంగా నియోజకవర్గ, మండల, గ్రామ, బూత్‌స్థాయిల్లో ప్రచార వ్యూహాలకు పదును పెడుతున్నాయి. ముఖ్యంగా మీడియా, డిజిటల్ మీడియా ద్వారా విస్తత ప్రచారాలను నిర్వహిస్తున్నాయి. కాలనీ సంఘాలు, కులసంఘాలపై ఎక్కువగా ఫోకస్ చేస్తున్నాయి.

క్షేత్రస్థాయిలో మరో వ్యవస్థ ....

రాజకీయ పార్టీలు ప్రచార సరళిని పూర్తిగా మార్చేస్తున్నాయి. సాధారణ ప్రచార కార్యక్రమాలతో సంబంధం లేకుండా క్షేత్రస్థాయిలో మరో వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నాయి. ప్రతి బూత్‌కు 15 నుంచి 20 మందిని ప్రత్యేకంగా నియమించి వారి ద్వారానే అన్ని కార్యక్రమాలు చక్కబెడుతున్నాయి. బూత్‌స్థాయిలో నియమిస్తున్న ఒకొక్కరికీ 50 నుంచి 100మంది ఓటర్ల బాధ్యతలు అప్పగిస్తు న్నాయి. వీరందరూ నిత్యం ఓటర్లతో టచ్‌లో ఉంటూ ఇంటింటి ప్రచారం చేస్తూ బూత్‌స్థాయిలో పార్టీ పరిస్థితిపై ఎప్పటికప్పుడు పార్టీ నాయకత్వానికి నివేదికలు పంపుతున్నారు. ఇచ్చే నివేదికల ఆధారంగా పార్టీ నాయకత్వం క్షేత్రస్థాయిలో నేతలకు ఆదేశాలు, సూచనలు ఇస్తూ లోపాలను సరిదిద్దుకునేయత్నం చేస్తున్నాయి.

నోట్లు పంపిణీ కోసం ...

ఇక ఎన్నికల ప్రచారానికి మరికొద్దిరోజులు మాత్రమే గడువు ఉండడంతో ఆయా రాజకీయ పార్టీలు, అభ్యర్థులు నోటు, మద్యం పంపిణీపై దృష్టిసారిస్తున్నాయి. మునుపెన్నడూ లేని విధంగా ఈ సారి ఎన్నికలు రసవత్తరంగా సాగుతుండడంతో ప్రధాన పార్టీల అభ్యర్థులు గెలుపుకోసం శ్రమిస్తున్నారు. ఖర్చుకు ఏ మాత్రం వెనుకాడడం లేదు. ప్రధాన పార్టీల అభ్యర్థులు రూ.కోట్లల్లో ఖర్చుపెడుతున్నట్లు ప్రచారం సాగుతోంది.

సంక్షేమ పథకాలు అందించిన ఘనత కాంగ్రెస్‌దే : ధర్మసేన



నవతెలంగాణ-పర్వతగిరి
బడుగు,బలహీన వర్గాల కోసం పలు సంక్షేమ పథకాలు అందించిన ఘనత కేవలం కాంగ్రెస్ పార్టీ కే దక్కుతుందని కర్ణాటక మాజీ ఎమ్మెల్సీ, రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు ధర్మసేన అన్నారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయం లో బుధవారం మండల పార్టీ అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్ నాయక్ ఆధ్వర్యం లో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. పర్వతగిరి మండలంలో కాంగ్రెస్ పార్టీ చాలా బలంగా ఉందని కాంగ్రెస్ పార్టీ నిఖార్సైన పార్టీ కార్యకర్తలు ఉన్నారన్నారు. ఈ వారం రోజులు ప్రతీ కార్యకర్త సైనికుడిలా పనిచేసి వర్ధన్నపేట కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కే ఆర్.నాగరాజు గెలుపు కోసం కృషి చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు అనిల్ రావు, పర్వతగిరి ఎంపీటీసీ బొట్ల మహేంద్ర, వడ్లకొండ ఎంపీటీసీ రేవతి, సీనియర్ నాయకులు రతన్ రావు, సొసైటీ డైరెక్టర్ గంగాధర్ రావు, మండల కిసాన్ సెల్ అధ్యక్షులు గొడుగు బిక్షపతి, మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు సావిత్రి, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు నరసయ్య, పర్వతగిరి టౌన్ అధ్యక్షులు కూసం రామచందర్, మాజీ సర్పంచ్ బీలునాయక్, బూత్ కన్వీనర్ పోకల శంకర్, భగవత్, విజేందర్, సీనియర్ నాయకులు సునీల్ రావు, మాధవరావు, బొట్ల వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

బహుజన వాదాన్ని గెలిపించాలి : బీఎల్ఎఫ్



నవతెలంగాణ-గీసుకొండ
బహుజనులు బలపరిచిన బిఎల్ఎఫ్ ను పరకాలలో అఖండ మెజార్టీతో గెలిపించి బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులకు ప్రజలే వారికి తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు. మండలంలోని మచ్చాపురంలో గల ఓంకార్ స్థూపం వద్ద కొబ్బరికాయ కొట్టి బొడ్డుచింతలపల్లి కొనయమాకుల, మొగిలిచర్ల, మచ్చాపురం, అనంతరం గ్రామాలలో బిఎల్ఎఫ్ అభ్యర్థి గోనె కుమార్ స్వామి ప్రచారం చేశారు. ఆయా గ్రామాల ఆడపడుచులు సాదరంగా ఆహ్వానం పలికారు. ప్రజలు మరోసారి కాంగ్రెస్, బీఆర్ఎస్ మాటలు నమ్మి మోసపోవద్దని, పరకాలలో బహుజనులు బలపరిచిన బీఎల్ఎఫ్‌ను అఖండ మెజారిటీతో గెలిపించి పరకాల అభివృద్ధికి సహకరించాలని ప్రజలను కోరారు.

ఈ కార్యక్రమంలో మండల ఎంసీపీఐ(యు) మండల కార్యదర్శి కందికొండ కుమారస్వామి, సోమిరెడ్డి, రవీందర్, దండ ఆదినారాయణ, మల్లయ్య, సుమ, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం : ఎంపీపీ

నవతెలంగాణ-పర్వతగిరి



రాష్ట్రాభివద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యం అవుతుందని ఎంపీపీ లునావత్ కమల అన్నారు. మండలంలోని ఏబీతండా గ్రామపంచాయతీ పరిధిలోని ఆయా తండాల్లో ఆమె ఆధ్వర్యం ప్రచారం నిర్వహించారు. అలాగే పర్వతగిరి, దౌలత్ నగర్ గ్రామపంచాయతీ పరిధిలోని తీతమాన్ తండా లో ఎంపిటిసి మాలో తు కాంతమ్మ, మాజీ ఎంపీపీ రంగు రజితలు బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం కొనసాగించారు. ఈ సందర్భంగా వారు వర్ధన్నపేట బీ ఆర్ ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అభ్యర్థి ఆరూరి రమేష్ హ్యాట్రిక్ విజయం, లక్ష ఓట్ల మెజార్టీ తో గెలిపించడం కోసం ఇంటింటా జోరుగా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు చింత పట్ల మాలతి సోమేశ్వర రావు, భూక్య రవి, బానోత్ వెంకన్న నాయక్, విజయ రవినాయక్, లక్‌పతి, మాజీ జడ్పీటిసి మే డి శెట్టి రాములు, ముఖ్య నాయకులు బానోత్ రమేష్ నాయక్, జీడి ప్రసాద్, జీడి గట్టయ్య, మాజీ ఎంపిటిసి యాలాద్రి, జాటో తు భద్రు నాయక్,నూనె రాజు, దబ్బేట నరేష్,నాగరాజు,బాలరాజు,తాళ్ళ యాకూబ్, విష్ణు తదితరులు పాల్గొన్నారు. మండలంలోని చింతనెక్కొండ ఎంపిటిసి ముద్రబోయిన సుభాషిణి వాసు, నాయకులు పల్లేపాటి బాల కిషన్ రావు ఆధ్వర్యంలో ముదిరాజ్ సంఘం నాయకులు బుధవారం ఆరూరి రమేష్‌ను మర్యాద పూర్వకంగా కలిసి మద్దతు ఇస్తామని ఏకగ్రీవ తీర్మానం చేసి రమేష్ కు అందజేశారు.

సమర్థుడైన నాయకుడిని ఎన్నుకోవాలి

నవతెలంగాణ-పర్వతగిరి
ఈనెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతీ ఒక్కరూ ఓటు హక్కు ను వినియోగించుకోవాలని, మంచి సమర్థత గల నాయకుణ్ణి ఎన్నుకోవాలని నెక్కొండ గ్రామీణ హితకారిణి సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు గటిక మల్లయ్య కోరారు. మండలం లోని చింత నెక్కొండ బ్రాంచ్ హిత కారిణి సేవా సంఘం కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు.రాజకీయ పరిజ్ఞానం, ప్రజల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుని అభివద్ధి కి దోహద పడే నాయకుడిని ఎన్నుకోవాలని విజ్ఞప్తి చేశారు.

అనంతసాగర్‌లో కేంద్ర బలగాలతో ఫ్లాగ్‌మార్చ్

- కారు ధ్వంసానికి పాల్పడిన ఇద్దరిపై కేసు నమోదు
- కౌంటర్ పిటీషన్‌పై వైస్ ఎంపీపీతో పాటు పలువురిపై కేసు

నవతెలంగాణ-హసన్‌పర్తి
మండలంలోని అనంతసాగర్‌లో హసన్‌పర్తి ఇన్‌స్పెక్టర్ తుమ్మ గోపి ఆధ్వర్యంలో కేంద్రబలగాలతో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. సోమవారం అనంతసాగర్‌లో జరిగిన కోడ్ ఉల్లంఘనకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వరంగల్ నగర పోలీసు కమిషనర్ అంబర్‌కిశోర్‌ఝా ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు ఇన్‌స్పెక్టర్ తుమ్మ గోపి తక్షణమే స్పందించారు. వర్ధన్నపేట నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆరూరి రమేష్ ప్రచార రథాన్ని ధ్వంసం చేసిన అనంతసాగర్‌కు చెందిన తంగెళ్లపల్లి నవీన్, బండ కార్తీక్‌రెడ్డిపై ఎన్నికల కోడ్ ఉల్లంఘన కేసునమోదు చేశారు. ఈ ఘటనలో ప్రచార రథాన్ని ధ్వంసం చేసిన ఇద్దరిపై దాడికి పాల్పడిన వైస్ ఎంపీపీ బండ రత్నాకర్‌రెడ్డితో పాటు పలువురిపై కౌంటర్ ఫైల్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం. ఈ మేరకు సోమవారం కాజీపేట ఏసీపీ డేవిడ్‌రాజ్ ఆదేశాల మేరకు ఇన్‌స్పెక్టర్ తుమ్మ గోపి అనంతసాగర్‌లో కేంద్ర బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించి ఓటర్లకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు సురేష్, అశోక్, రాజు, ఎండీ.వలీ, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

అరూరి గెలుపుకై జోరుగా ప్రచారం

నవతెలంగాణ-హసన్‌పర్తి



ఎన్నికల ప్రచారంలో భాగంగా వర్ధన్నపేట నియోజక వర్గ శాసనసభ బీఆర్ఎస్ అభ్యర్థి ఆరూరి రమేష్ గెలుపుకై గ్రేటర్ వరంగల్ హసన్‌పర్తి 66వ డివిజన్ పరిధి శ్రీ వేంకటేశ్వర కాలనీలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ 66వ డివిజన్ అధ్యక్షులు పాపిశెట్టి శ్రీధర్, డివిజన్ నాయకులు వీసం రవీందర్ రెడ్డి, ముద్దసాని సురేష్, వేల్పుల తిరుపతి, పుల్ల నరేష్, తాళ్ళ సంపత్, నల్ల కిరణ్, దాది నాగరాజు, కాజీపేట అన్నమాచార్య, పోలెపాక నిశాంత్, గంట మధు రెడ్డి, ఆకునూరి సురేందర్, గరిగే అనిల్, యూత్ నాయకులు పాల్గొన్నారు.

కార్మికులు గెలుపుకు సహకరించాలి

నవతెలంగాణ-శాయంపేట
ఈ నెల 30న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో చేనేత సొసైటీలో పనిచేస్తున్న కార్మికులందరూ తనకు ఓటు వేసి గెలిపించాలని సీపీఐ భూపాలపల్లి నియోజకవర్గ అభ్యర్థి వంగరి సాంబయ్య కార్మికులకు విజ్ఞప్తి చేశారు. మండల కేంద్రంలోని చేనేత సొసైటీని మంగళవారం ఆయన సందర్శించి కార్మికులతో మాట్లాడారు. బీసీ అభ్యర్థిగా బీరువా గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. శాయంపేట మండలంలో నెలకొన్న సమస్యలపై ఆందోళన కార్యక్రమాలు చేపట్టిన పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. శాయంపేటలోని కనక దుర్గమ్మ పురాతన ఆలయ భూమిని ఆక్రమణకు గురి చేశారని, దానిపై పోరాటం చేసిన ఫలితం శూన్యమన్నారు.

ఎన్నికల్లో తనను గెలిపిస్తే సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. చేనేత కార్మికుల సమస్యలను పరిష్కరిస్తానని భరోసా ఇచ్చారు.

ఏకగ్రీవంగా నూతన ప్రెస్‌క్లబ్ ఎన్నిక

నవతెలంగాణ-నల్లబెల్లి



మండలంలోని ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం ఎన్నికలు నిర్వహించగా ఎన్నికలను ఏకగ్రీవంగా చేసి ప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా మిట్టగడపల సాంబయ్య, ప్రధాన కార్యదర్శిగా నట్ల రమేష్ గౌడ్, ఉపాధ్యక్షునిగా చిర్ర రమేష్ గౌడ్, కోశాధికారిగా గంగిశెట్టి నాగభూషన్ను కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికల కమిటీ సభ్యులు సాంబమూర్తి వీరన్న శ్రీను ప్రవీణ్ రమేష్ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

స్ట్రాంగ్ మాన్ టైటిల్ విన్నర్‌గా జాఫర్



నవతెలంగాణ-కాజీపేట

తెలంగాణ స్టేట్ పవర్ లిఫ్టింగ్ పోటిలో కాజీపేట రాంనగర్కు చెందిన నేషనల్ పవర్ లిఫ్టర్ ఎం.డి.జాఫర్ మాస్టర్ స్ట్రాంగ్ మ్యాన్-2023 టైటిల్ను కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖైరతాబాద్ ప్రభుత్వ డిగ్రీ కాలేజ్లో ఈ నెల 19వ తేదీన జరిగిన స్పోర్ట్స్ పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ తెలంగాణ జోన్-ఇండియన్ పవర్ లిఫ్టింగ్ ఫెడరేషన్ తెలంగాణ స్టేట్ పవర్ లిఫ్టింగ్ చాంఫియన్షిప్-2023 పోటిలో 59 క్యాటగిరి విభాగంలో 305 కేజీలను లిఫ్టింగ్ చేసి ప్రథమస్థానంలో నిలిచి గోల్డుమెడల్ను సాధించి మాస్టర్ స్ట్రాంగ్ మ్యాన్ టైటిల్ను కైవసం చేసుకోవడం జరిగిందన్నారు. అదేవిధంగా రైల్వే ట్రాక్ మెన్ సిహెచ్.మమత 63 క్యాటగిరి విభాగంలో ప్రథమ స్థానంలో నిలిచి గోల్డుమెడల్ను సాధించిందన్నారు. స్టేట్ పవర్ లిఫ్టింగ్ పోటిలో గోల్డుమెడల్ సాధించిన జాఫర్. మమతను మంళవారం కాజీపేట ఆర్ పిఎఫ్ సిఐ సంజీవరావు, ఎస్ఐ శ్రావణిలు అభినందించారు.

ఈవీఎం ద్వారా ఓటు వేసే ప్రక్రియపై అవగాహన



నవతెలంగాణ-వరంగల్

వరంగల్ (తూర్పు)106- నియోజక వర్గ పరిధిలో ఓటర్ చైతన్య అవగాహన కార్యక్ర మాలు ఉద్యమంలా కొనసాగుతున్నాయని స్వీప్ నోడల్ అధికారి కోలా రాజేష్ అన్నారు. ఎంహెచ్ నగర్, ఎల్బీనగర్,ప్రజాస్వామ్యంలో ఓటు వినియోగాన్ని బాధ్యతగా స్వీకరించి ఓటు హక్కును వినియోగించుకోవాలని ఓటర్లను కోరుతూ మెప్మా ఆధ్వర్యంలో సిస్టమాటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్టోరల్ పార్టిసిపేషన్-స్వీప్ 2023 లో భాగం గా జిల్లా ఎన్నికల అధికారి ఆదే శాల మేరకు కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. నగరంలో ప్రదానంగా మురికివాడల్లో ఓటర్ల నమోదు శాతం పెంచమే లక్ష్యంగా అవగా హన కార్యక్రమా లు చేపట్టడం జరుగు తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టీఎంసీ రమేష్, సీఓలు ప్రవీణ్,ఖలీద్ అలి,రమాదేవి పాల్గొన్నారు.

మొదటి సప్లమెంటరీ ర్యాండ్ మైజేషన్ పూర్తి

- నర్సంపేటకు (354) బ్యాలెట్ యూనిట్లు కేటాయింపు

నవతెలంగాణ-వరంగల్

నర్సంపేట నియోజకవర్గ బ్యాలెట్ యూనిట్ మొదటి సప్లమెంటరీ ర్యాండ్ మైజేషన్ పూర్తిచేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి. ప్రావీణ్య పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు నర్సంపేట నియోజకవర్గ మొదటి సప్లమెంటరీ ర్యాండ్ మైజేషన్ కార్యక్రమాన్ని వరంగల్ జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి పి ప్రావిణ్య వివిధ రాజకీయ పార్టీ నాయకులకు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి పి.ప్రావీణ్య మాట్లాడుతూ 103 నర్సంపేట నియోజకవర్గానికి రెండవ బ్యాలెట్ యూనిట్ అవసరం ఉన్న నేపథ్యంలో మొదటి విడత సప్లమెంటరీ ర్యాండ్ మైజేషన్ వివిధ రాజకీయ పార్టీ నాయకులు సమక్షంలో పూర్తి చేసి 354 బ్యాలెట్ యూనిట్లు కేటాయించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట రిటర్నింగ్ అధికారి కృష్ణవేణి, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

ఉద్యోగులు నిర్దేశిత కేంద్రాల్లోనే ఉండాలి



నవతెలంగాణ-దామెర

విద్యుత్ ఉద్యోగులు హెడ్ క్వార్టర్స్ లోనే ఉండాలని హనుమకొండ రూరల్ డివిజనల్ ఇంజనీర్ బి.సౌమ్యనాయక్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని ఏఎన్ఆర్ ఫంక్షన్‌హాల్‌లో సబ్ డివిజన్ స్థాయి విద్యుత్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హనుమకొండ రూరల్ సబ్‌డివిజన్ ఇంజనీర్ సౌమ్య నాయక్ హాజరైనారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యుత్ ఉద్యోగులు హెడ్ క్వార్టర్స్ లోనే ఉండాలని విద్యుత్ బకాయిలను వసూలు చేయాలని తెలిపారు. వినియోగదారులకు ఆన్లైన్ పేమెంట్స్ పై అవగాహన కల్పించాలని విద్యుత్ వినియోగదారులకు విద్యుత్ అంతరాయము లేకుండా చూడాలని ట్రాన్స్‌ఫార్మర్స్ అధికభారం పడకుండాడిటిఆర్‌లను ఏర్పాటు చేయాలని సూచించారు. అదేవిధంగా విద్యుత్ సౌర్యం జరగకుండా చూడాలని స్టాక్ అఫ్‌బర్న్ మీటర్లను త్వరితగతిన మార్చాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పరకాల ఏఏఓ శ్రీనివాస్, పరకాల ఏడిఈజే దేవేందర్, పరకాల టౌన్ ఏఈజి సత్యనారాయణ, దామెర ఏఈ గుర్రం రమేష్, ఆత్మకూరు ఏఈడి రవికుమార్, శాయంపేట ఏఈ రాజ్కుమార్, సబ్ ఇంజనీర్లు, లైన్మెన్లు, జేఎల్ఎంలు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజలకు నాణ్యమైన వైద్యసేవలందించాలి

- డీఎంహెచ్ఓ డాక్టర్ వెంకటరమణ

నవతెలంగాణ-మట్టెవాడ

మహిళల కోసం ప్రత్యేకంగా నిర్వహిస్తున్న ఆరోగ్య మహిళ కార్యక్రమంలో వైద్య సిబ్బంది నాణ్యమైన వైద్యసేవలందించాలని డీఎంహెచ్ఓ వెంకటరమణ ఆదేశించారు. క్షేత్ర సందర్శనలో భాగంగా సంగెం పీహెచ్‌సీ పరిధిలోని కాపుల కనపర్తి , గవిచెర్ల, పర్వతగిరి పీహెచ్‌సీ పరిధిలోని చౌటపల్లి పల్లె దావఖానాలను సందర్శించి ప్రజలకు అందుతున్న ఆరోగ్య సేవలను సంబంధించి కార్యక్రమాల పనితీరును పరిశీలించారు. ముందుగా ఉద్యోగుల హాజరు పట్టికను పరిశీలించి, అనంతరం ఆరోగ్య మహిళ క్లినిక్ పనితీరును స్వయంగా పర్యవేక్షించడంతోపాటు, అక్కడికి వచ్చిన మహిళలతో వారి ఆరోగ్యక్షేమ సమాచారం అడిగి తెలుసుకొన్నారు. ప్రజలకు కొన్ని సలహాలు సూచనలు ఇవ్వడంతోపాటు ఈ -ఔషధీ, టెలి మెడిసిన్, టీహబ్‌కు సంబంధించి రక్త పరీక్షల నమూనాల సంబంధించిన రిజిస్టర్‌ను, మందుల నిల్వలను పరిశీలించారు.అనంతరం డీఎంహెచ్ వో మాట్లాడుతూ సమయపాలన పాటించాలని, ప్రజలకు ఎప్పుడు నా ణ్యమైన ఆరోగ్య సేవలను అందించాలని, పిల్లలకు100శాతం వ్యాధి నిరోధక టీకాలు అందేవిధంగా చూడాలని, ఎన్‌సీడీ కార్యక్రమంలోభాగంగా అ సంక్రమిత వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాల న్నారు. అబా కాడ్ ఎంట్రీస్ చేయాలని, మాతాశిశుఆరోగ్య సంక్షేమ కార్యక్రమాల పనితీరును మెరుగుపరచాలని, ఆరోగ్య కేంద్రంలో ప్రసవాల సంఖ్య పెంచాలని, అంటువ్యాధులు ప్రబలకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు ప్రశాంతి, శివకుమార్, యశస్విని, రాజ్ కుమార్, ఆరోగ్య సిబ్బంది ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

అభివృద్ధి చేసిన మరోసారి ఆశీర్వదించండి

నవతెలంగాణ-దామెర

పరకాల నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివద్ధి చేస మరో మారు ఆశీర్వదిస్తే మరింత అభివద్ధి చేస్తానని పరకాల బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. దామెర మండలంలోని ఊరు గొండ .దామెర గ్రామాలలో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న చల్ల ధర్మారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడిన తర్వాత ఎట్లా ఉన్నదో అప్పుడు ఎలా ఉందో ఒకసారి గమనించాలని అన్నారు. కాంగ్రెస్ బిజెపి వాళ్ళ మాటలను నమ్మితే గోసపడతారని అన్నారు. మూడు గంటల కరెంటు కావాలో 24గంటల కరెంటు కావాలో మీరే నిర్ణయించుకోవాలని అన్నారు. రాష్ట్రంలో రాబోయేది మళ్ళీబీఆర్ఎస్ ప్రభుత్వమేనని మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రి అవుతారన్నారు. రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు కాంగ్రెస్ బిజెపి ప్రభుత్వాలు ఉన్న రాష్ట్రాలలో ఎందుకు ఇస్తలేరో ఒకసారి ఆలోచించాలని అన్నారు .రాష్ట్రంలో రైతుబంధు పథకంతో రైతుల అభివద్ధి చెందుతున్నారని రైతుబంధును ఆపాలని ప్రతిపక్షాలు కుట్రలు పన్నుతున్నాయని అన్నారు. బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే పెన్షన్లను ఐదువేలకు పెంచుతామని రైతుబంధును 16,000 చేస్తామని అన్నారు. 500 కే గ్యాస్ సిలిండర్ ఇస్తామని అన్నారు పేదింటి ఆడబిడ్డలకు 3000 రూపాయలు ఇస్తామని అన్నారు. 'పరకాల నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే నెంబర్ వన్ నియోజకవర్గంగా తయారు చేస్తామని అన్నారు మళ్లీ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటువేసి మరోమారు ఆశీర్వదించాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గండు రామకష్ణ వైస్ ఎంపీపీ జాకీర్ అలీ' జడ్పిటిసి కల్పన కష్ణ మూర్తి 'ఊరుకొండ గ్రామ సర్పంచ్ గోగుల సత్యనారాయణ రెడ్డి 'మాజీ సర్పంచ్ బొల్లు సమ్మిరె డ్డి, ఎంపీటీసీ పోలం కృపాకర్‌రెడ్డి, కునాటి సునీల్ రెడ్డి' బిల్ల రమణారెడ్డి' తదితర నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

కాంగ్రెస్, బీజేపీ నుండి బీఆర్ఎస్‌లోకి చేరిక

నవతెలంగాణ-నడికూడ

మండలంలోని కౌకొండకు చెందిన పలువురు కాంగ్రెస్, బీజేపీ పార్టీ నుండి బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే చల్లా పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదారంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీలో చేరిన వారిని కాపాడుకుంటామని, ప్రతి ఒక్క కార్య కర్తను ఆదుకుంటామన్నారు. పార్టీలో చేరిన వారు మేకల కుమారస్వామి, మేకల రాజేందర్, పురేళ్ల రాజయ్య, చుక్క రాజేష్, జన్నారపు సాంబయ్య, బొల్లే రమేష్, మేకల అనిల్. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మేకల రమేష్, ఉప సర్పంచ్ ముక్కెర సురేష్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సక్రమ పోలింగ్ నిర్వహణకు కట్టుదిట్టమైన చర్యలు



- అత్యవసర సర్వీసుల కోసం ఆర్ఓ కార్యాలయంలో ఫెసిలిటేషన్ కేంద్రాల ఏర్పాటు
- ప్రతి ఓటరుకు తప్పనిసరిగా ఓటరు సమాచార స్లిప్పులు పంపిణీ చేయాలి
- ర్యాండమైజేషన్ పూర్తిచేసి శిక్షణ అందించాలి
- ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాల ఏర్పాటు
- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్



నవతెలంగాణ-వరంగల్

అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ సక్రమంగా జరిగే విధంగా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్, జాయింట్ ప్రధాన ఎన్నికల అధికారి సర్ఫరాజ్ అహ్మద్, రాష్ట్ర స్థాయి ఉన్నత స్థాయి అధికారులతో కలిసి రాష్ట్ర శాసనసభకు జరగబోయే సాధారణ ఎన్నికల ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశంలో జిల్లా ఎన్నికల అధికారిణి, కలెక్టర్ పి. ప్రావీణ్య జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ, పోలింగ్ రోజు అత్యవసర సేవలు కింద విధులు నిర్వహించే ఓటర్లు తమ ఓటు హక్కు ముందస్తుగా వినియోగించుకునేందుకు ఎన్నికల కమిషన్ అవకాశం కల్పించిందని, దరఖాస్తు చేసుకున్న ఓటర్ల కోసం రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ఫెసిలిటేషన్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో పోటీ చేసే అభ్యర్థులకు తప్పనిసరిగా ఇంటి నుంచి ఓటు హక్కు వినియోగించుకునే ఓటర్ల జాబితా వివరాలను అందజేయాలని అన్నారు. ఇంటి వద్ద నుంచి ఓటు సేకరణ వివరాలను ప్రతి రోజూ మీడియా ద్వారా తెలియజేయాలని అన్నారు. పట్టణ ప్రాంతాల్లోని పోలింగ్ కేంద్రాల్లో వంద శాతం, గ్రామీణ ప్రాంతాల్లోని పోలింగ్ కేంద్రాలలో 60 శాతం వెబ్ క్యాస్టింగ్ చేయాలని, మిగిలిన పోలింగ్ కేంద్రాల బయట సిసి కెమేరాలు ఏర్పాటు చేయాలని అన్నారు. నూతన ఓటర్లకు ఓటర్ గుర్తింపు కార్డులు పంపిణీ జరిగేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఓటరు గుర్తింపు కార్డుల పంపిణీ నివేదిక వివరాలను సమర్పించాలని అన్నారు. జిల్లాలో ప్రతి ఓటరుకు ఓటరు సమాచార స్లిప్పులు పంపిణీ చేయాలని, ప్రతి రోజూ ఓటరు సమాచార స్లిప్పుల పంపిణీ పై నివేదిక అందించాలని, ప్రతి రోజూ నోడల్ అధికారి ద్వారా ఓటరు సమాచార స్లిప్పుల పంపిణీ పై రివ్యూ నిర్వహించాలని అన్నారు. పోలింగ్ రోజు విధులు నిర్వహించే ప్రభుత్వ ఉద్యోగులు, ఇతర సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించాలని అన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఈవిఎం యంత్రాల ర్యాండమైజేషన్ పూర్తి చేసి, ఈవిఎం కమిషనింగ్ ప్రక్రియ ప్రారంభించాలని అన్నారు. పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసి, వారికి అవసరమైన శిక్షణ అందించాలని అన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఈవిఎం యంత్రాల డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు, రిసెప్షన్ కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎన్నికల ప్రచారం సంబంధించి సమావేశాలు, సభలు నిర్వహించుకునేందు కు రాజకీయ పార్టీల ప్రతినిధుల, అభ్యర్థుల నుంచి వచ్చే దరఖాస్తులకు ఎప్పటికప్పుడు సకాలంలో అనుమతులు మంజూరు చేయాలని అన్నారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య జిల్లాలో ఎన్నికల నిర్వహణకు తీసుకుంటున్న చర్యలు, హెూమ్ ఓటింగ్ గురించి వివరించారు. ఈ విడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య, రిటర్నింగ్ అధికారులు షేక్ రిజవాన్

కోడ్ ఉల్లంఘనకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలి

- కలెక్టర్ సిక్తాపట్నాయక్ ఆదేశాలు జారీ

నవతెలంగాణ-హసన్‌పర్తి

మండలంలోని చింతగట్టు పశుసంవర్ధక శాఖ కార్యాలయ భవనానికి గుర్తు తెలియని వ్యక్తులు పార్టీ ప్రచార భవనంగా మార్చి పోస్టర్లు అంటించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ మంగళవారం హసన్‌పర్తి తహశీల్దార్ చల్ల ప్రసాద్‌ను ఆదేశిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఎలక్షన్ కోడ్‌ను ఉల్లంఘించి, నిబంధనలకు విరుద్ధంగ, ప్రభుత్వ కార్యాలయాన్ని రాజకీయ పార్టీ కార్యాలయంగా మార్చినట్లు చింతగట్టు పశుసంవర్ధక శాఖ ప్రభుత్వ ఉద్యోగి, చింతగట్టు విలేజ్ లైవ్‌స్టాక్ ఆఫీసర్‌కు బింగి సురేష్‌పై బీజేపీ నాయకులు ఫిర్యాదు చేయంగా వెంటనే స్పందించిన ఆ శాఖ ఉద్యోగి తక్షణమే స్పందించి ఉద్యోగ బాధ్యతల అనంతరం తనకు తెలియకుండా గుర్తుతెలియని వ్యక్తులు ప్రభుత్వ పశుసంవర్ధక శాఖ కార్యాలయానికి పార్టీ స్టిక్కర్లు అంటించినట్లు కేయూ పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు.

వెంటనే స్పందించిన జిల్లా ఎన్నికల అధి కారి, కలెక్టర్ సిక్తాపట్నాయక్ తక్షణమే స్పందించి ఇందుకు బాధ్యులైన వారిపై ఎలక్షన్ కోడ్ ఉల్లంఘణ కింద కేసులు నమోదు చేసి వారిపై చర్యలు తీసుకోవాలని స్థానిక తహశీల్దారు చల్ల ప్రసాద్‌కు ఉత్తర్వులు జారీ చేశారు.



ఏఎస్ఎం కళాశాల వద్ద వైన్‌షాప్ పెట్టవద్దు

- ఐద్వా జిల్లా కార్యదర్శి రత్నమాల ఆధ్వర్యంలో రాస్తారోకో



నవతెలంగాణ-మట్టెవాడ

తెలంగాణ రాష్ట్రంలో మద్యం ఎరులై పారుతున్న ప్రభుత్వం కొత్తగా వైన్ షాపులకు లైసెన్సులు ఇవ్వడం సిగ్గుచేటని ఐద్వా జిల్లా కార్యదర్శి నలిగంటి రత్నమాల ధ్వజమెత్తారు. ఖమ్మం జాతీయ రహదారి సాయి బాబా గుడి పక్కన ఏఎస్ఎం కళాశాల వద్ద ఏర్పాటు చేస్తున్న వైన్ షాపుకు వ్యతిరేకంగా. రుద్రమాంబ నగర్కు చెందిన స్థానిక మహిళలు రాస్తారోక నిర్వహించగా వారికి మద్దతుగా రెస్టారోకలో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ కాలనీవాసులు వైన్ షాప్ వద్దని ఇంత పెద్ద ఎత్తున ధర్నా చేస్తూ కన్నెర్ల చేసిన అధికారులు స్పందించకపోవడం సిగ్గుచేటని మద్యానికి బానిసలై ఎన్నో కుటుంబాలు రోడ్డున పడ్డాయని ఆరోపించారు. నిత్యవసర సరుకుల కొరకు రహదారి వెంబడి వెళ్లే ఆడవారు చిన్న పిల్లలు సైతం వైన్ షాప్ ఏర్పడితే మద్యం సేవించిన వారితో ఇబ్బందులు ఎదుర్కొంటారని వాపోయినరు. ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్,ఎక్సైజ్ అధికారులకు విన్నవించిన పట్టించుకోవడంలేదని మహిళలు మదన చెందుతున్నారని ఇకనైనా అధికారులు స్పందించి వైన్ షాప్ ఏర్పాటు చేయకుండా తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో మహిళలతో కలిసి పెద్ద ఎత్తున నిరసనలు ధర్నాలు నిర్వహిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో రుద్రమాంబ నగర్ కు చెందిన కాలనీ మహిళలు ఐద్వా నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ రాజ్యం తీసుకువద్దాం ... అభివృద్ధిని సాధిద్దాం



- భూకబ్జాలు, కమిషన్ల ఎమ్మెల్యే మాకు వద్దంటున్న ప్రజానీకం
- దుర్గమ్మ గుడిలో కేఆర్.నాగరాజు ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-వర్ధన్నపేట

బిఆర్ఎస్ అవినీతి పాలన అంతం కావలంటే కాంగ్రెస్ పార్టీ ని గెలిపించాలి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలతో ప్రతి పేద వాడికి న్యాయం జరుగుతుంది. వర్ధన్నపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కేఆర్ నాగరాజు అన్నారు. మంగళవారం వర్ధన్నపేట మండలంలోని దివిటిపెల్లి, రామవరం, దమ్మన్నపేట, బండవతాపురం అంబేద్కర్ నగర్, భవానీకుంట తండ, తాళ్లకుంట తండ, దుబ్బకుంట తండాలో నిర్వహించిన ప్రజాదీవెన యాత్ర కు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు శోభరాణి , వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ ల తో కలిసి రోడ్ షో నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ తల్లి సోనియా గాంధీ ప్రవేశపెట్టిన 6 పథకాలను ప్రజలకు వివరిస్తూ నాగరాజు చేతి గుర్తుపై ఓటు వేసి గెలిపించి అభివద్ధికి బాటలు వేయాలని వారు కోరారు. లంబాడ సోదరీ సోదరీమణులను ఆరూరి రమేష్ 9 ఏళ్ల పాలనలో ఏనాడు పట్టించుకోలేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షురాలు శోభరాణి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ రాజేశ్వరరావు, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు దేవేందర్ రావు, జిల్లా అధ్యక్షుడు నరకుడు వెంకటయ్య, మండల స్థాయి నాయకులు, గ్రామస్థాయి నాయకులు, మహిళా నాయకులు, యూత్ నాయకులు, ఎస్సీ సెల్ నాయకులు, ఎస్టీ సెల్

బీఆర్ఎస్ అభ్యర్థి ప్రచారంలో పైసల పంపిణీ



నవతెలంగాణ-వర్ధన్నపేట

మండల పరిధిలో బీఆర్ఎస్ అభ్యర్థి అరూరి రమేష్ ప్రచారం చేపట్టారు. ముందస్తుగా మండలంలోని క్యటియాల గ్రామంలో ప్రచారం నిర్వహించగా గ్రామంలోని ప్రజలు పార్టీలతో సంబంధం లేకుండా అధిక సంఖ్యలో హాజరైనారు. ప్రచారానికి వచ్చినవారు పార్టీపై అభిమానంతో వచ్చారనుకుంటే పప్పులో కాలేసినట్లే. పంపిణీ చేస్తున్న డబ్బులకోసం మాత్రమే వస్తున్నారని ప్రజలు నిరూ పించుకుంటున్నారు. ప్రచారంలో భాగంగా పుర వీధుల్లో తిరిగిన తరువాత ఒక చోట ఎమ్మెల్యే మాట్లాడి వెళుతున్నారు. తరువాత ఆ గ్రామానికి చెందిన ప్రజా ప్రతినిధులు డబ్బుల పంపిణీ చేస్తున్నారు. ఒక చేత పార్టీ కండువా పట్టుకుని మరో చేత వాళ్ల పంపిణీ చేసిన డబ్బులు మరో చేత పట్టుకుని వెళుతున్న దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారుతున్నాయి.ఈలెక్క ప్రకారం చూస్తే డబ్బులు పంపిణీ చేస్తూ ప్రజలను ఆకట్టుకునే ప్రయత్నాలు చేస్తున్నారు తప్ప అధి కార పార్టీపై ప్రజలకు ఏమాత్రం అభిమానం లేదని ప్రజాభిప్రాయం వ్యక్తం అవుతుంది.

జాతీయ అథ్లెటిక్ పోటీలకు ఎంపికైన టీఎస్ఆర్‌జేసీ విద్యార్థినీలు





నవతెలంగాణ-హసన్‌పర్తి

మండలంలోని ఎర్రగట్టుగుట్ట తెలంగాణ బాలికల గురుకుల విద్యాలయా నికి చెందిన విద్యార్థినీలు అత్యంత ప్రతిభకనబర్చి జాతీయ స్థాయి అథ్లెటిక్ పోటీలకు ఎంపికైనట్లు హసన్‌పర్తి టీఎస్ఆర్‌జేసీ ప్రిన్సిపాల్ ఇందుమతి తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన విద్యార్థినీల అభినందన సభలో ఆమె మాట్లాడారు. హన్మకొండ జేఎన్ఎస్ స్టేడియంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి అథ్లెటిక్ కోలో ఇండియా మీట్‌లో 100 మీటర్ల లాంగ్ జంప్‌లో, అలాగే కరీంనగర్ స్టేట్ మీట్‌లో 300 మీటర్ల పోటీలలో అత్యంత ప్రతిభకనబరిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. కరీంనగర్‌లో నిర్వహించిన స్టేట్ మీట్ 400 మీటర్ల స్కూల్ గేమ్ ఫెడరేషన్‌లో ఎస్.మానస ఎంపికైనట్లు తెలపారు. తొర్రూర్‌లో నిర్వహించిన రబ్బీ గేమ్‌లో కె.హారిక 400 మీటర్ల లాంగ్ జంప్‌కు ఎంపికైనట్లు తెలిపారు. సంగారెడ్డి జిల్లాలో జరిగిన కబాడీ పోటీలలో కె.అనుష ఎంపికైనట్లు తెలిపారు. సిద్దిపేట జిల్లాలో నిర్వహించిన వాలీబాల్ పోటీలలో కె.హరిణి, బి.రష్మితలు ఎంపికకాగా మహబూబాబాద్ జిల్లాలో నిర్వహించిన హ్యాండ్‌బాల్ పోటీలలో పి.పల్లవి, రంగారెడ్డి జిల్లాలో నిర్వహించిన ఈత పోటీలలో కె.స్నావేష జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. డిసెంబర్ 29వ తేదీన న్యూఢిల్లీలో జరిగే జాతీయ స్థాయి పోటీలలో కె.స్నావేష పాల్గొంటారని ప్రిన్సిపాల్ ఇందుమతి తెలిపారు. ఎంపికైన విద్యార్థినీలను ప్రిన్సిపాల్ ఇందుమతి, వ్యాయామ ఉపాధ్యాయుడు ఆకుతోట సాంబయ్యలు అభినందించారు. ఈ కార్యక్రమంలో టీఎస్ఆర్‌జేసీ అధ్యాపకులు సరళారెడ్డి, సదానందం, సీనియర్ అసిస్టెంట్ రామారావు, రికార్డు అసిస్టెంట్ ప్రకాష్, లైబ్రరీయన్ సురేష్, రమణ, ఏఎస్ఎం మమత, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో బీజేపీ నాయకుడి చేరిక

నవతెలంగాణ-హసన్‌పర్తి

గ్రేటర్ 66వ డివిజన్ కేంద్రం హసన్‌పర్తికి చెందిన బీజేపీ నాయకుడు పర్ష సతీష్ మంగళవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. మాజీ జెడ్పీటీసీ వింజమూరి వెంకన్న పార్టీ కండువా కప్పి స్వాగతించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుపాకి రాముడి మాటలు చెబుతున్న బీఆర్ఎస్, బీజేపీ పార్టీలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని, ఇప్పటి వరకు కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలో ఉన్న ఆ పార్టీలు ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించి ప్రజలను మోసం చేశారన్నారు. అంతేకాకుండా రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి ప్రజలపై పన్నుల భారాన్ని మోపి ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ డివిజన్ అధ్యక్షుడు ఆరెల్లి వెంకటస్వామి, మాజీ సర్పంచ్ పుల్ల రవీందర్, మాజీ ఉపసర్పంచ్ బల్సుకూరి శ్రీనివాస్, సాయిని రామరాజు, నాయకులు పోతరాజు ప్రభాకర్, వేల్పుల సంతోష్, సిద్దు, దూడల ప్రకాష్, కోడెల మురళిలు పాల్గొన్నారు.

ఎస్‌టియు అధ్యక్షులుగా మధులిమాయే

నవతెలంగాణ-హనుమకొండ

ఎస్‌టియు వరంగల్ జిల్లా అధ్యక్షులుగా మధులిమాయే జిల్లా ప్రధాన కార్యదర్శిగా దానం నాగరాజు, ఆర్థిక కార్యదర్శిగా తిరుపతి, రాష్ట్ర కౌన్సిలర్ గా ఆట సదయ్య ఎన్నికైనారు. అసోసియేట్ అధ్యక్షులుగా రమేష్ కిషన్, నిరంజన్, మనోహరి ఎన్నికయ్యారు. ఈ కారక్రమంలో రాష్ట్ర బాధ్యులు నరేందర్ రెడ్డి,రవి కరుణాకర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, సాంబయ్య, రమేష్, హన్మకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి రాంబాబు, జనగారు, భూపాల జిల్లా బాధ్యులు వరంగల్ జిల్లా బాధ్యులు, మండల బాధ్యులు పాల్గొన్నారు.